సమస్త

# ప్రక్షాళనం

ధర్మం నిలబడాలి.. సత్యం గెలివాలి..

SAMASTA PRAKSHALANAM TELUGU DAILY

Editor: J Bhaskar



ప్రచురణ : సంగారెడ్డి, సంపుటి : 01 సంచిక : 109 ఆదివారం 08-03-2026 పేజీలు : 12 వెల : 2/-



# ఆకాశంలో సగం.. అవనిలో సగం...



సృష్టికి మూలం మహిళ. సాక్షాత్తు ఆ అమ్మవారి ప్రతిరూపం. తల్లిగా, చెల్లిగా, భార్యగా కుటుంబాన్ని నడిపించే శక్తి మాత్రమే కాదు, సమాజంలో ప్రతి రంగంలో తన ప్రతిభను చాటుతున్న శక్తి స్వరూపిణి కూడా ఆమెనే. అయితే ఒకపక్క దేవతలా గౌరవించే ఈ సమాజంలో మరోపక్క ఎన్నో సవాళ్లు, అవరోధాలను ఎదుర్కొంటూ ముందుకు సాగుతున్న నేటి మహిళ శక్తి, సాధన, సమస్యలపై మహిళా దినోత్సవం సందర్భంగా ప్రత్యేక కథనం.మహిళ ఈ సృష్టికి మూలం, సహనానికి ప్రతిరూపం, ప్రేమకు ప్రతీక...

ఈ ప్రపంచం ఒక రంగస్థలమైతే తల్లిగా, చెల్లిగా, భార్యగా, మార్గదర్శకురాలిగా... ఇలా చెప్పుకుంటూ పోతే మహిళా జీవితం అనేక పాత్రల సమాహారం. వేదభూమి అయిన మన దేశంలో మహిళను సాక్షాత్తు అమ్మవారి ప్రతిరూపంగా భావిస్తారు, గౌరవిస్తారు. సోదరులకు అక్కగా, చెల్లిగా ప్రేమ పంచుతుంది. భార్యగా కుటుంబానికి అండగా నిలుస్తుంది. తల్లిగా తన పిల్లలకు స్నేహితురాలిగా, అవసరమైనప్పుడు మార్గదర్శకురాలిగా ఉంటుంది. కుటుంబంలో అనుకోని పరిస్థితులు వచ్చినప్పుడు అవసరమైతే తండ్రి స్థానంలో నిలబడే ధైర్యం చూపుతుంది. ఇలా ఆ అమ్మవారి శక్తిని తనలో నింపుకున్న స్త్రీ కుటుంబం కోసం ఎన్నో బాధ్యతలను నిర్వర్తిస్తుంది. తనకు ఎదురయ్యే కష్టాలను భూదేవంత సహనంతో భరిస్తూ చిరునవ్వుతో ముందుకు సాగుతుంది. హిందూ ధర్మంలో అమ్మవారిని శక్తికి, జ్ఞానానికి, సంపదకు మూలదేవతగా భావిస్తారు.

కార్యసాధనలో దుర్గమ్మలా ధైర్యం, విజ్ఞానంలో సరస్వతీ దేవిలా పాండిత్యం, కష్టాల్లో ఉన్నవారిని ఆదుకోవడంలో మహాలక్ష్మిలా కరుణ చూపుతూ మహిళలు తమదైన ముద్ర వేస్తున్నారు. రాక్షసులను సంహరించడానికి అమ్మవారు ఎన్నో అవతారాలు ఎత్తినట్లే, నేటి ఆధునిక సమాజంలో మహిళలు కూడా ప్రతి రంగంలో తమ ప్రతిభను చాటుతూ అజేయమైన శక్తిగా ఎదుగుతున్నారు. ఒకప్పుడు ఇంటి గడప దాటని మహిళలు, నేడు ఆకాశమే హద్దుగా విమానాలను నడుపుతూ, దేశ సరిహద్దులను కాపాడుతున్నారు. నారీ శక్తి అంటే ఏంటో చూపిస్తున్నారు. మరోపక్క విజ్ఞాన శాస్త్రాల్లో కొత్త ఆవిష్కరణలకు శ్రీకారం చుడుతూ ప్రపంచాన్ని ఆశ్చర్యపరుస్తున్నారు. వ్యాపారం, రాజకీయం, విద్య, వైద్యం, పరిశోధన..ఇలా వేదిక ఏదైనా కానీ మహిళలు తమ సామర్థ్యాన్ని చాటుతున్నారు. సమస్యలు ఎదురైనప్పుడు చండికా దేవిలా ధైర్యంగా పోరాడుతూ, మరోపక్క అన్నపూర్ణమ్మలా ఆప్యాయతను పంచుతూ మన జీవన గమనంలో ఆమె లేనిదీ ఏమి లేదనే నిజాన్ని చాటి చెప్తున్నారు. స్త్రీలను దేవతలా గౌరవించే ఈ దేశంలో వారిని వేధించే రాక్షసులకు, కీచకులకు కొదవలేదు. పసిపాపగా పుట్టిన క్షణం నుండే ఎన్నో కఠినమైన పరిస్థితులను నేటి మహిళ ఎదుర్కొంటుంది. అడుగడుగునా సవాళ్లు ఎదురవుతున్నా మొక్కవోని ధైర్యంతో దూసుకెళ్తుంది. ఈ క్రమంలో ఎన్నో సవాళ్లు, ఎన్నో అవరోధాలు ఎదురవుతున్నాయి నేటి మహిళకు.

ఇల్లు, వర్క్ ప్లేస్, ట్రైన్, బస్, ఫ్లైట్ ఎక్కడైనా కానీ వేధింపులు ఎదురు కానీ చోటే లేదు. మహిళలను వేధించడమనే ఆ అమ్మవారిని వేధించడమే, ఆ తల్లి ఆగ్రహానికి గురికావడమే అని గుర్తుపెట్టుకోవాలి. ప్రతి మహిళలోనూ ఒక అమ్మవారి శక్తి దాగి ఉంటుంది. ఆమె కన్నెర్ర చేస్తే ఆ శక్తికి ప్రళయమే.

**అన్ని పాత్రల్లోనూ అగ్రగామి :** అమ్మవారికి ఎన్నో రూపాలు ఉన్నట్లే, మహిళ జీవితంలో కూడా ఎన్నో బాధ్యతలతో అనేక రూపాలను దాల్చుతుంది. కుటుంబాన్ని ప్రేమతో నడిపిస్తూనే సమాజంలో బాధ్యతగల డాక్టర్‌గా, ఉపాధ్యాయురాలిగా, సైంటిస్ట్‌గా, నాయకురాలిగా తన ప్రతిభను చూపుతోంది. వారి సామర్థ్యాన్ని తక్కువగా అంచనా వేయకుండా, ఆత్మవిశ్వాసంతో ముందడుగు వేసేందుకు

మిగతా 2లో

## గణపతి కూడా లొంగిపోవాలి.. ఆర్థిక, ఆరోగ్య భద్రత కల్పిస్తాం: రేవంత్ రెడ్డి హామీ

- లొంగిపోయిన మావోలు లేవనెత్తిన సమస్యలను పరిష్కరించే ప్రయత్నం చేస్తామన్న సీఎం
- ఆర్థిక, వైద్య సాయం అందిస్తామని ముఖ్యమంత్రి హామీ
- చర్చల ద్వారానే ఎలాంటి సమస్యనైనా పరిష్కరించగలుగుతామన్న ముఖ్యమంత్రి


2లో




## కొత్తగా ఆలోచించే వారి కోసం 'క్రియేటివ్ సిటీ': సీఎం చంద్రబాబు ప్రకటన

- ఢిల్లీలో రైసినా డైలాగ్-2026 సదస్సు
- ఈ సదస్సుకు హాజరైన తొలి ముఖ్యమంత్రిగా చంద్రబాబు ఘనత
- త్వరలో అమరావతి వేదికగా గ్లోబల్ లీడర్‌షిప్ సెంటర్ ఏర్పాటు
- సాంకేతికతతో భారత్‌కు రివర్స్ మైగ్రేషన్ తప్పదని సీఎం వెల్లడి

2లో




## ముగిసిన ఫిరాయింపు ఎమ్మెల్యేలపై విచారణ.. కడియం, దానంల కేసుల్లో తీర్పు రిజర్వ్



2లో

- సుప్రీంకోర్టు ఆదేశాలతో విచారణ ముగించిన స్పీకర్
- 8 మంది ఎమ్మెల్యేలకు క్లీన్ చిట్ ఇచ్చిన స్పీకర్
- కడియం, దానంల భవితవ్యంపై ఉత్కంఠ

## రాజ్యసభకు కాంగ్రెస్ అభ్యర్థుల ఎన్నిక ఏకగ్రీవం!



2లో


- పెద్దల సభకు అభిషేక్ మను సింఘ్వీ, వేం నరేందర్‌రెడ్డి
- స్వతంత్ర అభ్యర్థి నామినేషన్ తిరస్కరణతో సులువైన ఎన్నిక
- గడువు తర్వాత లాంఛనంగా ప్రకటించనున్న అధికారులు

## అమెరికా దాడిలో ఇరాన్ యుద్ధనౌక మునిగిపోవడంపై జైశంకర్ స్పందన




2లో

## వీటి పవర్ చూశాక ఎవరూ అమెరికాతో ఆటలాడుకునే సాహసం చేయరు: ట్రంప్



2లో

## జర్నలిస్ట్ హత్య కేసు.. 'డేరా' రామ్ రహీమ్‌ను నిర్దోషిగా తేల్చిన హైకోర్టు



2లో

# ఆకాశంలో సగం.. అవనిలో సగం..



తగిన పరిస్థితులను కలిగించినప్పుడే నిజమైన మార్పు సాధ్యమవుతుంది. ఆ బాధ్యత పురుష సమాజానిదే. ఈ మహిళా దినోత్సవం సందర్భంగా మనం సంకల్పించుకుందాం. నిత్యం అమ్మవారిని పూజించినట్టే, ప్రతి ఇంటిలో ఉన్న శక్తి స్వరూపిణులను గౌరవిద్దాం, పూజిద్దాం. మేమున్నాం అంటూ మనకోసం ప్రతిక్షణం నిలబడే నారీలోకానికి మీకు కూడా మేమున్నామనే భరోసాను కల్పిద్దాం. ఈ అంతర్జాతీయ మహిళా దినోత్సవ సందర్భంగా ప్రతి మహిళకు మనం తెలపాల్సింది కేవలం శుభాకాంక్షలు మాత్రమే కాదు. సమాన హక్కులను కల్పిస్తూ అందరూ సమానమనే భావనతో కూడిన సమాజాన్ని నిర్మించడానికి మనవంతు కృషి చేయడం. ఇదే మనందరి గురుతర బాధ్యత.

ఓ వ్యక్తి జీవితంలో స్త్రీ చాలా పాత్రలు పోషిస్తుంది. తల్లి మొదలు, చెల్లి, భార్య, గురువు ఇలా ఎన్నో బాధ్యతలను ఆమె అలవోకగా చేయగలదు. ఆమెలోని గొప్పదనం ఏంటంటే ఓ వైపు ఇంటిని చక్కబెడుతూనే మరోవైపు సంఘంలోనూ ఎన్నో రోల్స్ పోషిస్తుంది. మగవారికి సమానంగా టీచర్, ఇంజనీర్, పైలెట్ వంటి బాధ్యతలను కూడా ఆమె స్వీకరించి వందశాతం వాటికి న్యాయం చేస్తుంది.

నేటి కాలంలో స్త్రీలు సాధించిన విజయాలు నిజంగా ఆకాశాన్నంటాయి. వీటన్నింటికి ప్రతీకగా ప్రపంచంలోని మహిళల కోసం 'అంతర్జాతీయ మహిళా దినోత్సవం'ని ఏర్పాటు చేశారు.ముందుకాలంతో పోల్చితే రోజురోజుకి మహిళలు ముందుకు సాగుతున్నారు. దేశ ఆర్థికాభివృద్ధిలో వారి పాత్ర కీలకం. ప్రతి సంవత్సరం మార్చి 8న అంతర్జాతీయ మహిళా దినోత్సవం జరుగుతుంది. ఈ రోజున వారు సాధించిన విజయాలకి గుర్తుగా వారిని గౌరివించే రోజు. ఇక 2024 ఇంటర్నేషనల్ విమెన్స్ డే థీమ్ 'ఇన్‌స్పైర్ ఇన్‌క్లూజన్'. దీని అర్థం మహిళలకు అన్ని రంగాల్లో అవకాశం ఇచ్చి అభివృద్ధికి బాట వేయడం. ఇక మహిళా దినోత్సవ చరిత్ర గురించి మాట్లాడితే.. నేడు అన్ని రంగాల్లోనూ ముందున్న మహిళలు.. తమ అద్భుత తెలివి, ఆలోచించే విధానంతో రోజురోజుకి పురోగతి సాధిస్తున్నారు.

**చరిత్ర..**

– చరిత్ర విషయానికొస్తే 1909 ఫిబ్రవరి 28న ఖూూ న్యూయార్క్ నగరంలో అమెరికన్ సోషలిస్ట్ పార్టీ జాతీయ మహిళా దినోత్సవం జరుపుకుంది. కార్మిక కార్యకర్త థెరిసా మల్కెయిల్ నగరంలోని రెడీమెడ్ గార్మెంట్స్ కార్మికులపై జరుగుతున్న అణచివేతని ఖండిస్తూ ఈ దినోత్సవాన్ని ప్రారంభించారు. దీని ప్రాముఖ్యతని చూసి ముగ్ధులైన అమెరికన్ సోషలిస్ట్ నాయకులు మహిళా దినోత్సవాన్ని ఎందుకు జరుపుకోవాల్సిన అవసరం ఉందో చెప్పారు. కానీ, ఆ టైమ్‌లో ప్రత్యేకమైన రోజుని అనుకోలేదు.

– ఇదే నేపథ్యంలో 1975, 1977లో అంతర్జాతీయ మహిళా దినోత్సవాన్ని ఐరాస నిర్వహించింది. సంస్థ సంబరాలు ప్రారంభించి మార్చి 8న అంతర్జాతీయ మహిళా దినోత్సవంగా ప్రకటించింది. ఈ రోజున మహిళల హక్కులని కాపాడి, వారు శాంతియుతంగా జీవించేందుకు చర్యలు తీసుకోవాలని కట్టుబడి ఉంది.

**మహిళా దినోత్సవం లక్ష్యం..**

లింగ సమానత్వాన్ని జరుపుకుంటారు. ఈ రోజున వివిధ రంగాల్లో విజయాలు సాధించిన మహిళల్ని గుర్తించి వారికి గౌరవిస్తారు. సాంఘిక, రాజకీయ, సాంస్కృతిక కార్యక్రమాల్లో స్త్రీ, పురుషులు సమానమని చెప్పడమే ముఖ్య ఉద్దేశ్యం.

**కలర్స్..** ఇక ఈ రోజున ప్రత్యేకమైన కొన్ని రంగుల దుస్తులు కూడా ధరిస్తారు. ఎక్కువగా ఊదారంగు(పర్పుల్), ఆకుపచ్చ, తెలుపు రంగుల వస్త్రాలని ధరిస్తారు. ఇక్కడ పర్పుల్ అంటే ఊదా రంగా న్యాయ, గౌరవానికి సూచనగా, ఆకుపచ్చ రంగు హామిని ఇస్తుంది. ఇక తెలుపు స్వచ్ఛతకి సూచనగా ధరిస్తారు. అదే విధంగా అంతర్జాతీయ మహిళా దినోత్సవం ఏ దేశానికి, సంస్థ, సంఘానికి మాత్రమే పరిమితం కాలేదు. ప్రపంచ వ్యాప్తంగా దీనిని జరుపుకుంటారు. ఈ రోజుని సెలబ్రేట్ చేసుకోవడానికి లింగ బేధం కూడా ఉండదు. దీనిని ప్రతి ఒక్కరూ కూడా సెలబ్రేట్ చేసుకోవచ్చు. మీ జీవితంలో ఎన్నో పాత్రలు పోషించిన స్త్రీలు ఉంటారు. అమ్మ, గురువు, అక్క, చెల్లి,భార్య, ఇలాంటి ఎన్నో ముఖ్య పాత్రలు పోషిస్తున్న వారందరికీ ఈ రోజున కృతజ్ఞతలు అదే విధంగా అభినందనలు తెలపండి. దీని వల్ల వారు అందించిన సేవలని మీరు గుర్తించినట్లుగా అవుతుంది. అందరికీ హ్యాపీ ఉమెన్స్ డే

# గణపతి కూడా లొంగిపోవాలి..

# ఆర్థిక, ఆరోగ్య భద్రత కల్పిస్తాం: రేవంత్ రెడ్డి హామీ

మావోయిస్టు కీలక నేత గణపతి లొంగిపోవాలని, ఆయనకు ఆర్థిక, ఆరోగ్య భద్రత కల్పిస్తామని తెలంగాణ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి హామీ ఇచ్చారు. హైదరాబాద్‌లోని బంజారాహిల్స్ కమాండ్ కంట్రోల్ సెంటర్‌లో ముఖ్యమంత్రి సమక్షంలో 130 మంది మావోయిస్టులు లొంగిపోయారు. ఈ సందర్భంగా ముఖ్యమంత్రి మాట్లాడుతూ, మావోయిస్టులపై అవకాశం ఉన్న కేసులను ఎత్తివేస్తామని తెలిపారు. లొంగిపోయిన వారికి ఆర్థిక, ఆరోగ్య భద్రత ప్రభుత్వానిదే బాధ్యత అన్నారు.లొంగిపోయిన మావోయిస్టులు లేవనెత్తే ప్రతి సమస్యను పరిష్కరించేందుకు కృషి చేస్తామని అన్నారు. ఇంత పెద్ద ఎత్తున ఆయుధాలతో మావోయిస్టులు లొంగిపోవడం చరిత్రలో ఇదే మొదటిసారి అని గుర్తు చేశారు. వారు తమకు వైద్య సాయం కావాలని కోరారని, అందుకు ప్రభుత్వం సిద్ధంగా ఉందని తెలిపారు. వారికి మంచి ఆర్థిక సాయం అందించే ప్రయత్నం చేస్తామని అన్నారు. లొంగిపోయిన మావోయిస్టులకు భూమి ఇచ్చే విషయం ఇప్పుడే ఏమీ చెప్పలేనని వెల్లడించారు.అజ్ఞాతంలో ఉన్న మిగిలిన మావోయిస్టులు కూడా లొంగిపోవాలని విజ్ఞప్తి చేశారు. గణపతి లొంగిపోతే ఆయన ఆరోగ్యానికి, ఆర్థిక భద్రతకు హామీ ఇస్తామని స్పష్టం చేశారు. మావోయిస్టుల లొంగుబాటు కోసం అధికారులు చాలా కృషి చేశారని ప్రశంసించారు. శాంతియుత చర్చల ద్వారానే ఎలాంటి సమస్యనైనా పరిష్కరించగలుగుతామని ముఖ్యమంత్రి అన్నారు. రాష్ట్రస్థాయిలో ఉన్న సమస్యలను పరిష్కరించేందుకు ప్రభుత్వం సిద్ధంగా ఉందని అన్నారు.లొంగిపోయిన మావోయిస్టులు తమకు ఆసక్తి ఉంటే రాజకీయాల్లోకి రావొచ్చని ముఖ్యమంత్రి అన్నారు. కాంగ్రెస్ పార్టీలో చేరాలనుకుంటే కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో మహేశ్ కుమార్ గౌడ్ ఎప్పుడూ అందుబాటులో ఉంటారని తెలిపారు. ఇతర రాజకీయ పార్టీలలో చేరాలనుకున్నా అభ్యంతరం లేదని అన్నారు. సొంత గ్రామాల్లో ఇల్లు కట్టుకోవడానికి సహాయం చేస్తామని ముఖ్యమంత్రి తెలిపారు. ప్రజాస్వామ్య మార్గంలో ప్రజా సమస్యలను చర్చిద్దామని పిలుపునిచ్చారు.

మహిళల ప్రాధాన్యం గుర్తించి కాంగ్రెస్ పార్టీలో పదవులు ఇస్తున్నామని సీఎం రేవంత్ రెడ్డి తెలిపారు. రాష్ట్ర ప్రభుత్వం మహిళల రక్షణ కోసం అనేక కార్యక్రమాలు చేపట్టిందన్న సీఎం మనల్ని మనం సవరించుకోవాలని అన్నారు. మహిళల రక్షణ కోసం అనేక చట్టాలు తీసుకొస్తున్నామని తెలిపారు. సోషల్ మీడియాలో మహిళలను వేధించే ఘటనలు తాజాగా పెరుగుతున్నాయన్న సీఎం వాటిని కట్టడి చేయాలని పిలుపునిచ్చారు. జేఎన్టీయూ ఆడిటోరియంలో 'స్టాండ్ విత్ హర్' కార్యక్రమం జరిగింది. ఈ కార్యక్రమంలో సీఎం రేవంత్‌రెడ్డి, డీజీపీ శివధర్‌రెడ్డి, సినీ నటుడు సాయి దుర్గ తేజ్, మహిళా ఉన్నతాధికారులు పాల్గొన్నారు.మహిళలను వేధించడానికి టెక్నాలజీ వాడుతున్నారు : మహిళలు ఆర్థికంగా బలపడాలనే ఆలోచనతోనే మహిళాశక్తి పథకం తీసుకువచ్చామని రేవంత్ రెడ్డి గుర్తు చేశారు. ఆర్టీసీలో వెయ్యి బస్సులకు మహిళలే యజమానులని, తెలంగాణ రాష్ట్రంలో మహిళలకు అధిక ప్రాధాన్యత ఇస్తున్నామని, ప్రభుత్వానికి మహిళలపై సంపూర్ణమైన విశ్వాసం ఉందని అన్నారు. మహిళల భద్రత కోసం రాష్ట్ర ప్రభుత్వం అధిక ప్రాధాన్యం ఇస్తోందని స్పష్టం చేశారు. గ్రామీణ ప్రాంతాల్లోని మహిళలకు అంతర్జాతీయ గుర్తింపు లభిస్తోందని, సమాజంలో మహిళలకు ఇబ్బందులు పెరిగిపోతున్నాయని, మహిళలను వేధించడానికి టెక్నాలజీ వాడుతున్నారని తెలిపారు.మహిళల పేరు మీద రేషన్ కార్డులు ఇచ్చాం : మన కుటుంబ సభ్యులపై జరిగే వేధింపులను ఎలా భావిస్తామో, ఇతర మహిళల విషయంలో కూడా అదే విధంగా స్పందించాలని సీఎం కోరారు. కాలేజీలు, కార్యాలయాలు, రైల్వే స్టేషన్లు, బస్టాండ్లు, సినిమా హాళ్లు వంటి ప్రదేశాల్లో మహిళల భద్రతకు ప్రాముఖ్యత ఇవ్వాలని, మహిళలపై వేధింపులు జరిగితే నిర్లక్ష్యం చేయడం కూడా ఒక రకంగా నేరమే అని పేర్కొన్నారు. మహిళల పేరు మీద రేషన్ కార్డులు ఇచ్చామని, ఇళ్ల కేటాయింపులు మహిళల పేరుతో వస్తున్నాయని అన్నారు. లక్షలాది మహిళలకు ప్రభుత్వం ఆర్థిక సహాయం అందిస్తుందని, మహిళలు తయారు చేసే ఉత్పత్తులను ప్రపంచ మార్కెట్‌లో అమ్మే అవకాశం కల్పించామని వెల్లడించారు.

తెలంగాణను మహిళలకు అత్యంత సురక్షిత రాష్ట్రం : హైటెక్ సిటీలో మహిళలకు ప్రత్యేక స్టాల్స్ ఏర్పాటు చేశామని, మహిళలు సోలార్ విద్యుత్ ఉత్పత్తి చేసి ప్రభుత్వానికి అమ్మే అవకాశం కల్పించామని సీఎం తెలిపారు. తెలంగాణలో మహిళలకు ఆర్టీసీ బస్సుల్లో ఉచిత ప్రయాణం కల్పించామని, పెట్రోల్ బంకులను మహిళాలను నిర్వహించే అవకాశాలు తీసుకవచ్చామని గుర్తు చేశారు. వీరనారి చాకలి ఐలమ్మ స్ఫూర్తితో రాష్ట్రానికి మహిళా యూనివర్సిటీ తీసుకువచ్చామని తెలిపారు. జిల్లాల్లో మహిళా కలెక్టర్లు, ప్రభుత్వంలో ముఖ్య పదవుల్లో మహిళలకు ప్రధాన పాత్రను కల్పించామని, తెలంగాణను మహిళలకు అత్యంత సురక్షిత రాష్ట్రంగా తీర్చిద్దామని అన్నారు. మహిళలు చదువుకొని, ఉద్యోగాలు చేసి ఆర్థికంగా ఎదగాలని తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ప్రయత్నం చేస్తుందని వివరించారు."మహిళల ప్రాధాన్యం గుర్తించి కాంగ్రెస్ పార్టీలో పదవులు ఇస్తున్నాం. రాష్ట్ర ప్రభుత్వం మహిళల రక్షణ కోసం అనేక కార్యక్రమాలు చేపట్టింది. మనల్ని మనం సవరించుకోవాలి. మహిళల రక్షణ కోసం అనేక చట్టాలు తీసుకొస్తున్నాం. సోషల్ మీడియాలో మహిళలపై వేధింపులు పెరుగుతున్నాయి. మహిళలు ఆర్థికంగా బలపడాలనే ఆలోచనతోనే మహిళాశక్తి పథకం తీసుకొచ్చాం. ఆర్టీసీలో వెయ్యి బస్సులకు మహిళలే యజమానులు. తెలంగాణ రాష్ట్రంలో మహిళలకు అధిక ప్రాధాన్యత ఇస్తున్నాం. ప్రభుత్వానికి మహిళలపై సంపూర్ణమైన విశ్వాసం ఉంది. మహిళల భద్రత కోసం రాష్ట్ర ప్రభుత్వం అధిక ప్రాధాన్యం ఇస్తోంది. గ్రామీణ ప్రాంతాల్లోని మహిళలకు అంతర్జాతీయ గుర్తింపు లభిస్తోంది

# కొత్తగా ఆలోచించే వారి

# కోసం 'క్రియేటివ్ సిటీ': సీఎం చంద్రబాబు ప్రకటన

"విభిన్నంగా ఆలోచించే వారి కోసం, సృజనాత్మకతకు పెద్దపీట వేసే మేధావుల కోసం అమరావతిలో అత్యాధునికమైన 'క్రియేటివ్ సిటీ'ని నిర్మిస్తున్నాం. కేవలం పరిపాలనా నగరంగా మాత్రమే కాకుండా, భవిష్యత్ తరాలకు వేదికగా అమరావతిని తీర్చిదిద్దుతున్నాం" అని ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు వెల్లడించారు. న్యూఢిల్లీ వేదికగా జరుగుతున్న ప్రతిష్టాత్మక 'రైసినా డైలాగ్-2026' సదస్సులో పాల్గొన్న ఆయన, తన ప్రసంగంలో అమరావతి అభివృద్ధికి సంబంధించి కీలక విషయాలను ప్రపంచ దేశాల ప్రతినిధులతో పంచుకున్నారు. అమరావతిలో కేవలం భవనాలు మాత్రమే ఉండవని, అక్కడ డ్రోన్ సిటీ, ఏరో స్పేస్, ఎలక్ట్రానిక్స్ సిటీ వంటి భవిష్యత్ ఆధారిత రంగాలు కొలువుదీరుతాయని స్పష్టం చేశారు. ప్రపంచ స్థాయి ప్రమాణాలతో అమరావతిలో 'గ్లోబల్ లీడర్‌షిప్ సెంటర్'ను ఏర్పాటు చేస్తున్నట్లు సీఎం ప్రకటించారు.భారత విదేశీ వ్యవహారాల మంత్రిత్వ శాఖ, అబ్జర్వర్ రీసెర్చ్ ఫౌండేషన్ సంయుక్తంగా నిర్వహిస్తున్న ఈ సదస్సులో 'సాంకేతికత - సుపరిపాలన - భవిష్యత్తు' అనే అంశంపై చంద్రబాబు ప్రసంగించారు. 2016 నుంచి జరుగుతున్న ఈ సదస్సుకు ఒక రాష్ట్ర ముఖ్యమంత్రిని ఆహ్వానించడం ఇదే తొలిసారి కావడం విశేషం. ఈ అరుదైన గౌరవం దక్కించుకున్న చంద్రబాబు, ఏపీని 'ఆర్టిఫీషియల్ ఇంటెలిజెన్స్, క్వాంటం కంప్యూటింగ్ డెస్టినేషన్'గా మార్చే దిశగా అడుగులు వేస్తున్నామని తెలిపారు. ఏఐ డేటా సెంటర్లతో పాటు, ఆరోగ్య రంగంలో డ్రోన్ అంబులెన్సులు వంటి విప్లవాత్మక మార్పులు ఏపీలో ఇప్పటికే రియాలిటీలోకి వచ్చాయని గుర్తుచేశారు. పెట్టుబడుల కోసం వచ్చే పారిశ్రామికవేత్తలకు ఎలాంటి జాప్యం లేకుండా అనుమతులు ఇస్తూ, ఏపీని వ్యాపార అనుకూల రాష్ట్రంగా తీర్చిదిద్దామని వివరించారు.

ప్రపంచవ్యాప్తంగా భారతీయులు కీలక స్థానాల్లో ఉన్నారని, అనేక దేశాల అభివృద్ధిలో మనవారి పాత్ర మరువలేనిదని సీఎం కొనియాడారు. టెక్నాలజీ, టెలికమ్యూనికేషన్స్ వంటి రంగాలను వేగంగా అందిపుచ్చుకోవడం వల్లే భారత్ అగ్రగామిగా ఎదుగుతోందన్నారు. ఒకప్పుడు సిలికాన్ వ్యాలీ వంటి ప్రాంతాలకు భారత్ నుంచి మేధో వలస జరిగిందని, కానీ ఇప్పుడు పరిస్థితి మారుతోందని అభిప్రాయపడ్డారు. నైపుణ్యం, వనరులు ఉన్నచోటికే అవకాశాలు వెతుక్కుంటూ వస్తున్నాయని, త్వరలోనే భారత్‌కు 'రివర్స్ మైగ్రేషన్' మొదలవుతుందని ఆయన జోస్యం చెప్పారు. ప్రపంచవ్యాప్తంగా ఉన్న గ్లోబల్ కేపబిలిటీ సెంటర్లలో 60 శాతం భారత్‌లోనే ఉండటం దీనికి నిదర్శనమని పేర్కొన్నారు. అలాగే గ్రీన్ ఎనర్జీ ఉత్పత్తిలో భారత్ దూసుకుపోతోందని, భవిష్యత్తులో ఇతర దేశాలకు విద్యుత్ ఎగుమతి చేసే స్థాయికి చేరుకుంటామని ఆశాభావం వ్యక్తం చేశారు.ప్రపంచవ్యాప్తంగా అనేక దేశాలు వృద్ధుల జనాభా పెరిగిపోవడంతో తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నాయని, ఈ ప్రమాదాన్ని ముందుగానే గుర్తించి ఏపీలో జాగ్రత్తలు తీసుకుంటున్నామని చంద్రబాబు వివరించారు. ఒకప్పుడు ప్రజాప్రతినిధిగా కుటుంబ నియంత్రణ గురించి ప్రచారం చేసిన తాను, నేడు 'పాపులేషన్ మేనేజ్‌మెంట్' (జనాభా నిర్వహణ) ఆవశ్యకత గురించి మాట్లాడుతున్నానని తెలిపారు. ప్రస్తుతం దక్షిణాది రాష్ట్రాల్లో ఫెర్టిలిటీ రేటు 1.5కి పడిపోయిందని, దీనిని కనీసం 2.1కి తీసుకురావడమే లక్ష్యంగా కొత్త పాలసీని తీసుకొచ్చామని చెప్పారు.పేద, ధనిక అనే తేడా లేకుండా ప్రజలంతా జనాభా వృద్ధిపై దృష్టి పెట్టాల్సిన సమయం ఆసన్నమైందన్నారు. ఇద్దరు లేదా అంతకంటే ఎక్కువ మంది పిల్లలు ఉన్నవారికి ప్రోత్సాహకాలు అందిస్తున్నామని, మూడో బిడ్డ పుడితే రూ.25 వేల ఆర్థిక సాయంతో పాటు, నెలకు రూ.1000 అందించాలని నిర్ణయించినట్లు వెల్లడించారు. అలాగే చైల్డ్ కేర్ లీవ్ వంటి సౌకర్యాలపై కూడా ఆలోచన చేస్తున్నామన్నారు. గతంలో దేశానికి ఆస్తిగా ఉన్న పెద్ద కుటుంబాలు ఇప్పుడు మైక్రో ఫ్యామిలీలుగా మారిపోయాయని, ఈ విషయంలో ప్రజల ఆలోచనా దృక్పథాన్ని మార్చాల్సిన అవసరం ఉందని సీఎం అభిప్రాయపడ్డారు. ప్రపంచ యవనికపై భారతదేశం నాలెడ్జ్ ఎకానమీకి చిరునామాగా మారుతోందని, భవిష్యత్ సాంకేతికతకు అమరావతి కేంద్రబిందువు అవుతుందని ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రి చంద్రబాబు స్పష్టం చేశారు. న్యూఢిల్లీలో శనివారం (మార్చి 7, 2026) జరిగిన ప్రతిష్టాత్మక 'రైసినా డైలాగ్-2026' సదస్సులో ఆయన కీలకోపన్యాసం చేశారు. అంతర్జాతీయ ప్రాముఖ్యత కలిగిన ఈ వేదికపై ప్రసంగించేందుకు ఒక రాష్ట్ర ముఖ్యమంత్రిని ఆహ్వానించడం ఇదే తొలిసారి కావడం విశేషం. విదేశాంగ మంత్రి ఎస్. జైశంకర్ సమక్షంలో, 110 దేశాలకు చెందిన ప్రతినిధుల ముందు చంద్రబాబు ఏపీ విజన్‌ను ఆవిష్కరించారు.గతంలో సైబరాబాద్ నిర్మాణంతో ఐటీ విప్లవానికి బాటలు వేసిన అనుభవంతో, ఇప్పుడు అమరావతిని 'క్వాంటం వ్యాలీ'గా తీర్చిదిద్దుతున్నట్లు సీఎం ప్రకటించారు. కేవలం టెక్నాలజీకే పరిమితం కాకుండా క్వాంటం కంప్యూటింగ్ పరికరాలను ప్రపంచానికి అందించే హబ్‌గా ఏపీని మారుస్తామన్నారు. అమరావతిని కాలుష్య రహిత బ్లూ-గ్రీన్ సిటీగా, తొమ్మిది రకాల వినూత్న నగరాల సమాహారంగా నిర్మిస్తున్నట్లు తెలిపారు. విశాఖలో గూగుల్ వంటి సంస్థలు భారీ పెట్టుబడులతో ముందుకు రావడం రాష్ట్ర ప్రగతికి నిదర్శనమని పేర్కొన్నారు. ఆర్టిఫీషియల్ ఇంటెలిజెన్స్ (ఏఐ), క్వాంటం టెక్నాలజీలే దేశాల భవిష్యత్తును నిర్ణయిస్తాయని, అందుకే ఏపీలో ఏఐ ఆల్గారిథమ్స్, ట్రైనింగ్‌కు పెద్దపీట వేస్తున్నామని వివరించారు.ఒకప్పుడు భారతీయ మేధావులు అవకాశాల కోసం సిలికాన్ వ్యాలీకి వెళ్లేవారని, ఇప్పుడు ఆ పరిస్థితి మారి 'రివర్స్ మైగ్రేషన్' మొదలైందని చంద్రబాబు విశ్లేషించారు. నిపుణులు ఎక్కడుంటే అవకాశాలు అక్కడికే వస్తాయని, ప్రస్తుతం ప్రపంచ గ్లోబల్ కేపబిలిటీ సెంటర్లలో 60 శాతం భారత్‌లోనే ఉండటం మన సత్తాకు నిదర్శనమని చెప్పారు. గ్లోబల్ లీడర్లను తయారు చేసేందుకు అమరావతిలో లీడర్‌షిప్ సెంటర్ ఏర్పాటు చేస్తున్నట్లు వెల్లడించారు. సదస్సులో జనాభా అంశంపై సీఎం చేసిన వ్యాఖ్యలు అందరి దృష్టిని ఆకర్షించాయి. మూడు దశాబ్దాల క్రితం జనాభా నియంత్రణ గురించి మాట్లాడిన తాము, ఇప్పుడు మారుతున్న పరిస్థితుల దృష్ట్యా జనాభా వృద్ధిని ప్రోత్సహిస్తున్నామని తెలిపారు. దక్షిణాదిలో సంతానోత్పత్తి రేటు 1.5 శాతానికి పడిపోవడం ఆందోళనకరమని, దీనిని 2.1కి పెంచే లక్ష్యంతో 'పాపులేషన్ మేనేజ్‌మెంట్ పాలసీ'ని తెచ్చామని చెప్పారు. ఇద్దరు కంటే ఎక్కువ పిల్లలున్న వారికి స్థానిక సంస్థల ఎన్నికల్లో పోటీ చేసే అవకాశం, మూడో బిడ్డకు రూ.25 వేల ఆర్థిక సాయం వంటి ప్రోత్సాహకాలు అందిస్తున్నట్లు వివరించారు. మైక్రో ఫ్యామిలీల నుంచి ఉమ్మడి కుటుంబాల వైపు ఆలోచన మారాల్సిన అవసరం ఉందన్నారు.

## ముగిసిన ఫిరాయింపు ఎమ్మెల్యేలపై విచారణ..

## కడియం, దానంల కేసుల్లో తీర్పు రిజర్వ్

తెలంగాణలో ఎమ్మెల్యేల ఫిరాయింపుల వ్యవహారం క్లైమాక్స్ కు చేరుకుంది. బీఆర్ఎస్ నుంచి కాంగ్రెస్ పక్షాన చేరిన పది మంది ఎమ్మెల్యేలపై దాఖలైన అనర్హత పిటిషన్లపై అసెంబ్లీ స్పీకర్ గడ్డం ప్రసాద్ కుమార్ ఈరోజు తుది విచారణ ముగించారు. సుప్రీంకోర్టు విధించిన గడువు ముగుస్తుండటంతో స్పీకర్ తీసుకున్న నిర్ణయం కీలకంగా మారింది. ఇందులో ఎనిమిది మంది ఎమ్మెల్యేలకు క్లీన్ చీట్ ఇచ్చిన స్పీకర్, వారిపై ఉన్న పిటిషన్లను కొట్టివేశారు. అయితే, స్టేషన్ ఘన్‌పూర్ ఎమ్మెల్యే కడియం శ్రీహరి, ఖైరతాబాద్ ఎమ్మెల్యే దానం నాగేందర్ కేసుల్లో మాత్రం తీర్పును రిజర్వ్ చేశారు. వీరిద్దరి భవితవ్యంపై స్పీకర్ ఏ క్షణమైనా తుది తీర్పు వెలువరించే అవకాశం ఉండటంతో రాష్ట్రవ్యాప్తంగా ఉత్కంఠ నెలకొంది.

## రాజ్యసభకు తెలంగాణ

## కాంగ్రెస్ అభ్యర్థుల ఎన్నిక ఏకగ్రీవం!

తెలంగాణ నుంచి ఖాళీగా ఉన్న రెండు రాజ్యసభ స్థానాలకు కాంగ్రెస్ అభ్యర్థుల ఎన్నిక ఏకగ్రీవమైంది. ప్రముఖ న్యాయవాది అభిషేక్ మను సింఘ్వీ, సీఎం రేవంత్ రెడ్డి సలహాదారు వేం నరేందర్‌రెడ్డిల ఎన్నిక లాంఛనంగా మారింది. బరిలో ఉన్న ఏకైక స్వతంత్ర అభ్యర్థి నామినేషన్ తిరస్కరణకు గురికావడంతో వీరికి పోటీ లేకుండా పోయింది.రాజ్యసభ ఎన్నికల నిబంధనల ప్రకారం నామినేషన్ దాఖలు చేసే అభ్యర్థికి 10 మంది ఎమ్మెల్యేలు మద్దతుగా ప్రతిపాదించాల్సి ఉంటుంది. స్వతంత్ర అభ్యర్థిగా బరిలోకి దిగిన కాంతే సాయన్న నామినేషన్ పత్రాలకు తగినంత మంది ఎమ్మెల్యేల మద్దతు లేదని రిటర్నింగ్ అధికారి ఉపేందర్ రెడ్డి నిర్ధారించి, దానిని తిరస్కరించారు. మరోవైపు, తగిన సంఖ్యాబలం లేకపోవడంతో ప్రధాన ప్రతిపక్షమైన బీఆర్ఎస్ ఈ ఎన్నికలకు దూరంగా ఉన్న సంగతి తెలిసిందే. దీంతో కాంగ్రెస్ అభ్యర్థులిద్దరే బరిలో మిగిలారు. నామినేషన్ల ఉపసంహరణకు ఈ నెల 9వ తేదీ మధ్యాహ్నం 3 గంటల వరకు గడువు ఉంది. ఆ సమయం ముగిసిన వెంటనే, సింఘ్వీ, నరేందర్‌రెడ్డి ఏకగ్రీవంగా ఎన్నికైనట్లు అధికారులు అధికారికంగా ప్రకటించి, ధ్రువీకరణ పత్రాలు అందజేస్తారు. సుప్రీంకోర్టు సీనియర్ న్యాయవాది అయిన అభిషేక్ మను సింఘ్వీకి తెలంగాణ నుంచి రాజ్యసభకు ప్రాతినిధ్యం వహించడం ఇది రెండోసారి. ఇక, ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డికి అత్యంత సన్నిహితుడిగా, రాజకీయ వ్యూహకర్తగా పేరున్న వేం నరేందర్ రెడ్డి తొలిసారిగా పెద్దల సభలో అడుగుపెట్టనున్నారు.

## అమెరికా దాడిలో ఇరాన్ యుద్ధనౌక

## మునిగిపోవడంపై జైశంకర్ స్పందన

ఢిల్లీలో జరుగుతున్న రైసినా డైలాగ్ 2026 వేదికగా భారత విదేశాంగ మంత్రి జైశంకర్ హిందూ మహాసముద్రంలో నెలకొన్న ఉద్రిక్తతలు, ఇరాన్ నౌకలకు భారత్ ఇచ్చిన అనుమతులపై కీలక వివరణ ఇచ్చారు. శ్రీలంక తీరంలో అమెరికా సబ్‌మెరైన్ దాడిలో ఇరాన్ యుద్ధనౌక మునిగిపోయిన కొన్ని రోజులకే ఈ వ్యాఖ్యలు రావడం అంతర్జాతీయంగా ప్రాధాన్యత సంతరించుకుంది.హిందూ మహాసముద్రంలో మూడు ఇరాన్ నౌకలు (ఐరిస్ దేనా, ఐరిస్ లావన్, ఐరిస్ బుషెహర్) ఫిబ్రవరిలో విశాఖపట్నంలో జరిగిన మిలాన్-2026 (మిలన్ 2026) విన్యాసాల్లో పాల్గొన్నాయి. అయితే, మార్చి మొదటి వారంలో అమెరికా, ఇజ్రాయెల్ - ఇరాన్ మధ్య యుద్ధం ముదరడంతో ఈ నౌకలు సంక్షోభంలో చిక్కుకున్నాయి. మార్చి 1న ఇరాన్ నుంచి వచ్చిన అభ్యర్థన మేరకు, మానవీయ కోణంలో ఆలోచించి వాటికి కొచ్చి పోర్టులో డాకింగ్ అనుమతి ఇచ్చినట్లు జైశంకర్ తెలిపారు. ఆ నౌకల్లో యువ క్యాడెట్లు ఉన్నారని, వారు అనుకోని పరిస్థితుల్లో ఈ పరిణామాల మధ్య చిక్కుకున్నారని ఆయన పేర్కొన్నారు.

శ్రీలంక తీరానికి సమీపంలో జరిగిన ఘటనను ప్రస్తావిస్తూ.. మార్చి 4న అంతర్జాతీయ జలాల్లో ఉన్న ఇరాన్ ఫ్రిగేట్ 'ఐరిస్ దేనా'పై అమెరికా సబ్‌మెరైన్ టార్పెడోతో దాడి చేయడంతో అది మునిగిపోయిందని గుర్తుచేశారు. భారత్ చట్టపరమైన అంశాల కంటే మానవత్వానికే పెద్దపీట వేసిందని, తాము తీసుకున్నది సరైన నిర్ణయమని జైశంకర్ స్పష్టం చేశారు. హిందూ మహాసముద్రంలో విదేశీ సైనిక స్థావరాల ఉనికి అనేది వాస్తవమని, ఈ నేపథ్యంలో భారత్ అత్యంత బాధ్యతాయుతంగా వ్యవహరిస్తుందని ఆయన చెప్పారు.

## వీటి పవర్ చూశాక ఎవరూ అమెరికాతో

## ఆటలాడుకునే సాహసం చేయరు: ట్రంప్

అమెరికా అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్ తమ రక్షణ రంగానికి సంబంధించి కీలక వ్యాఖ్యలు చేశారు. సైనిక సంపత్తి విషయంలోనూ తమ విధానాన్ని మార్చుకుంటున్నట్లు ఆయన తెలిపారు. దాదాపు 3 మిలియన్ డాలర్ల ఖరీదైన రాకెట్లను వాడటం కంటే.. భారీ తూటాలను ప్రయోగించే యుద్ధ నౌకలే మేలని ఆయన అభిప్రాయపడ్డారు. దీనివల్ల ఖర్చు తగ్గడంతో పాటు శత్రువుల గుండెల్లో భయం పుట్టించవచ్చని ఆయన పరోక్షంగా పేర్కొన్నారు.ప్రస్తుతం అమెరికా ఇలాంటి 10 భారీ యుద్ధ నౌకలను నిర్మిస్తోందని, ఇవి గతంలో కంటే 100 రెట్లు శక్తివంతమైనవని ట్రంప్ వెల్లడించారు. ఈ విధ్వంసకర నౌకలను వాడాలన్నది తమ ఉద్దేశం కాదని, కానీ ఈ శక్తి సామర్థ్యాలు చూసి ఎవరూ అమెరికాతో ఆటలాడుకునే సాహసం చేయరని స్పష్టం చేశారు. చాలా మంది తనను యుద్ధం కోరుకునే వ్యక్తిగా చిత్రీకరిస్తుంటారని, కానీ వాస్తవానికి 8 యుద్ధాలను ముగించింది తానేనని ట్రంప్ గుర్తుచేశారు.రష్యా అధ్యక్షుడు పుతిన్, ఉక్రెయిన్ అధినేతల మధ్య తీవ్రమైన ద్వేషం ఉందని, వారిని చర్చలకు ఒప్పించడం చాలా కష్టమైన పని అని ట్రంప్ వ్యాఖ్యానించారు. సముద్రం అడ్డుగా ఉండటం వల్ల ఆ యుద్ధం ప్రభావం అమెరికాపై పెద్దగా ఉండదని, కేవలం యూరప్ కు మేలు చేసేందుకే తాను ఈ ప్రయత్నాలు చేస్తున్నానని చెప్పారు. ఇదే సమయంలో భారత్-పాకిస్థాన్ల మధ్య ఉద్రిక్తతలపైనా ఆయన స్పందించారు. ఆ రెండు దేశాల మధ్య పరిస్థితులు చేయిదాటిపోయేలా ఉన్నప్పుడు, తాను వాణిజ్యపరమైన సుంకాలను అస్త్రంగా ప్రయోగించి సమస్యను పరిష్కరించానని, ప్రజల ప్రాణాలను కాపాడానని ట్రంప్ పేర్కొన్నారు. ప్రజలను ఏకతాటిపైకి తీసుకురాగల సామర్థ్యం తనకుందని ఆయన విశ్వాసం వ్యక్తం చేశారు.

## జర్నలిస్ట్ హత్య కేసు.. 'డేరా' రామ్

## రహీమ్‌ను నిర్దోషిగా తేల్చిన హైకోర్టు

సిర్సా కేంద్రంగా పనిచేసే డేరా సచ్చా సౌదా అధినేత గుర్మీత్ రామ్ రహీమ్ సింగ్‌కు పంజాబ్, హర్యానా హైకోర్టులో భారీ ఊరట లభించింది. సంచలనం సృష్టించిన జర్నలిస్ట్ రామ్ చందర్ ఛత్రపతి హత్య కేసులో ఆయనను నిర్దోషిగా ప్రకటిస్తూ కీలక తీర్పు వెలువరించింది. ఈ కేసులో కింది కోర్టు విధించిన జీవిత ఖైదును ఉన్నత న్యాయస్థానం రద్దు చేసింది. అయితే, ఈ కేసులో నిర్దోషిగా తేలినప్పటికీ రామ్ రహీమ్ జైలు నుంచి విడుదల కావడం లేదు. ఆయన మరో అత్యాచారం కేసులో దోషిగా తేలి శిక్ష అనుభవిస్తున్నందున జైల్లోనే కొనసాగనున్నారు.

హైకోర్టు ప్రధాన న్యాయమూర్తి షీల్ నాగు, జస్టిస్ విక్రమ్ అగర్వాల్‌తో కూడిన ధర్మాసనం ఈ తీర్పును ఇచ్చింది. రామ్ రహీమ్ దాఖలు చేసుకున్న అప్పీల్‌ను పరిశీలించిన కోర్టు, ఇదే కేసులో దోషులుగా ఉన్న మరో ఇద్దరి అప్పీళ్లను మాత్రం తోసిపుచ్చింది. వారి శిక్షను ధర్మాసనం ఖరారు చేసింది. దాదాపు ఏడేళ్ల క్రితం ఇదే కేసులో రామ్ రహీమ్‌కు జీవిత ఖైదు పడింది.జర్నలిస్ట్ ఛత్రపతి హత్య జరిగిన 16 ఏళ్ల తర్వాత 2019లో ప్రత్యేక కోర్టు రామ్ రహీమ్‌తో పాటు మరో ముగ్గురిని దోషులుగా నిర్ధారించిన విషయం తెలిసిందే. ఈ తీర్పును సవాల్ చేస్తూ రామ్ రహీమ్ హైకోర్టును ఆశ్రయించారు. కేసులో సమర్పించిన సాక్ష్యాధారాలపై ధర్మాసనం సుదీర్ఘ విచారణ జరిపింది. ముఖ్యంగా హత్యకు ఉపయోగించినట్లు చెబుతున్న బుల్లెట్లపై నెలకొన్న వివాదాన్ని కోర్టు క్షుణ్ణంగా పరిశీలించిన తర్వాత ఈ తీర్పును వెలువరించింది.2017లో వెలుగులోకి వచ్చిన రేప్ కేసులో దోషిగా తేలడంతో రామ్ రహీమ్ అప్పటి నుంచి జైలు శిక్ష అనుభవిస్తున్నారు. ఈ శిక్షాకాలంలో ఆయనకు ఇప్పటివరకు 14 సార్లు తాత్కాలిక విడుదల (పెరోల్) లభించడం గమనార్హం. చాలాసార్లు ఆయన యూపీలోని బాగ్‌పత్ జిల్లాలో ఉన్న డేరా ఆశ్రమంలోనే గడిపారు. సిర్సా కేంద్రంగా పనిచేసే డేరా సచ్చా సౌదాకు హర్యానా, పంజాబ్, రాజస్థాన్ సహా పలు ఉత్తరాది రాష్ట్రాల్లో భారీ సంఖ్యలో అనుచరులు ఉన్నారు. ముఖ్యంగా హర్యానాలోని పలు జిల్లాల్లో ఈ సంస్థకు రాజకీయంగా సామాజికంగా బలమైన పట్టు ఉంది.

## హైదరాబాద్‌లో బీర్ బాటిల్‌లో చేప పిల్ల కలకలం..

హైదరాబాద్‌లో ఓ వింత ఘటన చోటుచేసుకుంది. ఓ వ్యక్తి కొనుగోలు చేసిన బీర్ బాటిల్‌లో ఏకంగా ఓ చేప పిల్ల సజీవంగా ఈదుతూ కనిపించడం కలకలం రేపింది. నాచారం పోలీస్ స్టేషన్ పరిధిలోని మల్లాపూర్‌లో ఈ సంఘటన వెలుగుచూసింది.వివరాల్లోకి వెళితే.. మల్లాపూర్‌లోని జేపీ వైన్ షాపులో నిన్న ఓ కస్టమర్ కింగ్‌ఫిషర్ లైట్ బీర్ కొనుగోలు చేశాడు. దానిని తాగేందుకు మూత తీయగా, అందులో చిన్న చేప పిల్ల కదులుతూ కనిపించింది. ఊహించని ఈ పరిణామంతో అవాక్కైన అతను, వెంటనే వైన్ షాపు నిర్వాహకుడిని సంప్రదించి విషయం చెప్పాడు.

# మండల్ లీగల్ సర్వీస్ కమిటీ - శిశు సంక్షేమ శాఖ ఆధ్వర్యంలో అంతర్జాతీయ మహిళా దినోత్సవం

**మహిళలు అన్ని రంగాల్లో రాణించాలి**
**మహిళా దినోత్సవం సందర్భంగా మహిళలకు శుభాకాంక్షలు తెలిపిన న్యాయమూర్తి**
**ఎం.హేమలత**
**జూనియర్ సివిల్ జడ్జ్, చైర్మన్ మండల్ లీగల్ సర్వీస్ కమిటీ నర్సాపూర్**
**హేమ భార్గవి-(డి.డబ్ల్యు.ఓ)**
**జిల్లా మహిళా శిశు సంక్షేమ శాఖ మెదక్ జిల్లా**




**సమస్త పక్షాళనం: మెదక్ జిల్లా నర్సాపూర్ మార్చి 7/**జాతీయ న్యాయ సేవ అధికార సంస్థ, రాష్ట్ర న్యాయ సేవ అధికార సంస్థ, మెదక్ జిల్లా న్యాయ సేవ అధికార సంస్థ ఆదేశాల ప్రకారం మండల్ లీగల్ సర్వీస్ కమిటీ నర్సాపూర్, ఐసిడిఎస్ నర్సాపూర్ ఆధ్వర్యంలో సమిష్టిగా అంతర్జాతీయ మహిళా దినోత్సవ కార్యక్రమాన్ని ఘనంగా నిర్వహించడం జరిగింది,

ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా న్యాయమూర్తి ఎం. హేమలత, జూనియర్ సివిల్ జడ్జ్, చైర్మన్ మండల్ లీగల్ సర్వీస్ కమిటీ నర్సాపూర్, హాజరై అంతర్జాతీయ మహిళా దినోత్సవం సందర్భంగా మహిళలందరికీ శుభాకాంక్షలు తెలుపుతూ, అమ్మ ఆది గురువు అని, మహిళలు అన్ని రంగాల్లో రాణించాలని, మహిళా సాధికారత తో సమాజ మార్పుకు కంకణ బదులు కావాలి అన్నారు, మహిళలు అన్ని రంగాలలో వారి ప్రాధాన్యతను కనపరిచి, సమాజంలో ఉన్నత స్థాయికి ఎదిగి సమాజానికి స్ఫూర్తినివ్వాలి అన్నారు,

నేటి సమాజంలో మహిళలు జీవనస్థితిగతులు మెరుగుపరుచుకుంటూ నిత్య జీవితంలో ప్రతి ఒక్కరు చట్టాల పైన అవగాహన కలిగి ఉండాలి అన్నారు,ఏవైనా మహిళలకు అవాంఛనీయ సంఘటనలు తలెత్తితే న్యాయ సహాయం కోసం మండల్ లీగల్ సర్వీస్ కమిటీ నర్సాపూర్ ను ఆశ్రయించవచ్చు అన్నారు, లీగల్ సర్వీస్ ద్వారా చట్టపరంగా జరిపించి తగు చర్యలు తీసుకుంటామన్నారు,కార్యక్రమంలో విశిష్ట అతిథిగా విచ్చేసిన మెదక్ జిల్లా శిశు సంక్షేమ శాఖ డి.డబ్ల్యు.ఓ.హేమ భార్గవి ఈ సందర్భంగా మాట్లాడుతూ మహిళలందరికీ మరోసారి అంతర్జాతీయ మహిళా దినోత్సవ శుభాకాంక్షలు తెలుపుతూ మహిళలు చట్టాల పైన సమాజం పట్ల సంపూర్ణ అవగాహన కలిగి ఉండాలి అన్నారు, సమాజంలో మహిళలకు కానీ గ్రామీణ ప్రాంత ప్రజలకు గాని చట్టపరమైనటువంటి సమస్యలు తలెత్తినప్పుడు కానీ, ఇతరత్ల సమస్యలు తలెత్తినప్పుడు కానీ సమస్యలు పరిష్కరించుకోవడం కోసం గొప్ప మనోధైర్యంతో ముందడుగు వేయాలి అన్నారు,డి.శ్రీధర్ రెడ్డి ప్రభుత్వ సహాయ న్యాయవాది, సి.హెచ్. స్వరూప రాణి లీగల్ సర్వీస్ న్యాయవాది లు మాట్లాడుతూ ముందుగా అంతర్జాతీయ మహిళా దినోత్సవ శుభాకాంక్షలు తెలపడం జరిగింది, మహిళలు స్వశక్తితో అన్ని రంగాల్లో రాణించి సమాజానికి స్ఫూర్తినివ్వాలి అన్నారు, మహిళలు లేనిదే సమాజం లేదని,ఉన్నారు,ఈ కార్యక్రమంలో నర్సాపూర్ ఆర్డీవో ఎన్జీవో కో డైరెక్టర్ సునీత, ఐసిడిఎస్ సూపర్వైజర్ సరళ కుమారి, మెహతా బేగం,జి.సంతోష,ఎన్. సుజాత, ఏ.సంతోష, సుల్తానా బేగం, వివిధ గ్రామాల అంగన్వాడీ టీచర్స్, లీగల్ సర్వీస్ సిబ్బంది టి. ఆంజనేయులు, టి.అరుణ, వై.శ్రీనివాస్, పాల్గొన్నారు.

# .బీవీఆర్ఐటీ నర్సాపూర్‌లో ఆర్ అండ్ డి షోకేస్ కార్యక్రమం

















**సమస్త ప్రక్షాళనం/నర్సాపూర్:**మెదక్ జిల్లా నర్సాపూర్ సమీపంలోని బి వి ఆర్ ఐ టి ఇంజనీరింగ్ కళాశాలలో బీవీఆర్ఐటీ లోని రీసెర్చ్ అండ్ డెవలప్‌మెంట్ ఆర్ అండ్ డి విభాగం ఆధ్వర్యంలో శనివారం ఇన్స్టిట్యూషన్, ఇన్నోవేషన్ కౌన్సిల్ (ఐఐసీ ) సహకారంతో ఆర్ అండ్ డి షోకేస్ కార్యక్రమం ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమంలో కళాశాలలోని వివిధ విభాగాలకు చెందిన 600కిపైగా విద్యార్థి బృందాలు పాల్గొని తమ సృజనాత్మక ప్రాజెక్టులు , పరిశోధన ఆలోచనలను ప్రదర్శించారు.

ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా హైదరాబాద్ సంగవరపు క్విక్ హీల్ టెక్నాలజీస్ సంస్థ చీఫ్ ప్రోడక్ట్ ఆఫీసర్ డాక్టర్ లలిత్ మోహన్ హాజరై విద్యార్థులతో పరస్పరం మట్లాడి వారి సృజనాత్మక ఆలోచనలను అభినందించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ విద్యార్థులు భవిష్యత్ సాంకేతిక నిపుణుల తయారీలో పరిశోధన, ఆవిష్కరణలు, పరిశ్రమ,విద్యాసంస్థల మధ్య సహకారం ఎంత ముఖ్యమని తెలిపారు.ఈ కార్యక్రమంలో కళాశాల డైరెక్టర్ డాక్టర్ లక్ష్మీప్రసాద్, ప్రిన్సిపాల్ డాక్టర్ సంజయ్ దూబే లు పాల్గొని విద్యార్థులు పరిశోధన, ఆవిష్కరణలలో చురుకుగా పాల్గొనాలని ప్రోత్సహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ

ఈ ఆర్ & డి షోకేస్ కార్యక్రమం శ్రీ విష్ణు విద్యా సంస్థల చైర్మన్ కె.వి విష్ణురాజు వైస్ చైర్మన్ రవిచంద్రన్ రాజగోపాల్ ల మార్గదర్శకం ప్రోత్సాహంతోనే ఈ కళాశాలలో పరిశోధన ఆవిష్కరణ కార్యక్రమాలు అభివృద్ధి చెందుతున్నాయని పేర్కొన్నారు. విద్యార్థులకు తమ పరిశోధనా ప్రతిభను ప్రదర్శించడానికి, కొత్త ఆలోచనలను పంచుకోవడానికి, పరిశ్రమ నిపుణుల నుంచి విలువైన సూచనలు పొందడానికి ఒక మంచి వేదికగా నిలిచిందన్నారు ఈ కార్యక్రమం ఉత్సాహభరితంగా సాగి విజయవంతంగా ముగిసింది. ఈ కార్యక్రమంలో ఆర్ అండ్ విభాగాధిపతి డాక్టర్ రామస్వామి తో పాటు కళాశాల మేనేజర్ బాపిరాజు, ఏవో సురేష్, వివిధ విభాగాల అధిపతులు, అధ్యాపకులు విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

## అంతర్జాతీయ మహిళా దినోత్సవం సందర్భంగా జిల్లాలోని మహిళలందరికీ హృదయపూర్వక శుభాకాంక్షలు. - వికారాబాద్ జిల్లా ఎస్పీ స్నేహ మెహ్రా,



**సమస్త ప్రక్షాళనం వికారాబాద్ జిల్లా. మార్చి 7/**నేడు అంతర్జాతీయ మహిళా దినోత్సవం సంధర్భంగా జిల్లా ఎస్పీ - స్నేహ మెహ్రా , జిల్లా లోని మహిళలందరికీ హృదయపూర్వక శుభాకాంక్షలు తెలియజేయడం జరిగింది. వికారాబాద్ జిల్లా ఎస్పీ మాట్లాడుతూ మహిళలకు గౌరవం మరియు సమాన అవకాశాలు లభించే సమాజంలోనే నిజమైన అభివృద్ధి సాధ్యమవుతుందని తెలిపారు. నేటి తరం మహిళలు విద్య, ఉద్యోగం, వ్యాపారం, క్రీడలు మరియు రాజకీయ రంగాల్లో తమ ప్రతిభను చాటుతూ సమాజ పురోగతిలో కీలక పాత్ర పోషిస్తున్నారని ఎస్పీ అన్నారు. మహిళలు అన్ని రంగాల్లో విజయాలు సాధిస్తూ దేశ అభివృద్ధిలో భాగస్వాములు అవుతున్నారని పేర్కొన్నారు. దేశ నిర్మాణంలో మరింత మంది మహిళలు ఆత్మవిశ్వాసం, పట్టుదల మరియు సంకల్పంతో ముందుకు రావాలని ఎస్పీ ఆకాంక్షించారు. మహిళల భద్రత మరియు రక్షణ విషయంలో పోలీస్ శాఖ ఎల్లప్పుడూ కట్టుబడి ఉంటుందని ఎస్పీ స్పష్టం చేశారు. మహిళలపై జరిగే నేరాలను అరికట్టేందుకు జిల్లా పోలీస్ శాఖ ప్రత్యేక చర్యలు తీసుకుంటోందని తెలిపారు. అవసరమైనప్పుడు మహిళలు నిర్భయంగా పోలీసులను సంప్రదించాలని, వారి ఫిర్యాదులను వేగంగా పరిష్కరించేందుకు పోలీస్ శాఖ కట్టుబడి ఉందని ఎస్పీ భరోసా ఇచ్చారు. మహిళల భద్రత కోసం ప్రభుత్వం మరియు పోలీస్ శాఖ అనేక అవగాహన కార్యక్రమాలు నిర్వహిస్తున్నాయని తెలిపారు. ముఖ్యంగా యువతలో అవగాహన పెంపొందించేందుకు పాఠశాలలు, కళాశాలలు మరియు గ్రామాల్లో షీ టీమ్, కళ జాత బృందం ద్వారా ప్రత్యేక కార్యక్రమాలు నిర్వహిస్తున్నామని చెప్పారు. మహిళలు తమ హక్కులు, చట్టాలు మరియు భద్రతకు సంబంధించిన సేవలపై అవగాహన కలిగి ఉండాలని ఎస్పీ సూచించారు.ప్రతి మహిళా తన హక్కులపై అవగాహన పెంపొందించుకుని ధైర్యంగా ముందుకు సాగుతూ తన లక్ష్యాలను సాధించాలని ఎస్పీ పిలుపునిచ్చారు.

## గ్యాస్ ధరలు పెంచి సామాన్యుల నడ్డి విరుస్తున్న బిజెపి ప్రభుత్వం వెంటనే గద్దె దిగాలి.సిపిఎం జిల్లా కార్యదర్శి ఆర్. మైపాల్.



**సమస్త ప్రక్షాళనం వికారాబాద్ జిల్లా. మార్చి 07/** వికారాబాద్ : బిజెపి ప్రభుత్వం రోజురోజుకు నిత్యవసరాల, మరియు గ్యాస్ ధరలు పెంచి సామాన్యుల నడ్డి విరుస్తుంది. పేదల ఓట్లతో గద్దెనెక్కిన కేంద్ర బిజెపి సర్కార్ సామాన్యులపై రోజురోజుకు భారాల మోపుతూ పెట్టుబడిదారులకు ఊడిగం చేస్తూ దేశ సంపదను తగ్గటపెడుతుంది. గ్యాస్ ధరలు 60 రూపాయలు కమర్షియల్ కు 115రూపాయలు ఉంచడని భారత కమ్యూనిస్టు పార్టీ మార్క్సిస్టు తీవ్రంగా ఖండిస్తుంది. ఇప్పటికే నిత్యవసరంల ధరలు ఆకాశాన్ని అడుగుతా ఉంటే, ఇప్పుడు గ్యాస్ ధరలు పెంచి సామాన్య కుటుంబాలకు అధిక భారం అవుతుంది. దేశ సంపదను అంబానీలకు ఆదోనిలకు ధర దత్తం చేస్తూ, పేద ప్రజలపై అధిక ధరలు మంచి భారాలు వేయడం, కేంద్ర ప్రభుత్వం విధానాలు ప్రజలకు నష్టం కలిగిస్తున్నాయి.
పెంచిన వంట గ్యాస్ ధరలను వెంటనే బసవలించుకోవాలని ప్రభుత్వానికి డిమాండ్ చేస్తున్నాను లేనిచో ప్రజాభిరానికి గురి కావాల్సి వస్తుంది అన్నా రూ. బిజెపి ఈ మోడీ ప్రభుత్వం ప్రజావ్యతిరేక విధానాలు అవలంబిస్తుంది. అన్నారు. ప్రజావ్యతిరేక విధానాలను ప్రతి ఒక్కరు ఎండగడాలని అన్నారు.

## తాండూరు ఆర్డీఓగా కర్ర అనిత. నియామకం, బాధ్యతల స్వీకరణ.



సమస్త ప్రక్షాళనం వికారాబాద్ జిల్లా మా ర్చి 07/ తాండూర్.తాండూరు, : తాండూరు ఆర్డీఓగా కర్ర అనిత నియామకం అయ్యారు. ఈ మేరకు ప్రభుత్వ కార్యదర్శి లోకేష్ కుమార్ ఉత్తర్వులు జారీ చేశారు. ఇక్కడ పనిచేసిన సబ్ కలెక్టర్ ఉమా శంకర్ ప్రసాద్ బదిలీల ప్రక్రియలో భాగంగా వికారాబాద్ జిల్లా అడిషనల్ కలెక్టర్‌గా నియామకమైన సంగతి తెలిసిందే. దీంతో ఖాళీగా ఉన్న పోస్టును ప్రభుత్వం ఆదేశాల మేరకు భర్తి చేశారు. అయితే ఐఏఎస్ హోదాలో ఉమా శంకర్ ప్రసాద్ పనిచేయడంతో సబ్ కలెక్టర్ కార్యాలయంగా ఉండేది. తాజాగా ఆయన బదిలీ కావడంతో సబ్ కలెక్టర్ కార్యాలయాన్ని రెవెన్యూ కార్యాలయంగా మార్చినట్లు తెలిసింది.దీంతో తాండూరు నూతన ఆర్డీవో గా కర్ర అనితను నియమించినట్లు తెలుస్తోంది. శనివారం ఆర్డీఓగా కర్ర అనిత బాధ్యతలు స్వీకరించారు. ఇక్కడ అధికారులు ఆమెకు మొక్కను బహుకరించి స్వాగతం పలికారు. కర్ర అనిత ఇదివరకు దేవాదాయ ధర్మాదాయ శాఖలో ల్యాండ్ ప్రొటెక్షన్ సేల్ స్పెషల్ డిప్యూటీ కలెక్టర్‌గా పని చేశారు. దేవాదాయ ధర్మాదాయ శాఖ నుండి తాండూరు రెవెన్యూ డివిజనల్ అధికారిగా ప్రభుత్వం ఆమెను నియమించింది.

## విడాకులు కోరిన భార్య సంగీత... స్పందించిన సినీ నటుడు విజయ్

తన భార్య విడాకులు కోరుతూ కోర్టును ఆశ్రయించడంపై ప్రముఖ తమిళ సినీ నటుడు, టీవీకే పార్టీ అధ్యక్షుడు విజయ్ స్పందించారు. నా వ్యక్తిగత విషయాలు మిమ్మల్ని ఇబ్బందిపెడుతుంటే బాధగా ఉందని కార్యకర్తలను, అభిమానులను ఉద్దేశించి అన్నారు. వాటి విషయం తాను తర్వాత చూసుకుంటానని అన్నారు. చెంగల్పట్టులో జరిగిన మహిళా దినోత్సవ కార్యక్రమంలో ఆయన పాల్గొన్నారు.ఈ సందర్భంగా మాట్లాడుతూ, ఇటీవల తనకు ఎదురవుతున్న సమస్యలు, బాధల గురించి కార్యకర్తలు, అభిమానులు ఎవరూ ఆలోచించవద్దని సూచించారు.తన సమస్యలపై మీరు పోరాటం చేసి అవతలి వారిని బాధించవలసిన అవసరం ఏమాత్రం లేదని అన్నారు. వాటిని నేను చూసుకుంటాను, మీరు మాత్రం ప్రజా సమస్యలపై పోరాటం చేయాలని సూచించారు. వ్యక్తిగత విషయాలు ఎలా పరిష్కరించుకోవాలో తనకు తెలుసని విజయ్ అన్నారు. కానీ ఇవి మిమ్మల్ని ఇబ్బంది పెడుతుంటే నాకు బాధగా ఉందని అన్నారు.

# పట్టణ పరిశుభ్రత అందరి బాధ్యత.





**మున్సిపల్ వైస్ చైర్మన్. అర్ధ సుధాకర్ రెడ్డి.**

**వార్డులో ప్రజా పాలన ఉ ప్రగతి ప్రణాళిక.**

**మున్సిపల్ కార్మికులకు సన్మానం. చేసిన**

**వికారాబాద్ మున్సిపల్ వైస్**

**చైర్మన్ అర్ధ సుధాకర్ రెడ్డి.**

**వికారాబాద్ పట్టణాన్ని పరిశుభ్రంగా**

**ఉంచుకోవడం అందరి బాధ్యత**

**సమస్త ప్రక్షాళనం వికారాబాద్ టౌన్ మార్చి 7/**వికారాబాద్ మున్సిపల్ వైస్ చైర్మన్ అర్ధ సుధాకర్ రెడ్డి . ప్రజా పాలన ఉ ప్రగతి ప్రణాళిక లో భాగంగా శనివారం 10 వ వార్డులో మరియు 17 వార్డు 23 వార్డు అవగాహన కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా మున్సిపల్ వైస్ చైర్మన్ అర్ధ సుధాకర్ రెడ్డి మాట్లాడుతూ ప్రజలు పరిసరాలను పరిశుభ్రంగా ఉంచుకోవాలని అన్నారు. పట్టణంలో చెత్తను ఎక్కడపడితే అక్కడ రోడ్లపై వేయవద్దని కోరారు. చెత్తను రోడ్ల పైన వెళ్తే ఆరోగ్య సమస్యలు వస్తాయి అని అన్నారు. ప్రజలు పట్టణాన్ని పరిశుభ్రంగా ఉంచేందుకు సహకరించాలని అన్నారు. వికారాబాద్ కమిషనర్ విక్రమ్ సింహ రెడ్డి మాట్లాడుతూ ప్రజలు రోడ్లపై ఎక్కడపడితే అక్కడ చెత్తను వేయవద్దని సూచించారు. పరిసరాలు పరిశుభ్రంగా ఉంటే రోగాలు రావని విషయాన్ని ప్రజలు గుర్తు చేసుకోవాలని అన్నారు. అనంతరం మున్సిపల్ కార్మికులను ఘనంగా సన్మానించారు. ఈ కార్యక్రమంలో 23 వార్డు కౌన్సిలర్ విశ్వనాధం రాఘవేందర్ కాంగ్రెస్ పార్టీ మాజీ కౌన్సిలర్ ,రెడ్యానాయక్ నాయకులు కృష్ణ శానిటరీ ఇన్స్పెక్టర్లు మెప్మా వెంకటేష్ అధికారులు ఆఫీసర్ లు తదితరులు పాల్గొన్నారు.

# సృష్టికి మూలం అమ్మ..



**మహిళా దినోత్సవం వేడుకలలో పాల్గొన్న**

**చిగుళ్లపల్లి రమేష్ కుమార్ గారు..**

నేటి సమాజంలో మహిళలు అన్ని రంగాలలో రాణిస్తున్నారని, మహిళలు అనుకుంటే ఏదైనా సాధించగలరని.. మరి ముఖ్యంగా ఈ సృష్టికి మూలం అమ్మ అని వికారాబాద్ మున్సిపల్ 18వ వార్డు కౌన్సిలర్ చిగుళ్లపల్లి రమేష్ కుమార్ గారు అన్నారు. ఈరోజు తెలంగాణ గౌరవ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి గారి ఆదేశాల మేరకు.. 99 రోజుల ప్రజాపాలన ప్రగతి ప్రణాళిక.. కార్యక్రమంలో భాగంగా 18వ వార్డు పరిధిలోని కేజీబివి రెసిడెన్షియల్ బాలికల పాఠశాలలో మహిళా దినోత్సవం వేడుకలు ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి చిగుళ్లపల్లి రమేష్ కుమార్ గారు ముఖ్య అతిథిగా హాజరయ్యారు. ఈ సందర్భంగా రమేష్ కుమార్ గారు మాట్లాడుతూ.. నేడు మహిళలు అన్ని రంగాలలో పురుషులతో సమానంగా ముందుకు వెళ్తున్నారని కొనియాడారు. మహిళలు అనుకుంటే సాధించనిది అంటూ ఏదీ లేదని అన్నారు. అందుకు ఉదాహరణ మన వికారాబాద్ మున్సిపల్ చైర్ పర్సన్ గడ్డం అనన్య గారు. ఆమె మన వికారాబాద్ మున్సిపల్ అభివృద్ధి కోసం ఎంతో కృషి చేస్తున్నారని అన్నారు. అలాగే పాఠశాల విద్యార్థుల ఉద్దేశించి మాట్లాడుతూ.. జీవితంలో గెలుపు ఓటములు సహజం.. కావున






ఎక్కడ కూడా నిరుత్సాహపడకుండా మీరు అనుకున్న గోల్ ను రీచ్ అవ్వడానికి అహర్నిశలు కృషి చేస్తూ ముందుకు వెళ్లాలని సూచించారు. ఈ సందర్భంగా పాఠశాల ప్రిన్సిపల్ హాస్టల్లో నీటి సమస్య ఉందని రమేష్ కుమార్ గారి దృష్టికి తీసుకురావడంతో.. ఆ సమస్యను వెంటనే పరిష్కరిస్తామని, తెలంగాణ రాష్ట్ర శాసన సభాపతి మరియు స్థానిక ఎమ్మెల్యే గడ్డం ప్రసాద్ కుమార్ గారి సహకారంతో వికారాబాద్ పట్టణాన్ని మరింత అభివృద్ధి చేస్తామని అన్నారు.

అనంతరం పాఠశాల ప్రిన్సిపాల్, మహిళ ఉపాధ్యాయులతో పాటు మహిళా పారిశుధ్య కార్మికులను శాలువాతో సన్మానించడం జరిగింది. ఈ కార్యక్రమంలో వికారాబాద్ మున్సిపల్ కమిషనర్ విక్రమ్ నరసింహారెడ్డి, మెప్మా వెంకటేష్, వార్డు ఆఫీసర్ సాయి, పాఠశాల ప్రిన్సిపాల్, ఉపాధ్యాయులు, విద్యార్థులు, స్థానిక నాయకులు తదితరులు పాల్గొన్నారు.

# మహిళా జర్నలిస్టుగా రాణిస్తున్న మంజులా రెడ్డి

**మహిళా శక్తికి అద్దం పడుతున్న వైనం.**

**అంతర్జాతీయ మహిళా దినోత్సవం సందర్భంగా**

**ప్రముఖుల ప్రశంసల వర్షం...**

**కుత్బుల్లాపూర్, మార్చ్ 07,సమస్త ప్రక్షాళనం :–**వికారాబాద్ జిల్లా, తాండూర్ గ్రామానికి చెందిన ఈట్లపురం మంజులా రెడ్డి గత 12 సంవత్సరాలనుండి మేడ్చల్ జిల్లా, కుత్బుల్లాపూర్ నియోజకవర్గంలో కుటుంబ సభ్యులతో నివాసముంటూ వివిధ తెలుగు వార్త దినపత్రికల్లో పనిచేస్తూ మహిళా జర్నలిస్టుగా రాణిస్తున్నారు. ఈ నేపథ్యంలో అంతర్జాతీయ మహిళ దినోత్సవాన్ని పురస్కరించుకుని మంజులా రెడ్డి పై ప్రత్యేక కథనం...ఎంతో చారిత్రక నేపథ్యం కలిగిన కుత్బుల్లాపూర్ నియోజకవర్గంలో అధిక సంఖ్యలో పాత్రికేయులు నెలవై ఉన్నారు. అందులో మహిళా జర్నలిస్టు మంజులా రెడ్డి గత 12 సంవత్సరాలనుండి వివిధ దినపత్రికల్లో నియోజకవర్గ ప్రతినిధిగా పనిచేస్తూ మహిళా లోకానికే ఆదర్శంగా నిలుస్తున్నారు. నిత్యం



ప్రజల మధ్య ఉంటూ ప్రజల సమస్యలను తెలుసుకుంటూ అటు ప్రభుత్వానికి, ఇటు ప్రజలకు మధ్య వారధిగా నిలుస్తూ సమస్యల పరిష్కారానికి కృషి చేస్తున్నారు. సమాజంలో మహిళల సాధికారత, న్యాయం, సమానత్వం కోసం నిరంతరం కృషి చేస్తూ వార్తా రంగంలో ప్రత్యేక గుర్తింపు పొందారు. ధైర్యవంతురాలైన మంజులా రెడ్డి తన దృష్టికి వచ్చిన సమస్యలను, కుంభకోణాలను విశ్లేషణాత్మకంగా, లోతుగా పరిశీలించి విచారణ జరిపి అట్టి వార్తలను ప్రచురించడం ఆమె నిబద్ధతకు అద్దశీ పడుతుంది. ఈ సందర్భంగా ప్రముఖులు మాట్లాడుతూ...సమాజంలో జరుగుతున్న సమస్యలను ధైర్యంగా వెలుగులోకి తీసుకొస్తూ ప్రజలకు న్యాయం చేకూర్చేలా పనిచేస్తున్న మహిళా పాత్రికేయురాలు మంజులా రెడ్డి మహిళా సమాజానికి ఆదర్శమని కొనియాడారు. ముఖ్యంగా నియోజకవర్గ ప్రజల సమస్యలను ప్రభుత్వం దృష్టికి తీసుకెళ్తూ వాటిని పరిష్కరించేదిశగా కృషిచేయడంలో మంజులా రెడ్డి పాత్ర ప్రశంసనీయం అని పేర్కొన్నారు. అంతర్జాతీయ మహిళా దినోత్సవం రోజున మహిళా శక్తిని ప్రతిబింబించేలా, పాత్రికేయ రంగంలో ముందంజలో నిలుస్తున్న మంజులా రెడ్డి నీ పలువురు అభినందిస్తున్నారు.

## మహిళల శక్తి సమాజ ప్రగతికి ఆధారం

**- మున్సిపల్ వైస్ చైర్మన్ చిమ్ముల సంధ్య గోవర్ధన్ రెడ్డి**

**- ఘనంగా అంతర్జాతీయ మహిళా దినోత్సవ వేడుకలు**





సమస్త ప్రక్షలనం – గుమ్మడిదలఅంతర్జాతీయ మహిళా దినోత్సవాన్ని పురస్కరించుకుని గుమ్మడిదల మున్సిపాలిటీ కేంద్రంలోని మున్సిపల్ కార్యాలయంలో మహిళా దినోత్సవ వేడుకలను మున్సిపల్ వైస్ చైర్మన్ చిమ్ముల సంధ్య గోవర్ధన్ రెడ్డి ఆధ్వర్యంలో మున్సిపల్ చైర్మన్ కుమార్ గౌడ్, కమిషనర్ దశరథ్, మహిళా కౌన్సిలర్లు, అధికారులు, సిబ్బందితో కలిసి అంతర్జాతీయ దినోత్సవాన్ని ఘనంగా నిర్వహించారు ఈ సందర్భంగా వైస్ చైర్మన్ సంధ్య గోవర్ధన్ రెడ్డి మాట్లాడుతూ... మహిళలు సమాజ నిర్మాణంలో ప్రధాన శక్తిగా నిలుస్తున్నారని పేర్కొన్నారు. కుటుంబ వ్యవస్థను బలోపేతం చేయడంలోనే కాదు, ప్రజా పరిపాలనలోనూ మహిళల పాత్ర విస్తృతమవుతోందని తెలిపారు. విద్య, ఉపాధి, రాజకీయ పరిపాలన, సేవా రంగాల్లో మహిళలు సాధిస్తున్న విజయాలు సమాజానికి దిశానిర్దేశం చేస్తున్నాయని వెల్లడించారు.

మహిళలకు సమాన హక్కులు, భద్రత, ఆర్థిక స్వావలంబన కల్పించడం ద్వారానే సమగ్రాభివృద్ధి సాధ్యమవుతుందని పేర్కొన్నారు. మహిళా సంక్షేమానికి ప్రభుత్వం అమలు చేస్తున్న పథకాలను సమర్థవంతంగా అమలు చేయడంలో మున్సిపాలిటీ కట్టుబడి ఉంటుందని తెలిపారు. మహిళా ప్రజా ప్రతినిధులు, ఉద్యోగులు, సిబ్బందిని శాలువాలతో సత్కరించి అభినందనలు తెలిపారు.

కార్యక్రమంలో కౌన్సిలర్లు పొన్నాల ప్రమీల, చప్పటి పద్మ, మద్ది సోనీ, ఆకుల మాధవి, సారెడ్డి గారి పద్మ, గిద్దె విజయలక్ష్మి, తుపాకుల రాధిక, అభిశెట్టి రాజశేఖర్, కత్తుల రమేష్, మాజీ సభ్యురాలు లలిత, నాయకులు మంద భాస్కర్ రెడ్డి, మహిళా అధికారులు, సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## నల్ల పోచమ్మ తల్లి బోనాల పండుగ మహోత్సవ ఆహ్వానం.

సమస్త ప్రక్షాళనం – గుమ్మడిదలగుమ్మడిదల పురపాలక సంఘం పరిధిలోని దోమడుగులో నల్ల పోచమ్మ తల్లి బోనాల పండగ మహోత్సవాన్ని సిజిఆర్ ట్రస్ట్ చైర్మన్ బిఆర్ఎస్ రాష్ట్ర నాయకులు చిమ్ముల గోవర్ధన్ రెడ్డిని ఆదివారం హాజరుకావాలని ఆహ్వాన పత్రాన్ని కౌన్సిలర్ అభిశెట్టి రాజశేఖర్, సోని శేఖర్ రెడ్డి, వరలక్ష్మికృష్ణ అందజేశారు. నల్ల పోచమ్మ బోనాల ఉత్సవాలు అంగరంగ వైభవంగా నిర్వహించనున్నట్లు తెలిపారు. ఆలయ నిర్వాహకులు గ్రామస్తులు శ్రీనివాస్ రెడ్డి, పద్మా రెడ్డి, మురళి, భాస్కర్ రెడ్డి, కిరణ్, శ్రీనివాస్ రెడ్డి, తదితరులు ఉన్నారు


## నవాబ్‌పేట్ పరిధిలో గుర్తుతెలియని వృద్ధురాలు మృతి



సమస్త ప్రక్షాళనం – వికారాబాద్ జిల్లా / నవాబ్‌పేట్, మార్చి 07 : నవాబుపేట్ మండల పరిధిలోని మైతాబ్ ఖాన్ గూడ గ్రామం సమీపంలో ఒక గుర్తుతెలియని వృద్ధురాలు మృతి చెందినట్లు నవాబ్‌పేట్ ఎస్సై జి. పుండ్లిక్ తెలిపారు. పోలీసుల వివరాల ప్రకారం.. శుక్రవారం రాత్రి సమయంలో మైతాబ్ ఖాన్ గూడ సమీపంలో వృద్ధురాలు మృతి చెంది ఉన్నట్లు సమాచారం అందడంతో ఎస్సై పుండ్లిక్ సిబ్బందితో కలిసి సంఘటనా స్థలానికి చేరుకుని పరిశీలించారు. మృతురాలి వయస్సు సుమారు 70 సంవత్సరాల వరకు ఉంటుందని ప్రాథమికంగా నిర్ధారించారు. అనంతరం మృతదేహాన్ని పోస్టుమార్టం నిమిత్తం వికారాబాద్ ప్రభుత్వ ఆసుపత్రిలోని మార్చురీలో భద్రపరిచినట్లు ఎస్సై పేర్కొన్నారు. మృతురాలికి సంబంధించిన ఆచూకీ ఎవరికైనా తెలిసినా లేదా ఎవరైనా గుర్తుపట్టినా వెంటనే నవాబ్‌పేట్ పోలీస్ స్టేషన్ నంబర్ 8712670039 కు సమాచారం అందించాలని ఆయన కోరారు.

## మామదన్‌పల్లిలో రత్నమొల్ల రవీందర్ రెడ్డి

## (ఆర్.ఆర్.ఆర్) ఆధ్వర్యంలో హెల్త్ కిట్ల పంపిణీ



సమస్త ప్రక్షాళనం – వికారాబాద్ జిల్లా /నవాబ్‌పేట్, మార్చి 07 : నవాబుపేట్ మండల పరిధిలోని మామదన్‌పల్లి గ్రామంలో శనివారం పులిమామిడి గ్రామానికి చెందిన ప్రముఖ సామాజిక కార్యకర్త రత్నమొల్ల రవీందర్ రెడ్డి ఆధ్వర్యంలో గర్భిణీ స్త్రీలకు హెల్త్ కిట్లను పంపిణీ చేశారు. ఏ రాజకీయ పార్టీతో సంబంధం లేకుండా కేవలం సేవా దృక్పథంతో స్వచ్ఛందంగా ఆయన చేస్తున్న ఈ కార్యక్రమం పట్ల గ్రామ ప్రజలు హర్షం వ్యక్తం చేశారు. నిరంతరం ప్రజల మధ్య ఉంటూ ప్రజా సంక్షేమ కార్యక్రమాల్లో చురుగ్గా పాల్గొంటున్న రవీందర్ రెడ్డి (ఆర్.ఆర్.ఆర్) సేవలను ఈ సందర్భంగా పలువురు కొనియాడారు. ఈ కార్యక్రమంలో పాల్గొన్న మండల హెల్త్ డిపార్ట్‌మెంట్ ఆఫీసర్ డాక్టర్ రోహిత్ మాట్లాడుతూ ఆరోగ్య విషయంలో గర్భిణీలు తీసుకోవాల్సిన జాగ్రత్తలను వివరించారు. మామదన్‌పల్లి గ్రామ సర్పంచ్ శ్రీనివాస్ మాట్లాడుతూ గ్రామంలోని గర్భిణీలకు ఇలాంటి సాయం అందించడం అభినందనీయమని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో గర్భిణీ స్త్రీలతో పాటు గ్రామస్థులు మరియు ఆరోగ్య శాఖ సిబ్బంది పాల్గొన్నారు.

# హయత్‌నగర్‌లో ఘనంగా వడ్డే ఓబన్న విగ్రహ ఆవిష్కరణ

**కుత్బుల్లాపూర్,మార్చి 7, సమస్త ప్రక్షాళనం ప్రతినిధి :** వడ్డెర సమాజానికి ఆదర్శప్రాయుడైన వడ్డే ఓబన్న త్యాగాలు, పోరాట స్ఫూర్తి తరతరాలకు మార్గదర్శకంగా నిలుస్తాయని, సమాజ అభ్యున్నతికి ఆయన చేసిన సేవలను ఎప్పటికీ మరిచిపోలేమని జాతీయ వడ్డెర సంఘం రాష్ట్ర అధ్యక్షులు వల్లెపు శివకుమార్ అన్నారు. ఈ కార్యక్రమానికి జాతీయ వడ్డెర సంఘం రాష్ట్ర అధ్యక్షుడు వల్లెపు శివకుమార్, గ్రేటర్ హైదరాబాద్ అధ్యక్షుడు బోదాసు రవి ముఖ్య అతిథులుగా పాల్గొని, జాతీయ వడ్డెర సంఘం జాతీయ అధ్యక్షుడు పిట్ల శ్రీధర్ ఆదేశాల మేరకు హైదరాబాద్ హయత్‌నగర్‌లో స్థానిక వడ్డెర సంఘం నాయకుల ఆహ్వానం మేరకు వడ్డే ఓబన్న విగ్రహాన్ని ఆవిష్కరించారు.

ఈ సందర్భంగా నాయకులు వడ్డే ఓబన్న విగ్రహానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులు అర్పించారు. అనంతరం వారు మాట్లాడుతూ వడ్డెర సమాజ చరిత్రలో వడ్డే ఓబన్న ఒక గొప్ప నాయకుడిగా నిలిచారని తెలిపారు. సమాజ హక్కులు, గౌరవం కోసం ఆయన చేసిన పోరాటం నేటి తరానికి స్ఫూర్తిగా నిలుస్తుందని అన్నారు. సామాజిక న్యాయం, సమానత్వం కోసం ఆయన నిరంతరం కృషి చేశారని పేర్కొన్నారు.వడ్డెర సమాజానికి గుర్తింపు తీసుకురావడం, సమాజ ఐక్యతను బలోపేతం చేయడం కోసం వడ్డే ఓబన్న చేసిన కృషి ఎంతో గొప్పదని నాయకులు వివరించారు. సమాజంలో వెనుకబడిన వర్గాల అభ్యున్నతికి ఆయన చూపిన మార్గం నేటికీ ప్రామాణికంగా నిలిచిందన్నారు. యువత ఆయన ఆశయాలను ఆదర్శంగా తీసుకుని సమాజ అభివృద్ధికి కృషి చేయాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో కొడగంటి కృష్ణయ్య, మామిడాల





వెంకటేష్, ఎత్తరి భీమ్ రాజ్, బోదాస్ మారి, బోదాస్ విజయ్ తదితర వడ్డెర సంఘం నాయకులు, వడ్డెర బంధువులు మరియు స్థానిక నాయకులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

# మహిళలు అన్ని రంగాల్లో రాణించాలి.

**ఎస్ ఎఫ్ ఐ జిల్లా కార్యదర్శి అక్బర్.**

**ప్రజా సంఘాల ఆధ్వర్యంలో కొడంగల్ పట్టణంలో అంతర్జాతీయ శ్రామిక మహిళా దినోత్సవం.**

సమస్త ప్రక్షాళనం వికారాబాద్ జిల్లా. మా ర్చి 07/ కొడంగల్.శనివారం ఎస్.ఎఫ్.ఐ మరియు ప్రజా సంఘాల ఆధ్వర్యంలో కొడంగల్ నియోజక వర్గంలో అంతర్జాతీయ శ్రామిక మహిళా దినోత్సవశీ సందర్భంగా ర్యాలీ , సభ నిర్వహించారు ఎస్ ఎఫ్ ఐ జిల్లా కార్యదర్శి అక్బర్ మాట్లాడుతూ మహిళలు ఉన్న అన్ని అవకాశాలను ఉపయోగించుకొని అన్ని రంగాలలో ముందుకు రావాలని అలాగే మహిళలపై జరిగే హింసకు వ్యతిరేకంగా పోరాడాలని కేంద్ర ప్రభుత్వం మహిళా రక్షణకై పటిష్టమైన చట్టాలను తీసుకురావాలని అలాగే అన్ని రద్దీ ప్రాంతాల్లో షీ టీములను పెంచి పోలీసు వారు పర్యవేక్షించాలని కోరారు.

ఈ కార్యక్రమంలో ఎస్ఎఫ్ఐ జిల్లా సహాయ కార్యదర్శి అనిల్. ప్రజా సంఘాల నాయకులు వెంకటయ్య, సతీష్, రామకృష్ణ, బుగ్గప్ప , నర్సమ్మ, శ్రీనివాస్ విజయ్ తదితరులు పాల్గొన్నారు.







# మహిళల శక్తి సమాజ ప్రగతికి ఆధారం - వైస్ చైర్మన్ చిమ్ముల సంధ్య గోవర్ధన్

**- ఘనంగా అంతర్జాతీయ మహిళా దినోత్సవ వేడుకలు**

: అంతర్జాతీయ మహిళా దినోత్సవాన్ని పురస్కరించుకుని గుమ్మడిదల మున్సిపాలిటీ కేంద్రంలోని మున్సిపల్ కార్యాలయంలో మహిళా దినోత్సవ వేడుకలను ఘనంగా నిర్వహించారు. మున్సిపల్ వైస్ చైర్మన్ చిమ్ముల సంధ్య గోవర్ధన్ రెడ్డి ఆధ్వర్యంలో మున్సిపల్ చైర్మన్ కుమార్ గౌడ్, కమిషనర్ దశరథ్, మహిళా కౌన్సిలర్లు, అధికారులు, సిబ్బంది హాజరయ్యారు.ఈ సందర్భంగా వైస్ చైర్మన్ సంధ్య గోవర్ధన్ రెడ్డి మాట్లాడుతూ మహిళలు సమాజ నిర్మాణంలో ప్రధాన శక్తిగా నిలుస్తున్నారని పేర్కొన్నారు. కుటుంబ వ్యవస్థను బలోపేతం చేయడంలోనే కాదు, ప్రజా పరిపాలనలోనూ మహిళల పాత్ర విస్తృతమవుతోందని తెలిపారు. విద్య, ఉపాధి, పరిపాలన, సేవా రంగాల్లో మహిళలు సాధిస్తున్న విజయాలు సమాజానికి దిశానిర్దేశం చేస్తున్నాయని వెల్లడించారు.మహిళలకు సమాన హక్కులు, భద్రత, ఆర్థిక స్వావలంబన కల్పించడం ద్వారానే సమగ్రాభివృద్ధి సాధ్యమవుతుందని పేర్కొన్నారు. మహిళా సంక్షేమానికి ప్రభుత్వం అమలు చేస్తున్న పథకాలను సమర్థవంతంగా అమలు చేయడంలో మున్సిపాలిటీ కట్టుబడి ఉంటుందని తెలిపారు. అనంతరం మహిళా ప్రజాప్రతినిధులు, ఉద్యోగులు, సిబ్బందిని శాలువాలతో సత్కరించి అభినందనలు తెలిపారు.ఈ కార్యక్రమంలో కౌన్సిలర్లు పొన్నాల ప్రమీల, చప్పటి పద్మ, మద్ది సోనీ, ఆకుల మాధవి, సారెడ్డి గారి పద్మ, గిద్దె విజయలక్ష్మి, తుపాకుల రాధిక, అభిశెట్టి రాజశేఖర్, కత్తుల రమేష్, మాజీ సభ్యురాలు లలిత, నాయకులు మంద భాస్కర్ రెడ్డి, మహిళా అధికారులు, సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

# స్నేహమంటే ఇదేరా

**- రాజకీయాలకు అతీతంగా నిలిచిన అనుబంధం**

**- మున్సిపల్ చైర్మన్ కుమార్ గౌడ్**

**- కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షులు నర్సింగ్ రావు**

గుమ్మడిదలలో రాజకీయ పోటీ మధ్య స్నేహానికి ప్రాధాన్యం ఇచ్చిన సంఘటన ఆకట్టుకుంది. బీఆర్ఎస్ పార్టీ మాజీ మండల అధ్యక్షుడు, మాజీ జెడ్పిటిసి కుమార్ గౌడ్, కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడు నర్సింగ్ రావు గత మున్సిపల్ ఎన్నికల్లో 11వ వార్డు నుంచి ప్రత్యర్థులుగా పోటీ చేశారు. ఒకే వార్డులో పోటీ చేయడంతో ప్రచారం ఉత్కంఠభరితంగా సాగింది. చివరకు ప్రజల తీర్పుతో కుమార్ గౌడ్ విజయం సాధించారు.

ఎన్నికల పోటీ ముగిసినా ఇద్దరి మధ్య వ్యక్తిగత అనుబంధం దెబ్బతినలేదు. రాజకీయ భేదాలు ఉన్నప్పటికీ పరస్పర గౌరవాన్ని కొనసాగిస్తూ స్నేహాన్ని నిలబెట్టుకున్నారు. ప్రచార సమయంలో రాజకీయ విమర్శలు జరిగినా వ్యక్తిగత సంబంధాలను దూరం పెట్టకుండా వ్యవహరించారు.



అనంతరం కుమార్ గౌడ్ మున్సిపల్ చైర్మన్‌గా బాధ్యతలు స్వీకరించారు. ఈ సందర్భంగా శనివారం మున్సిపల్ కార్యాలయంలో నర్సింగ్ రావు చైర్మన్ కుమార్ గౌడ్‌ను కలిసి అభినందనలు తెలిపారు. ప్రత్యర్థులుగా పోటీ చేసి మిత్రులుగా నిలిచిన ఈ ఘటన రాజకీయాలకు అతీతంగా స్నేహబంధం ఎలా ఉండాలనే దానికి ఉదాహరణగా నిలిచింది.

ఈ కార్యక్రమంలో వైస్ ఛైర్మన్ చిమ్ముల సంధ్య గోవర్ధన్ రెడ్డి, కౌన్సిలర్ సారెడ్డి గారి పద్మ రెడ్డి, కత్తుల రమేష్ నాయకులు మంద భాస్కర్ రెడ్డి, పొన్నాల శ్రీనివాస్ రెడ్డి, మహిపాల్ రెడ్డి, పవన్ తదితరులు పాల్గొనారు.

## లక్ష్మీపతి గూడెంలో లైటింగ్ పనులు



జిన్నారం మండలం గడ్డపోతారం పురపాలక సంఘం పరిధిలోని లక్ష్మీపతి గూడెం వార్డులో బతుకమ్మ ఘాటు వద్ద లైటింగ్ సౌకర్యం కల్పించేందుకు, రైతులు పొలాలకు వెళ్లే దారిలో విద్యుత్ స్తంభాలు ఏర్పాటు చేసి వైరింగ్ పనులు చేపట్టారు. గ్రామస్తుల వినతికి స్పందించిన అధికారులు పనులు ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో స్థానిక కౌన్సిలర్ కుమ్మరి కృష్ణ, డి.ఈ. భాస్కరరావు, ఏడీఈ దుర్గాప్రసాద్, ఏఈ తుకారం, లైన్మెన్ ప్రభాకర్ పాల్గొన్నారు. గ్రామంలోని లూప్ లైన్స్ సమస్యగా ఉన్న ప్రాంతాల్లో అవసరమైన చోట కొత్త స్తంభాలు ఏర్పాటు చేసి, పెండింగ్ పనులను రెండు మూడు రోజుల్లో పూర్తి చేస్తామని డి.ఈ. హామీ ఇచ్చారు.

## స్వయం పరిపాలన దినోత్సవం నిర్వహణ




గుమ్మడిదల పురపాలక సంఘం కేంద్రంలోని ప్రాథమిక పాఠశాలలో స్వయం పరిపాలన దినోత్సవాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా విద్యార్థులు ఉపాధ్యాయుల పాత్రలు స్వీకరించి తరగతులు నిర్వహించారు. టి. చరణ్ తేజ్ ఎంఈఓగా, శ్రేష్ఠ హెడ్ మాస్టర్‌గా బాధ్యతలు నిర్వర్తించారు. సారిక, సానియా, అర్చన, వంశిక, ప్రణయ, వినయ్, శ్రవణ్, వివేక్, వర్ష, వాగేష్, ప్రణీత్ ఉపాధ్యాయులుగా వ్యవహరించారు. ఈ కార్యక్రమాన్ని ప్రధానోపాధ్యాయులు జె.రాజు, ఉపాధ్యాయులు ఎన్.సబిత, పూజిత, గంగలక్ష్మి, ఎన్.ఆనంద్ కుమార్, నాగరాజు పర్యవేక్షించారు. ప్రతిభ కనబరిచిన విద్యార్థులకు బహుమతులు అందజేశారు.

## ప్రయాణికులకు బిగ్ అలర్ట్.. ఆ స్టేషన్‌లో ఎయిర్ పోర్ట్ తరహా నిబంధనలు.. అవి ఉంటేనే ఎంట్రీ!




సరికొత్త హంగులను రూపుదిద్దుకుంటున్న సికింద్రాబాద్ రైల్వే స్టేషన్‌లో ప్రయాణికులకు కొత్త అనుభవంతో పాటు కొత్త రూల్స్‌ను కూడా పరిచయం చేయబోతుంది. అవును ఇకపై సికింద్రాబాద్ స్టేషన్‌లోనూ మెట్రో స్టేషన్ తరహా ఎంట్రీ విధానాన్ని అమల్లోకి తీసుకురానున్నట్టు తెలుస్తోంది. అందే కాదు ఎయిర్‌పోర్ట్ తరహాలో సెక్యూరిటీ చెకింగ్ విధానం కూడా తీసుకొచ్చేందుకు కసరత్తు జరుగుతోంది. ఈమేరకు దక్షిణ మధ్య రైల్వే ఇప్పటికే ఏర్పాట్లు చేస్తోంది.కేంద్ర ప్రభుత్వం చేపట్టిన అమృత్‌భారత్ ప్రాజెక్ట్‌లో భాగంగా సికింద్రాబాద్ రైల్వే స్టేషన్ రూపురేఖలు మార్చుకుంటోంది. అప్‌డేట్ అయి అందుబాటులోకి వచ్చే ఈ స్టేషన్‌లో రూల్స్ కూడా మారబోతున్నాయి. మెట్రో, ఎయిర్‌పోర్ట్ తరహా సెక్యూరిటీ చెకింగ్ విధాన్ని అమల్లోకి తీసుకొచ్చేందుకు రైల్వేశాఖ నిర్ణయం తీసుకుంది. ఎందుకంటే రాత్రి అయితే చాలూ స్టేషన్ పరిసరాల్లో తిరిగే చాలా మంది నిరాశ్రయులు నేరుగా స్టేషన్‌లోకి వచ్చి అక్కడే బెంచీలపై నిద్రపోతున్నారు. దీని వల్ల ప్రయాణికులు ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు. దీనికి అడ్డుకట్టు వేసేందుకే మెట్రో స్టేషన్ తరహా టికెట్ చెకింగ్ విధాన్ని తీసుకురానున్నారు అధికారులు. ఇలా చేస్తే కేవలం టికెట్ ఉన్న వారు మాత్రమే స్టేషన్‌లోకి ప్రవేశించడానికి అవకాశం ఉంటుంది.

వచ్చే నెలలో అందుబాటులోకి

అయితే మృత్‌భారత్ ప్రాజెక్ట్‌లో భాగంగా కొత్త రూపులుదిద్దుకుంటున్న సికింద్రాబాద్ రైల్వే స్టేషన్ వచ్చే నెలలో అందుబాటులోకి రానుంది. ఇప్పటి స్టేషన్ పునరాభివృద్ధి పనులు చివరి దశకు చేరుకున్నాయి. దాదాపు 90 శాతం పనులు మొత్తం పూర్తయ్యాయి. ఎయిర్ కాంకోర్స్, ఇతర కొన్ని కీలకమైన పనులు మాత్రమే మిగిలి ఉన్నాయి. ఇవి కూడా త్వరలోనే పూర్తి చేసి స్టేషన్ పూర్తి స్థాయిలో ప్రయాణికులకు అందుబాటులోకి తీసుకొస్తామని అధికారులు చెబుతున్నారు.

రెండు వైపుల ఆరేసి చెకింగ్ పాయింట్స్

అయితే ఇప్పటికే పదో నంబరు ప్లాట్‌ఫామ్ సైడ్ ఉన్న పునరాభివృద్ధి పనులు దాదాపు పూర్తి అవడంతో రాబోయే నెలలో దీన్ని ప్రయాణికులకు అందుబాటులోకి తీసుకురానున్నారు. అయితే సెక్యూరిటీ సిస్టమ్‌ను మాత్రం పూర్తి రైల్వే స్టేషన్ పనులు ముగిసిన తర్వాతే అమల్లోకి తేనున్నారు. అయితే సికింద్రాబాద్ పెద్ద స్టేషన్ కావడంతో రోజుకు లక్షల్లో ప్రయాణికులు స్టేషన్‌కు వస్తుంటారు. వీరికి ప్రస్తుతం ఉన్న రెండు సెక్యూరిటీ చెకింగ్ సెంటర్ సరిపోవు కావబట్టి ఇకపై ఒకటో నంబరు ప్లాట్‌ఫామ్, పదో నంబర్ ప్లాట్‌ఫామ్ ఉండే రెండు ప్రవేశ మార్గాల్లో దాదాపు ఆరు వరకు సెక్యూరిటీ పాయింట్లను ఏర్పాటు చేయనున్నారు.



# 2023 తర్వాత గరిష్టానికి ఆయిల్ ధరలు

మధ్యప్రాచ్యంలో పెరుగుతున్న యుద్ధ పరిస్థితులు, ముఖ్యంగా ఇరాన్ చుట్టూ ఉన్న ఉద్రిక్తతలు, ప్రపంచ చమురు సరఫరాపై ఆందోళనలను పెంచాయి. ప్రపంచ చమురు సరఫరాలో కీలకమైన మార్గమైన హోర్ముజ్ జలసంధి ప్రాంతంలో ఉద్రిక్తతలు పెరగడం కూడా మార్కెట్లను కలవరపెడుతోంది. ప్రపంచంలో ఉత్పత్తి అయ్యే చమురులో దాదాపు ఐదవ వంతు ఈ మార్గం ద్వారా రవాణా అవుతుంది. ఈ మార్గం ప్రభావితమైతే సరఫరా గొలుసు తీవ్రంగా దెబ్బతినే అవకాశం ఉందని విశ్లేషకులు హెచ్చరిస్తున్నారు.ఇరాన్, ఇజ్రాయెల్, అమెరికా మధ్య యుద్ధం ప్రపంచ మార్కెట్లో గందరగోళాన్ని సృష్టించింది. ఆయా దేశాల నడుమ యుద్ధ ఉద్రిక్తతలు పెరుగుతున్న నేపథ్యంలో ప్రపంచ మార్కెట్లలో తీవ్ర అస్థిరత కనిపిస్తోంది. ఇది ముడి చమురు ధరలను ప్రత్యక్షంగా ప్రభావితం చేస్తోంది. అంతర్జాతీయ మార్కెట్లో ముడి చమురు ధరలు 2023 తర్వాత అత్యధిక స్థాయికి చేరుకున్నాయి. అదే సమయంలో అమెరికా ఉద్యోగ గణాంకాలు బలహీనంగా రావడంతో వాల్ స్ట్రీట్ స్టాక్ మార్కెట్లు భారీ ఒత్తిడిని ఎదుర్కొన్నాయి. బ్రెంట్ ముడి చమురు ధరలు బ్యారెల్‌కు వి83కి దగ్గరగా చేరుకున్నాయి. వారంలోని మొదటి మూడు రోజుల్లో వెస్ట్ టెక్సాస్ ఇంటర్మీడియట్ (ఔ×) దాదాపు 11శాతం పెరిగి బ్యారెల్‌కు వి76 వైపు పయనిస్తోంది. ఇటీవలి ట్రేడింగ్‌లో బ్రెంట్ క్రూడ్ ధర బ్యారెల్‌కు సుమారు 92 డాలర్లకు చేరుకుంది. అమెరికా వెస్ట్ టెక్సాస్ ఇంటర్మీడియట్ (ఔ×) క్రూడ్ కూడా 90 డాలర్లకు పైగా పెరిగింది. ఇది 2023 తర్వాత అత్యధిక స్థాయిగా గుర్తిస్తున్నారు. మధ్యప్రాచ్యంలో పెరుగుతున్న యుద్ధ పరిస్థితులు, ముఖ్యంగా ఇరాన్ చుట్టూ ఉన్న ఉద్రిక్తతలు, ప్రపంచ చమురు సరఫరాపై ఆందోళనలను పెంచాయి. ప్రపంచ చమురు సరఫరాలో కీలకమైన మార్గమైన హోర్ముజ్ జలసంధి ప్రాంతంలో ఉద్రిక్తతలు పెరగడం కూడా మార్కెట్లను కలవరపెడుతోంది. ప్రపంచంలో ఉత్పత్తి అయ్యే చమురులో దాదాపు ఐదవ వంతు ఈ మార్గం ద్వారా రవాణా అవుతుంది. ఈ మార్గం ప్రభావితమైతే సరఫరా గొలుసు తీవ్రంగా దెబ్బతినే అవకాశం ఉందని విశ్లేషకులు హెచ్చరిస్తున్నారు.ఇదే సమయంలో అమెరికా ఉద్యోగ మార్కెట్‌కు సంబంధించిన తాజా గణాంకాలు పెట్టుబడిదారులను ఆందోళనకు గురిచేశాయి. ఫిబ్రవరి నెలలో ఉద్యోగాల సంఖ్య పెరుగుతుందని అంచనా వేసినప్పటికీ, వాస్తవానికి ఉద్యోగ నష్టాలు నమోదయ్యాయి. ఈ కారణంగా అమెరికా ఆర్థిక వ్యవస్థ మందగిస్తోందనే భయాలు పెరిగాయి. ఈ పరిణామాల ప్రభావంతో వాల్ స్ట్రీట్ ప్రధాన సూచీలు పడిపోయాయి. డౌ జోన్స్ ఇండెక్స్ సుమారు 450 పాయింట్లు పడిపోయింది. ఎస్ మరియు పి 500 సూచీ దాదాపు 1.3 శాతం తగ్గగా, నాస్‌డాక్ సూచీ కూడా 1.6 శాతం వరకు పడిపోయింది. పెరుగుతున్న చమురు ధరలు, బలహీన ఆర్థిక గణాంకాలు కలిసి పెట్టుబడిదారుల్లో అనిశ్చితిని పెంచాయి.

ప్రపంచవ్యాప్తంగా స్టాక్ మార్కెట్లు ఈ గందరగోళానికి భిన్నంగా స్పందించాయి. యూరోపియన్ మార్కెట్లు నష్టాలను నమోదు చేశాయి. లండన్ ఫ్టీూజు 100 1.2 శాతం పడిపోయింది. దీనికి విరుద్ధంగా ఆసియా మార్కెట్లు మిశ్రమ ఫలితాలతో ముగిశాయి. హాంకాంగ్ హాంగ్ సెంగ్ సూచిక 1.7 శాతం పెరిగింది. వారం ప్రారంభంలో నాటకీయ అస్థిరతను చూసిన తరువాత దక్షిణ కొరియా కోస్పి పెద్దగా మారలేదు. బుధవారం చారిత్రాత్మక 12.1 శాతం తగ్గుదల, మరుసటి రోజు 9.6 శాతం పుంజుకుంది.

**పెట్రోల్-డీజిల్ పై ముడి చమురు ప్రభావం:**

అంతర్జాతీయంగా ముడి చమురు ధరలు బ్యారెల్‌కు వి1 పెరిగితే, భారతదేశంలో పెట్రోల్, డీజిల్ ధరలు లీటరుకు 50 నుండి 60 పైసలు పెరిగే అవకాశం ఉందని నిపుణులు భావిస్తున్నారు. అయితే, వి1 తగ్గితే, పెట్రోల్, డీజిల్ ధరలు దామాషా ప్రకారం తగ్గవచ్చు. ముడి చమురు ధరల్లో ఆకస్మిక పెరుగుదల, అమెరికా-ఇజ్రాయెల్-ఇరాన్ వివాదం పెరగడం దృష్ట్యా, ఈ ధర మరింత పెరుగుతుందనే భయాలు ఉన్నాయి.

**మార్కెట్ నిపుణుల హెచ్చరిక:** మార్కెట్ నిపుణుల అభిప్రాయం ప్రకారం, ఆర్థిక వ్యవస్థ మందగింపు, పెరుగుతున్న ద్రవ్యోల్బణం




కలిసి రావడం స్టాగ్ఫ్లేషన్ అనే ప్రమాదాన్ని పెంచుతోంది. ఇలాంటి పరిస్థితుల్లో కేంద్ర బ్యాంకులకు వడ్డీ రేట్లపై నిర్ణయాలు తీసుకోవడం కూడా క్లిష్టమవుతుంది. మధ్యప్రాచ్యంలో యుద్ధ పరిస్థితులు కొనసాగితే చమురు ధరలు మరింత పెరిగే అవకాశం ఉందని విశ్లేషకులు చెబుతున్నారు. దీని ప్రభావం ప్రపంచ ఆర్థిక వ్యవస్థపై, అలాగే స్టాక్ మార్కెట్లపై మరింతగా పడే అవకాశముందని నిపుణులు హెచ్చరిస్తున్నారు.

పశ్చిమ ఆసియాలో యుద్ధ మేఘాలు కమ్ముకోవడంతో అంతర్జాతీయ మార్కెట్‌లో ముడిచమురు ధరలు భగ్గుమంటున్నాయి. ఇరాన్‌పై అమెరికా-ఇజ్రాయెల్ దాడులు, అగ్రనేత అలీ ఖమేనీ మరణంతో పరిస్థితులు ఒక్కసారిగా మారిపోయాయి. సోమవారం ట్రేడింగ్‌లో చమురు ధరలు ఏకంగా 7 శాతం పెరిగి, గత 15 నెలల గరిష్ట స్థాయికి చేరుకున్నాయి. యుద్ధం కారణంగా సముద్ర మార్గాల్లో ఆయిల్ ట్యాంకర్లపై దాడులు జరగడం, షిప్‌మెంట్లు నిలిచిపోవడంతో సరఫరాకు తీవ్ర అంతరాయం ఏర్పడింది. దీంతో గల్ఫ్ దేశాల ముడిచమురు ధర బ్యారెల్‌కు 82 డాలర్లు దాటగా, అమెరికన్ క్రూడ్ ఆయిల్ 75 డాలర్ల మార్కును తాకింది. ఈ ఉద్రిక్తతలు ఇలాగే కొనసాగితే త్వరలోనే చమురు ధరలు బ్యారెల్‌కు 100 డాలర్లకు చేరుకోవచ్చని మార్కెట్ విశ్లేషకులు హెచ్చరిస్తున్నారు. అంతర్జాతీయ మార్కెట్ గణాంకాల ప్రకారం.. బ్రెంట్ క్రూడ్ ఫ్యూచర్స్ ధర 82.37 డాలర్లకు చేరింది, ఇది జనవరి 2025 తర్వాత అత్యధికం. శనివారం ఇరాన్‌పై జరిగిన దాడుల ప్రభావం నేరుగా సోమవారం నాటి ట్రేడింగ్‌పై పడింది. భారత కాలమానం ప్రకారం సోమవారం ఉదయం నుంచే మార్కెట్‌లో కొనుగోళ్ల ఒత్తిడి పెరిగింది. అమెరికాకు చెందిన వెస్ట్ టెక్సాస్ ఇంటర్మీడియట్ క్రూడ్ కూడా దాదాపు 7 శాతం పెరిగి 71.68 డాలర్ల వద్ద ట్రేడవుతోంది. ఒక దశలో ఇది 75.33 డాలర్ల వరకు వెళ్లడం గమనార్హం. కేవలం 24 గంటల వ్యవధిలో ప్రపంచ ఆర్థిక వ్యవస్థను కుదిపేసేలా చమురు ధరలు పెరగడం ఆందోళన కలిగిస్తోంది. యుద్ధం కేవలం సరిహద్దులకే పరిమితం కాకుండా, సముద్ర మార్గాలపై కూడా ప్రభావం చూపుతోంది.

ఇజ్రాయెల్ క్షిపణి దాడులకు ప్రతిగా ఇరాన్ కూడా ఎదురుదాడులు ప్రారంభించింది. ఈ క్రమంలో గల్ఫ్ తీరంలోని కనీసం మూడు ఆయిల్ ట్యాంకర్లపై మిసైల్ దాడులు జరిగాయి, ఇందులో ఒక నావికుడు ప్రాణాలు కోల్పోయాడు. ప్రపంచ చమురు రవాణాలో అత్యంత కీలకమైన హోర్ముజ్ జలసంధి గుండా ప్రయాణాలను నిలిపివేస్తున్నట్లు ఇరాన్ ప్రకటించడంతో ఆసియా దేశాల్లో ఆందోళన మొదలైంది. ప్రస్తుతం ఆ జలసంధి సమీపంలో సుమారు 200 ఆయిల్ మరియు గ్యాస్ ట్యాంకర్లు లంగరు వేసి వేచి చూస్తున్నాయి. సరఫరా గొలుసు దెబ్బతింటే ప్రపంచవ్యాప్తంగా ఇంధన కొరత ఏర్పడే ప్రమాదం ఉందిం భారతదేశంపై దీని ప్రభావం ఎలా ఉంటుందనే ప్రశ్న ఇప్పుడు అందరిలోనూ తలెత్తుతోంది. మన దేశం తన అవసరాలకు కావాల్సిన చమురులో 80 శాతానికి పైగా దిగుమతులపైనే ఆధారపడుతుంది. అయితే, ప్రస్తుతానికి పెట్రోల్, డీజిల్ ధరలు పెరిగే అవకాశం లేదని నిపుణులు చెబుతున్నారు. భారత్ వద్ద సరిపడా చమురు నిల్వలు ఉండటం, రష్యా నుంచి తక్కువ ధరకు చమురు దిగుమతి చేసుకునే అవకాశం ఉండటమే దీనికి కారణం. కానీ ఒకవేళ అంతర్జాతీయ మార్కెట్‌లో బ్యారెల్ ధర 100 డాలర్లు దాటితే మాత్రం, దేశీయంగా లీటరు పెట్రోల్, డీజిల్ ధరలు రూ.3 నుంచి రూ.5 వరకు పెరిగే అవకాశం ఉంది. ప్రభుత్వం పరిస్థితిని ఎప్పటికప్పుడు సమీక్షిస్తోంది.ుచమురు ధరలు మరోసారి మంటపుట్టిస్తున్నాయి. అంతర్జాతీయంగా నెలకొంటున్న పరిణామాలతో చమురు ధరలు వరుసగా పెరుగుతున్నాయి. ముఖ్యంగా సౌదీ అరేబియా, రష్యా విధిస్తున్న సరఫరా కోతలతో భారత్ సహా పలు దేశాల్లో చమురు ధరలు పెరిగే అవకాశాలు కనిపిస్తున్నాయి. ఇప్పటికే అంతర్జాతీయ మార్కెట్లో చమురు ధరలు 2 శాతం మేర పెరిగాయి. ఇదే పరిస్థితి కొనసాగితే చమురు మంట ప్రభావం భారత్ పైనా తీవ్రంగా పడే పరిస్థితులు కనిపిస్తున్నాయి.

వచ్చే నెల వరకూ చమురు సరఫరాలో కోతలు విధించాలని సౌదీ అరేబియా, రష్యా తీసుకుంటున్న నిర్ణయాలతో అంతర్జాతీయంగా వీటి ధరలు మండిపోతున్నాయి. ప్రస్తుతానికి సెప్టెంబర్ వరకూ చమురు సరఫరా ఆంక్షలు కొనసాగించాలని ఇరుదేశాలు భావిస్తున్నాయి. అయితే ఆ తర్వాత కూడా ఇదే పరిస్దితి కొనసాగవచ్చని అంతర్జాతీయంగా పలు దేశాలు భావిస్తున్నాయి. దీంతో భారత్ పైనా ఈ ప్రభావం పడేలా కనిపిస్తోంది. తాజాగా నిన్న ఫ్యూచర్స్ మార్కెట్లో బ్యారెల్ క్రూడాయిల్ ధర 1.94 డాలర్లు పెరిగింది. యూఎస్ వెస్ట్ టెక్సాస్ ఇంటర్మీడియట్ క్రూడ్ ధర 2.06 డాలర్లు పెరిగింది. అయితే చివరికి 81.55 డాలర్ల వద్ద స్థిరపడింది. ఇటీవల పెద్దగా ధరల్లో మార్పు లేకపోవడం వల్ల బ్రెంట్ చారిత్రాత్మక లేదా వాస్తవమైన 30-రోజుల క్లోజ్-టు-క్లోజ్ ఫ్యూచర్స్ అస్థిరత ఫిబ్రవరి 2022 నాటి కనిష్ట స్థాయికి మరింత తగ్గించింది.

ఇతర చమురు మార్కెట్‌లలో, యూఎస్ డీజిల్ ఫ్యూచర్‌లు జనవరి 2023 నుండి అత్యధికంగా 2% పెరిగాయి. సౌదీ అరేబియా సెప్టెంబరు వరకూ రోజుకు ఒక మిలియన్ బ్యారెల్స్ (బిపిడి) స్వచ్ఛంద చమురు ఉత్పత్తి కోతను పొడిగించనున్నట్లు తెలిపింది. దానిని అంతకు మించి పొడిగించవచ్చు లేదా కొనసాగించవచ్చని తెలుస్తోంది. సెప్టెంబరులో సౌదీ ఉత్పత్తి సుమారు 9 మిలియన్ బీపీడీ ఉంటుందని అంచనా వేస్తున్నారు. మరోవైపు సెప్టెంబర్‌లో రష్యా చమురు ఎగుమతులనీ 300,000 పీడీ తగ్గించనున్నట్లు ఉప ప్రధాని అలెగ్జాండర్ నోవాక్ వెల్లడించారు.

అయితే సౌదీ, రష్యా ఇలాగే తమ చమురు సరఫరాల్లో కోతలు విధిస్తూ పోతే మాత్రం భారత్ పై ఈ ప్రభావం తీవ్రంగా పడుతుందని అంచనా వేస్తున్నారు. అసలే వచ్చే ఏడాది ఎన్నికలు ఉన్న నేపథ్యంలో చమురు ధరలు పెరిగితే మాత్రం కేంద్రంలో అధికార బీజేపీతో పాటు రాష్ట్రాల్లోనూ అధికార పార్టీలపై ఒత్తిడి అంతకంతకూ పెరిగే అవకాశముంది. దీంతో అంతర్జాతీయంగా చముకరు ధరల్ని కేంద్రం ఎప్పటికప్పుడు పరిశీలిస్తోంది.

# వినియోగదారులకు రూపాయి ఖర్చు లేకుండా 7 ప్రభుత్వ కాలనీల నిర్మాణం!





పాత ప్రభుత్వ నివాస గృహాలు చాలా సంవత్సరాల క్రితం నిర్మాణం అయ్యాయి. కాలక్రమేణా అవి పాడైపోయి ప్రమాదకరంగా మారాయి. ప్రభుత్వ అంచనాల ప్రకారం దాదాపు 40 శాతం గృహాలు నివసించడానికి అనర్హంగా మారాయి. అదే సమయంలో కేంద్ర ప్రభుత్వ..

భారత ప్రభుత్వం ఢిల్లీలో ఉన్న పాత ప్రభుత్వ గృహ కాలనీలను ఆధునికంగా మార్చేందుకు పెద్ద ప్రణాళికను చేపట్టింది.

ముఖ్యంగా పన్ను చెల్లింపుదారుల డబ్బు ఖర్చు చేయకుండా స్వయం ఆర్థిక నమూనా (ావశ్రీట-ఖీఱఅఱఅఎఱఅస్త్ర వీశీసవశ్రీ) ద్వారా ఈ ప్రాజెక్టును అమలు చేయడం విశేషం. ఈ పునర్వికాస ప్రాజెక్టులో మొత్తం 7 ప్రభుత్వ కాలనీలు ఉన్నాయి. అవి సరోజిని నగర్, నేతాజీ నగర్, నౌరోజీ నగర్, కస్తూర్బా నగర్, త్యాగరాజ్ నగర్, శ్రీనివాసపురి, మహ్మద్‌పూర్. ఈ కాలనీలు కలిపి సుమారు 537 ఎకరాల విస్తీర్ణంలో ఉన్నాయి.

భారత ప్రభుత్వం ఢిల్లీలో ఉన్న పాత ప్రభుత్వ గృహ కాలనీలను ఆధునికంగా మార్చేందుకు పెద్ద ప్రణాళికను చేపట్టింది.





ముఖ్యంగా పన్ను చెల్లింపుదారుల డబ్బు ఖర్చు చేయకుండా స్వయం ఆర్థిక నమూనా (ావశ్రీట-ఖీఱఅఱఅఎఱఅస్త్ర వీశీసవశ్రీ) ద్వారా ఈ ప్రాజెక్టును అమలు చేయడం విశేషం. ఈ పునర్వికాస ప్రాజెక్టులో మొత్తం 7 ప్రభుత్వ కాలనీలు ఉన్నాయి. అవి సరోజిని నగర్, నేతాజీ నగర్, నౌరోజీ నగర్, కస్తూర్బా నగర్, త్యాగరాజ్ నగర్, శ్రీనివాసపురి, మహ్మద్‌పూర్. ఈ కాలనీలు కలిపి సుమారు 537 ఎకరాల విస్తీర్ణంలో ఉన్నాయి.

ఇక్కడ ఉన్న పాత ప్రభుత్వ నివాస గృహాలు చాలా సంవత్సరాల క్రితం నిర్మాణం అయ్యాయి. కాలక్రమేణా అవి పాడైపోయి ప్రమాదకరంగా మారాయి. ప్రభుత్వ అంచనాల ప్రకారం దాదాపు 40 శాతం గృహాలు నివసించడానికి అనర్హంగా మారాయి. అదే సమయంలో కేంద్ర ప్రభుత్వ ఉద్యోగులకు 20,000 కంటే ఎక్కువ గృహాల కొరత కూడా ఉంది.

ఇక్కడ ఉన్న పాత ప్రభుత్వ నివాస గృహాలు చాలా సంవత్సరాల క్రితం నిర్మాణం అయ్యాయి. కాలక్రమేణా అవి పాడైపోయి ప్రమాదకరంగా మారాయి. ప్రభుత్వ అంచనాల ప్రకారం దాదాపు 40 శాతం గృహాలు నివసించడానికి అనర్హంగా మారాయి. అదే సమయంలో కేంద్ర ప్రభుత్వ ఉద్యోగులకు 20,000 కంటే ఎక్కువ గృహాల కొరత కూడా ఉంది.

ఈ సమస్యలను దృష్టిలో ఉంచుకుని ప్రభుత్వం ఈ కాలనీలను పూర్తిగా పునర్నిర్మించాలని నిర్ణయించింది. పాత తక్కువ అంతస్తుల భవనాలను తొలగించి, ఆధునిక హై-రైజ్ రెసిడెన్షియల్ అపార్ట్‌మెంట్లు నిర్మిస్తున్నారు. ఈ ప్రాజెక్టు ద్వారా 21,000కు పైగా కొత్త ఫ్లాట్లు నిర్మిస్తారు. అదనంగా మెరుగైన రోడ్లు, పార్కులు, కమ్యూనిటీ సదుపాయాలు వంటి మౌలిక వసతులు కూడా అందుబాటులోకి వస్తాయి.

ఈ సమస్యలను దృష్టిలో ఉంచుకుని ప్రభుత్వం ఈ కాలనీలను పూర్తిగా పునర్నిర్మించాలని నిర్ణయించింది. పాత తక్కువ అంతస్తుల భవనాలను తొలగించి, ఆధునిక హై-రైజ్ రెసిడెన్షియల్ అపార్ట్‌మెంట్లు నిర్మిస్తున్నారు. ఈ ప్రాజెక్టు ద్వారా 21,000కు పైగా కొత్త ఫ్లాట్లు నిర్మిస్తారు. అదనంగా మెరుగైన రోడ్లు, పార్కులు, కమ్యూనిటీ సదుపాయాలు వంటి మౌలిక వసతులు కూడా అందుబాటులోకి వస్తాయి.

మార్చి 8న ప్రధాని నరేంద్ర మోదీ ఈ ప్రాజెక్టులో భాగంగా నిర్మించిన 2,722 కొత్త ఫ్లాట్లను ప్రారంభించనున్నారు. అలాగే 6,632 కొత్త ఫ్లాట్ల నిర్మాణానికి శంకుస్థాపన చేయనున్నారు. ఈ పనులు జనరల్ పూల్ రెసిడెన్షియల్ అకమోడేషన్ (ఙూ=ూ) పునర్వికాస ప్రణాళిక కింద సరోజిని నగర్, నేతాజీ నగర్, కస్తూర్బా నగర్, శ్రీనివాసపురి ప్రాంతాల్లో జరుగుతున్నాయి.

మార్చి 8న ప్రధాని నరేంద్ర మోదీ ఈ ప్రాజెక్టులో భాగంగా నిర్మించిన 2,722 కొత్త ఫ్లాట్లను ప్రారంభించనున్నారు. అలాగే 6,632 కొత్త ఫ్లాట్ల నిర్మాణానికి శంకుస్థాపన చేయనున్నారు. ఈ పనులు జనరల్ పూల్ రెసిడెన్షియల్ అకమోడేషన్ (ఙూ=ూ) పునర్వికాస ప్రణాళిక కింద సరోజిని నగర్, నేతాజీ నగర్, కస్తూర్బా నగర్, శ్రీనివాసపురి ప్రాంతాల్లో జరుగుతున్నాయి.

ఈ ప్రాజెక్టును ప్రత్యేకంగా నిలిపేది దాని స్వయం ఆర్థిక విధానం. సాధారణంగా ఇలాంటి భారీ ప్రాజెక్టులకు ప్రభుత్వ ఖజానా నుంచి భారీగా నిధులు ఖర్చు అవుతాయి. కానీ ఈ ప్రాజెక్టులో అలా కాదు. మొత్తం ప్రాజెక్టు విస్తీర్ణంలో కేవలం 69.41 ఎకరాలు. అంటే మొత్తం ప్రాంతంలో 12.9 శాతం మాత్రమే. వాణిజ్య, నివాస అవసరాల కోసం అభివృద్ధి చేసి విక్రయించనున్నారు. ఈ భూమి ద్వారా వచ్చే ఆదాయంతోనే ప్రాజెక్టు ఖర్చును భరిస్తారు. ఈ పరిమిత భూమి వినియోగం ద్వారా ప్రభుత్వం సుమారు రూ.35,100 కోట్ల ఆదాయం వచ్చే అవకాశం ఉందని అంచనా వేస్తోంది. మరోవైపు మొత్తం పునర్వికాస ఖర్చు సుమారు రూ.32,800 కోట్లు అవుతుంది.

ఈ ప్రాజెక్టును ప్రత్యేకంగా నిలిపేది దాని స్వయం ఆర్థిక విధానం. సాధారణంగా ఇలాంటి భారీ ప్రాజెక్టులకు ప్రభుత్వ ఖజానా నుంచి భారీగా నిధులు ఖర్చు అవుతాయి. కానీ ఈ ప్రాజెక్టులో అలా కాదు. మొత్తం ప్రాజెక్టు విస్తీర్ణంలో కేవలం 69.41 ఎకరాలు. అంటే మొత్తం ప్రాంతంలో 12.9 శాతం మాత్రమే. వాణిజ్య, నివాస అవసరాల కోసం అభివృద్ధి చేసి విక్రయించనున్నారు. ఈ భూమి ద్వారా వచ్చే ఆదాయంతోనే ప్రాజెక్టు ఖర్చును భరిస్తారు. ఈ పరిమిత భూమి వినియోగం ద్వారా ప్రభుత్వం సుమారు రూ.35,100 కోట్ల ఆదాయం వచ్చే అవకాశం ఉందని అంచనా వేస్తోంది. మరోవైపు మొత్తం పునర్వికాస ఖర్చు సుమారు రూ.32,800 కోట్లు అవుతుంది.

దీంతో ప్రభుత్వం పన్ను చెల్లింపుదారులపై ఎలాంటి భారం లేకుండా ఈ భారీ ప్రాజెక్టును పూర్తి చేయగలుగుతుంది. అంతేకాదు, ఖర్చులు తీర్చిన తర్వాత కూడా సుమారు రూ.2,300 కోట్లకు పైగా మిగులు ప్రభుత్వానికి లభించే అవకాశముంది. ఈ విధంగా ఆధునిక గృహాలు, మెరుగైన మౌలిక వసతులు అందించడంతో పాటు ప్రభుత్వ ఖజానాపై భారం లేకుండా అమలు చేస్తున్న ఈ ప్రాజెక్టు ఢిల్లీలో ఒక ప్రత్యేక పట్టణాభివృద్ధి నమూనాగా నిలుస్తోంది.

దీంతో ప్రభుత్వం పన్ను చెల్లింపుదారులపై ఎలాంటి భారం లేకుండా ఈ భారీ ప్రాజెక్టును పూర్తి చేయగలుగుతుంది. అంతేకాదు, ఖర్చులు తీర్చిన తర్వాత కూడా సుమారు రూ.2,300 కోట్లకు పైగా మిగులు ప్రభుత్వానికి లభించే అవకాశముంది. ఈ విధంగా ఆధునిక గృహాలు, మెరుగైన మౌలిక వసతులు అందించడంతో పాటు ప్రభుత్వ ఖజానాపై భారం లేకుండా అమలు చేస్తున్న ఈ ప్రాజెక్టు ఢిల్లీలో ఒక ప్రత్యేక పట్టణాభివృద్ధి నమూనాగా నిలుస్తోంది.

# ప్రపంచమంతా యుద్ధ భయంతో ఉంటే.
# చైనా తన పని తాను కానిస్తోంది!




ప్రస్తుత ప్రపంచ భౌగోళిక రాజకీయ ఉద్రిక్తతల వల్ల పెట్టుబడిదారులు సురక్షితమైన బంగారం వైపు మళ్లుతున్నారు. చైనా ఈ అవకాశాన్ని వ్యూహాత్మకంగా వాడుకుంటూ, డాలర్‌పై ఆధారపడటాన్ని తగ్గించుకోవడానికి వరుసగా 16వ నెల భారీగా బంగారాన్ని కొనుగోలు చేస్తోంది. దీనివల్ల బంగారం ధరలు రికార్డు స్థాయికి చేరాయి.ప్రస్తుతం ప్రపంచం తీవ్రమైన భౌగోళిక రాజకీయ ఉద్రిక్తతలను ఎదుర్కొంటోంది. ముఖ్యంగా అమెరికాఉఇజ్రాయెల్, ఇరాన్ మధ్య పెరుగుతున్న యుద్ధ పరిస్థితులు ప్రపంచ మార్కెట్లలో అనిశ్చితిని పెంచుతున్నాయి. ఈ పరిస్థితుల్లో ప్రపంచ పెట్టుబడిదారులు సురక్షితమైన పెట్టుబడుల వైపు మళ్లుతుండగా, చైనా మాత్రం మరింత పెద్ద వ్యూహంతో ముందుకు సాగుతోంది. ప్రపంచంలోని రెండవ అతిపెద్ద ఆర్థిక వ్యవస్థ అయిన చైనా తన బంగారు నిల్వలను వేగంగా పెంచుకుంటోంది.చైనా కేంద్ర బ్యాంకు వరుసగా 16వ నెల కూడా భారీగా బంగారం కొనుగోలు చేసింది. తాజా డేటా ప్రకారం ఫిబ్రవరిలో చైనా 30,000 ట్రాయ్ ఔన్సుల బంగారాన్ని కొనుగోలు చేసింది. దీంతో దేశపు మొత్తం బంగారు నిల్వలు 74.19 మిలియన్ ఔన్సుల నుంచి 74.22 మిలియన్ ఔన్సులకు పెరిగాయి. నిపుణుల అభిప్రాయం ప్రకారం ఇది సాధారణ పెట్టుబడి కాదు, ఒక వ్యూహాత్మక నిర్ణయం. చైనా గత కొన్ని సంవత్సరాలుగా డీ–డాలరైజేషన్ వ్యూహాన్ని అనుసరిస్తోంది. అంటే అమెరికన్ డాలర్‌పై ఆధారాన్ని తగ్గించి, బంగారం వంటి స్థిరమైన ఆస్తులపై ఆధారపడాలని ప్రయత్నిస్తోంది. అంతర్జాతీయ ఆంక్షలు లేదా డాలర్ హెచ్చుతగ్గులు చైనా ఆర్థిక వ్యవస్థపై ప్రభావం చూపకుండా ఉండటమే దీనికి ప్రధాన కారణం. ప్రపంచ భౌగోళిక ఉద్రిక్తతల కారణంగా బంగారం ధరలు కూడా రికార్డు స్థాయికి చేరుకున్నాయి. అంతర్జాతీయ మార్కెట్లో స్పాట్ గోల్డ్ ధర ఔన్సుకు సుమారు 5,171 డాలర్ల వరకు పెరిగింది. యుద్ధ భయం పెరిగినప్పుడు పెట్టుబడిదారులు స్టాక్ మార్కెట్ వంటి రిస్కీ పెట్టుబడుల నుంచి డబ్బును తీసుకుని బంగారం వంటి సేఫ్ హేవెన్ ఆస్తుల్లో పెట్టుబడి పెడతారు. దీనికి ఉదాహరణగా ఫిబ్రవరిలో అమెరికాలో లిస్టైన గోల్డ్ ఈటీఎఫ్‌లలో సుమారు 4.5 బిలియన్ డాలర్ల పెట్టుబడులు వచ్చాయి. ఇది ప్రపంచ పెట్టుబడిదారులలో పెరుగుతున్న భయాన్ని సూచిస్తోంది.

చైనా బంగారం నిల్వలను పెంచుకుంటుండగా, కొన్ని దేశాలు భిన్నంగా వ్యవహరిస్తున్నాయి. పోలాండ్ వంటి దేశాలు తమ రక్షణ ఖర్చుల కోసం కొంత బంగారాన్ని విక్రయించే అవకాశాన్ని పరిశీలిస్తున్నాయి. మరోవైపు ఆంక్షలను ఎదుర్కొంటున్న రష్యా, వెనిజులా వంటి దేశాలు నగదు అవసరాల కోసం బంగారాన్ని విక్రయిస్తున్నాయి. విశ్లేషకుల అంచనాల ప్రకారం 2026 చివరి నాటికి బంగారం సగటు ధర ఔన్సుకు సుమారు 5,055 డాలర్ల వద్ద ఉండొచ్చు. కేంద్ర బ్యాంకుల నుంచి నిరంతర డిమాండ్ ఉండటం వల్ల బంగారం ధరలు పెద్దగా పడిపోవడం కష్టమని నిపుణులు చెబుతున్నారు.

## గల్ఫ్‌లో గందరగోళం.. దేశంలో పెట్రోల్ డీజిల్ ధరలు ఆకాశాన్నంటుతున్నాయా?..




మధ్యప్రాచ్యంలో నెలకొన్న గందరగోళాన్ని చూసిన ప్రతి సామాన్యుడికి ఒక ప్రశ్న తొలచివేస్తుంది. భారతదేశంలో పెట్రోల్ – డీజిల్ ధరలు ఆకాశాన్నంటుతున్నాయా? ఈ ప్రశ్నకు కేంద్ర ప్రభుత్వం సమాధానం ఇచ్చింది. ఇది చాలా భరోసా ఇచ్చే సమాధానం. ప్రస్తుత ప్రపంచ పరిస్థితి ఉన్నప్పటికీ, దేశంలో పెట్రోల్ – డీజిల్ ధరలలో పెరుగుదల ఉండదని ప్రభుత్వ వర్గాలు స్పష్టం చేశాయి.మధ్యప్రాచ్యంలో నెలకొన్న గందరగోళాన్ని చూసిన ప్రతి సామాన్యుడికి ఒక ప్రశ్న తొలచివేస్తుంది. భారతదేశంలో పెట్రోల్ ఉ డీజిల్ ధరలు ఆకాశాన్నంటుతున్నాయా? ఈ ప్రశ్నకు కేంద్ర ప్రభుత్వం సమాధానం ఇచ్చింది. ఇది చాలా భరోసా ఇచ్చే సమాధానం. ప్రస్తుత ప్రపంచ పరిస్థితి ఉన్నప్పటికీ, దేశంలో పెట్రోల్ ఉ డీజిల్ ధరలలో పెరుగుదల ఉండదని ప్రభుత్వ వర్గాలు స్పష్టం చేశాయి. భారతదేశ ఇంధన నిల్వలు నిరంతరం మెరుగుపడుతున్నాయి. ఇది ప్రజల జేబులపై ద్రవ్యోల్బణ భారాన్ని తగ్గిస్తుంది.ఇజ్రాయెల్– అమెరికా దాడులతో ప్రపంచ చమురు రవాణాకు కీలకమైన హార్మూజ్ జలసంధి దగ్గర ఉద్రిక్త వాతావరణ నెలకొంది. భారత్ తన క్రూడ్ ఆయిల్ దిగుమతుల్లో సగానికిపైగా పైగా ఈ జలసంధి నుంచే తీసుకువస్తోంది. దీంతో ఈ అంశం తీవ్ర ఆందోళనలు కలిగిస్తోంది. ఇక్కడ రవాణాకు ఏ మాత్రం ఆంటంకం ఏర్పడినా ఇంధన, సరకు రవాణా వ్యయాలు భారీగా పెరుగుతాయి. భారత ఆర్థిక వ్యవస్థపై ఇది పెను భారాన్ని మోపనుంది. అయితే ఇప్పటికే ఇరాన్‌పై యుద్ధంతో పెట్రోల్ షార్టేజ్ వస్తుందని ఇప్పటినుంచే నిల్వ చేయడం మొదలుపెట్టేశారు. ధరలు పెరుగుతాయన్న ఆందోళన మొదలైంది. ఈ భౌగోళిక రాజకీయ సంక్షోభాన్ని గ్రహించిన భారత ప్రభుత్వం తన దిగుమతి విధానంలో గణనీయమైన మరియు గణనీయమైన మార్పును తీసుకుంది. గతంలో, ముడి చమురు కోసం మనం హార్మూజ్ జలసంధి మార్గంపై ఎక్కువగా ఆధారపడి ఉండేవాళ్ళం. ఇప్పుడు, ప్రభుత్వం ఇతర, సురక్షితమైన ఎంపికల నుండి చమురు దిగుమతులను 10 శాతం పెంచింది. దీని ప్రత్యక్ష ఫలితంగా, గతంలో 60 శాతం ఉన్న హార్మూజ్ జలసంధి ద్వారా దిగుమతులు ఇప్పుడు 70 శాతానికి పెరిగాయి. ఈ వ్యూహాత్మక చర్యకు ధన్యవాదాలు, మనకు ఇప్పుడు ముడి చమురు, శుద్ధి చేసిన పెట్రోలియం ఉత్పత్తుల తగినంత సౌకర్యవంతమైన నిల్వలు ఉన్నాయని ప్రభుత్వ వర్గాలు తెలిపాయి.గత 12 సంవత్సరాల డేటాను పరిశీలిస్తే, ఉజ్వల యోజన లబ్ధిదారులకు సిలిండర్ ధర రూ. 110 పెరిగింది. ఈ ధర 2014లో సిలిండర్‌కు రూ. 500 నుండి ఇప్పుడు రూ. 610కు చేరుకుంది. ఇటీవలి రోజుల్లో ఎల్‌పీజీ+ నిల్వల గురించి కొన్ని ఆందోళనలు ఉన్నాయి, కానీ ప్రభుత్వం ఇప్పుడు ఉత్పత్తిని తిరిగి ప్రాధాన్యత ఇవ్వడానికి వేగంగా కృషి చేస్తోంది. పరిస్థితి ఇప్పుడు నియంత్రణలో ఉందని ప్రభుత్వం తెలిపింది.సహజ వాయువు రంగంలో భారతదేశం కూడా బలమైన స్థానాన్ని సంపాదించింది.

## దేశంలో పెట్రోల్ డీజిల్ ధరలు ఆకాశాన్నంటుతున్నాయా?.. క్లారిటీ ఇచ్చిన సర్కార్..!




మధ్యప్రాచ్యంలో నెలకొన్న గందరగోళాన్ని చూసిన ప్రతి సామాన్యుడికి ఒక ప్రశ్న తొలచివేస్తుంది. భారతదేశంలో పెట్రోల్ – డీజిల్ ధరలు ఆకాశాన్నంటుతున్నాయా? ఈ ప్రశ్నకు కేంద్ర ప్రభుత్వం సమాధానం ఇచ్చింది. ఇది చాలా భరోసా ఇచ్చే సమాధానం. ప్రస్తుత ప్రపంచ పరిస్థితి ఉన్నప్పటికీ, దేశంలో పెట్రోల్ – డీజిల్ ధరలలో పెరుగుదల ఉండదని ప్రభుత్వ వర్గాలు స్పష్టం చేశాయి.మధ్యప్రాచ్యంలో నెలకొన్న గందరగోళాన్ని చూసిన ప్రతి సామాన్యుడికి ఒక ప్రశ్న తొలచివేస్తుంది. భారతదేశంలో పెట్రోల్ ఉ డీజిల్ ధరలు ఆకాశాన్నంటుతున్నాయా? ఈ ప్రశ్నకు కేంద్ర ప్రభుత్వం సమాధానం ఇచ్చింది. ఇది చాలా భరోసా ఇచ్చే సమాధానం. ప్రస్తుత ప్రపంచ పరిస్థితి ఉన్నప్పటికీ, దేశంలో పెట్రోల్ ఉ డీజిల్ ధరలలో పెరుగుదల ఉండదని ప్రభుత్వ వర్గాలు స్పష్టం చేశాయి. భారతదేశ ఇంధన నిల్వలు నిరంతరం మెరుగుపడుతున్నాయి. ఇది ప్రజల జేబులపై ద్రవ్యోల్బణ భారాన్ని తగ్గిస్తుంది.ఇజ్రాయెల్– అమెరికా దాడులతో ప్రపంచ చమురు రవాణాకు కీలకమైన హార్మూజ్ జలసంధి దగ్గర ఉద్రిక్త వాతావరణ నెలకొంది. భారత్ తన క్రూడ్ ఆయిల్ దిగుమతుల్లో సగానికిపైగా పైగా ఈ జలసంధి నుంచే తీసుకువస్తోంది. దీంతో ఈ అంశం తీవ్ర ఆందోళనలు కలిగిస్తోంది. ఇక్కడ రవాణాకు ఏ మాత్రం ఆంటంకం ఏర్పడినా ఇంధన, సరకు రవాణా వ్యయాలు భారీగా పెరుగుతాయి. భారత ఆర్థిక వ్యవస్థపై ఇది పెను భారాన్ని మోపనుంది. అయితే ఇప్పటికే ఇరాన్‌పై యుద్ధంతో పెట్రోల్ షార్టేజ్ వస్తుందని ఇప్పటినుంచే నిల్వ చేయడం మొదలుపెట్టేశారు. ధరలు పెరుగుతాయన్న ఆందోళన మొదలైంది.ఈ భౌగోళిక రాజకీయ సంక్షోభాన్ని గ్రహించిన భారత ప్రభుత్వం తన దిగుమతి విధానంలో గణనీయమైన మరియు గణనీయమైన మార్పును తీసుకుంది. గతంలో, ముడి చమురు కోసం మనం హార్మూజ్ జలసంధి మార్గంపై ఎక్కువగా ఆధారపడి ఉండేవాళ్ళం. ఇప్పుడు, ప్రభుత్వం ఇతర, సురక్షితమైన ఎంపికల నుండి చమురు దిగుమతులను 10 శాతం పెంచింది. దీని ప్రత్యక్ష ఫలితంగా, గతంలో 60 శాతం ఉన్న హార్మూజ్ జలసంధి ద్వారా దిగుమతులు ఇప్పుడు 70 శాతానికి పెరిగాయి. ఈ వ్యూహాత్మక చర్యకు ధన్యవాదాలు, మనకు ఇప్పుడు ముడి చమురు, శుద్ధి చేసిన పెట్రోలియం ఉత్పత్తుల తగినంత సౌకర్యవంతమైన నిల్వలు ఉన్నాయని ప్రభుత్వ వర్గాలు తెలిపాయి.గత 12 సంవత్సరాల డేటాను పరిశీలిస్తే, ఉజ్వల యోజన లబ్ధిదారులకు సిలిండర్ ధర రూ. 110 పెరిగింది. ఈ ధర 2014లో సిలిండర్‌కు రూ. 500 నుండి ఇప్పుడు రూ. 610కు చేరుకుంది. ఇటీవలి రోజుల్లో ఎల్‌పీజీ+ నిల్వల గురించి కొన్ని ఆందోళనలు ఉన్నాయి, కానీ ప్రభుత్వం ఇప్పుడు ఉత్పత్తిని తిరిగి ప్రాధాన్యత ఇవ్వడానికి వేగంగా కృషి చేస్తోంది. పరిస్థితి ఇప్పుడు నియంత్రణలో ఉందని ప్రభుత్వం తెలిపింది.

# బంగారం కొనేవారికి బంపర్ ఆఫర్.. ఆలోచించిన ఆశ భంగం.. ఎంత తగ్గిదంటే..!



ఇంటర్నేషనల్ గోల్డ్ హబ్‌గా దుబాయ్. దుబాయ్ అంటే చాలామందికి గుర్తుకు వచ్చేది బంగారమే. మన దగ్గరితో పోల్చితే అక్కడ బంగారం ధర తక్కువ. అందుకే అవకాశం ఉన్నవాళ్లు పుత్తడిని కొనేందుకు దుబాయ్‌కే ప్రాధాన్యత ఇస్తుంటారు. దుబాయ్‌లో మనకు కనిపించే బంగారం ఎక్కువగా ఆఫ్రికన్ దేశాలు, టర్కీ, స్విట్జర్లాండ్, రష్యా నుండి వస్తుంది.
ఇంటర్నేషనల్ గోల్డ్ హబ్‌గా దుబాయ్. దుబాయ్ అంటే చాలామందికి గుర్తుకు వచ్చేది బంగారమే. మన దగ్గరితో పోల్చితే అక్కడ బంగారం ధర తక్కువ. అందుకే అవకాశం ఉన్నవాళ్లు పుత్తడిని కొనేందుకు దుబాయ్‌కే ప్రాధాన్యత ఇస్తుంటారు. దుబాయ్‌లో మనకు కనిపించే బంగారం ఎక్కువగా ఆఫ్రికన్ దేశాలు, టర్కీ, స్విట్జర్లాండ్, రష్యా నుండి వస్తుంది.
ప్రపంచవ్యాప్తంగా ఉన్న గనుల నుండి ఇక్కడికి బంగారం సరఫరా అవుతుంది. దీన్ని అక్కడ శుద్ధి చేసి భారత్, చైనా వంటి దేశాలకు విక్రయిస్తుంటారు.

### దుబాయ్ వెళితే పసిడి కొనడం ఆనవాయితీ

ప్రపంచంలోని బెస్ట్ టూరిస్ట్ స్పాట్‌లలో దుబాయ్ ఒకటి. ధనవంతులతో పాటు సామాన్యులు కూడా దుబాయ్‌కు వెళ్లేందుకు ఆసక్తి చూపుతుంటారు. తమ వెకేషన్‌ను అక్కడ ఎంజాయ్ చేసేందుకు ప్రయారిటీ ఇస్తుంటారు. ఇక దుబాయ్‌లో షాపింగ్ చేయడమంటే చాలామందికి ఓ ప్యాషన్. అందులోనూ అక్కడ బంగారం కొనేందుకు అంతా ఆసక్తి చూపుతుంటారు. అక్కడి నుంచి తిరిగి తమ ప్రాంతాలకు వెళ్లే ముందు ఎంతో కొంత బంగారాన్ని కొనుగోలు చేయడం అన్నది ఒక ఆనవాయితీగా మారింది. అందుకే బంగారం ధరలు ఎంతగా పెరిగినా.. దుబాయ్ గోల్డ్ మార్కెట్‌పై మాత్రం ఆ ప్రభావం పెద్దగా ఉండదన్నది బిజినెస్ అనలిస్టులు చెప్పే మాట.

### మేలిమి బంగారానికి కేరాఫ్ అడ్రస్..!

దుబాయ్‌లో బంగారం కొనుగోళ్లు అంతలా జరగడానికి ప్రత్యేకమైన కారణం ఉంది. అదే గోల్డ్ ప్యూరిటీ.. దుబాయ్ బంగారం అంటే స్వచ్ఛతకు మారుపేరు అని చాలామంది నమ్ముతుంటారు. ఆభరణాలైనా, బిస్కెట్లు అయినా.. అక్కడ గోల్డ్ ప్యూరిటీపై ఆలోచించాల్సిన పనే ఉండదన్నది ఎక్కువమంది విశ్వాసం. గనుల నుంచి వచ్చిన పసిడిని శుద్ధి చేసి, మేలిమి బంగారం రూపంలో ఆసియా దేశాలకు ఎగుమతి చేయడంలో యూఏఈ ప్రధాన కేంద్రంగా ఉండటమే ఇందుకు ప్రధాన కారణం. ఆ నమ్మకాన్ని, బ్రాండ్‌ను కొన్ని దశాబ్దాల నుంచి పెంచుకుంటూ వస్తోంది దుబాయ్. బంగారం ధర పెరుగుతున్నట్టుగానే దుబాయ్ గోల్డ్ ప్యూరిటీ ఇమేజ్ కూడా ఎప్పటికప్పుడు పెరుగుతూ వస్తోంది.



### యుద్ధంతో ఒక్కసారిగా మారిన సీన్..!

అయితే ఇవన్నీ నిన్నటి వరకు ఉన్న పరిస్థితులు. ఇప్పుడు దుబాయ్ గోల్డ్ సేల్స్‌కు ఊహించని కష్టాలు వచ్చి పడ్డాయి. ఇరాన్‌పై ఇజ్రాయెల్-అమెరికా యుద్ధం కారణంగా గల్ఫ్ దేశాల్లోనూ దాడులు చోటుచేసుకుంటున్నాయి. దీంతో అక్కడికి పర్యాటకులు రాక తగ్గిపోయింది. ఎప్పుడూ రద్దీగా ఉంటే దుబాయ్ ట్రేడ్ సెంటర్ కళ తప్పింది. ప్రస్తుతం దేశీయంగా అక్కడ పసిడికి గిరాకీ అంతంతమాత్రంగానే ఉంది. జనవరిలో అధికంగా బంగారం దేశంలోకి దిగుమతి జరిగింది. తగినన్ని బంగారం నిల్వలు కూడా అక్కడ ఉన్నాయి.

### ఔన్స్ బంగారంపై 30 డాలర్ల వరకు తగ్గింపు

ఇరాన్ యుద్ధం కారణంగా దుబాయ్ నుంచి నౌకలు, విమాన రవాణాకు బ్రేక్ పడింది. దీంతో దుబాయ్‌లో బంగారాన్ని కూడా రాయితీపై అమ్మేస్తున్నారు అక్కడి వ్యాపారాలు. అధిక వ్యయాలకు తోడు డెలివరీల్లో అనిశ్చితి వల్ల బంగారం కొనుగోలు చేసేందుకు చాలామంది వెనకడుగు వేస్తున్నారు. దీంతో దుబాయ్‌లో ఊహించని విధంగా గోల్డ్ డిస్కౌంట్‌లో అమ్ముతున్నారు. అంతర్జాతీయంగా ఔన్స్ బంగారం ధర 5 వేల 147 డాలర్లుగా ఉంది. కానీ దుబాయ్‌లో దీనిపై 30 డాలర్ల వరకు డిస్కౌంట్ ఇస్తున్నారు అక్కడి వ్యాపారులు. ఔన్స్ బంగారం అంటే మన లెక్కల ప్రకారం 31.10 గ్రాములు.. దీనిపై మన కరెన్సీ ప్రకారం దాదాపు 2 వేల 800 రూపాయల వరకు డిస్కౌంట్ లభిస్తుంది. పరిస్థితి ఇలాగే కొనసాగితే.. ఈ డిస్కౌంట్ మరింత పెరిగే అవకాశం లేకపోలేదనే చర్చ ట్రేడ్ వర్గాల్లో సాగుతోంది.

### ట్రాన్స్‌పోర్ట్ ఇబ్బందులతో తగ్గిన డిమాండ్

దుబాయ్‌లో గోల్డ్ మార్కెట్‌కు ఇలాంటి పరిస్థితికి రావడానికి మరో ప్రధాన కారణం రవాణా ఇబ్బందులు. ఇరాన్‌పై ఇజ్రాయెల్-అమెరికా యుద్ధం కారణంగా దుబాయ్‌కు విమాన సర్వీసులు అంతంతమాత్రంగా నడుస్తున్నాయి. జల రవాణా పరిస్థితి కూడా ఇందుకు భిన్నంగా ఏమీ లేదు. ఈ పరిస్థితి ఇప్పుడప్పుడే మారే అవకాశాలు కూడా కనిపించడం లేదు. మళ్లీ సాధారణ పరిస్థితులు నెలకొనడంతో పాటు యుద్ధ భయాలు తగ్గితేనే పరిస్థితి మెరుగుపడుతుంది. అది జరగడానికి కొన్ని వారాలు లేదా నెలలు కూడా పట్టే అవకాశం ఉందనే వాదనలు బలంగా వినిపిస్తున్నాయి. దీంతో అప్పటివరకు బంగారం లాంటి దుబాయ్ గోల్డ్ బిజినెస్‌లో ఈ ఇబ్బందులు తప్పకపోవచ్చనే చర్చ ట్రేడ్ వర్గాల్లో వినిపిస్తోంది.

# మావో ఉద్యమానికి ఆయనతో ముగింపు ?

మావో ఉద్యమానికి ఆయనతో ముగింపు ? ఇక కేంద్ర ప్రభుత్వం అయితే దండకారణ్యం లక్షంగా చేసుకుని మావోల అంతానికి పట్టుదలగా చేసిన ప్రయత్నాలు ఒక కొలిక్కి వచ్చాయి. భారత దేశ చరిత్రలో మావోయిస్టు ఉద్యమానికి కొన్ని పేజీలు ఉన్నాయి. ప్రజాస్వామ్య దేశంలో దానితో సమాంతరంగా సాయుధ పోరాటం నడచింది. ఆరు దశాబ్దాలకు పైగా సాగిన మావోల ఉద్యమం ఒక దశలో పాలకులకు పెను సవాల్ చేసింది. బ్యాలెట్ తో కాదు తుపాకీతోనే సాధించాలన్న మావోల సిద్ధాంతం ఆచరణలో ఆశించిన ఫలితాలు ఇవ్వలేదని అంటారు. అడవులలో ఉంటూ జనానికి దూరంగా చేసిన పోరాటం వల్ల మెజారిటీ సెక్షన్ కి దూరం అయ్యారని కఠిన విశ్లేషణలు సైతం ఉన్నాయి. దండకారణ్యం కేంద్రంగా చేసుకుని ఏకంగా ఆరేడు రాష్ట్రాలలో తమ ఆధిపత్యం చూపించిన మావోల ఉద్యమం అయితే గత కొంతకాలంగా తగ్గుతూ వస్తోంది. ౘాశ్రీంశీ =ఝుఀ – దేశానికి ఎనిమిదవ ఉప ప్రధాని ఆయనేనా ? ౘాఀజవతీఅంవఎవత్ కొత్త రిక్రూట్మెంట్లు లేక : ఇక మావోల ఉద్యమంలో ఫిలాసఫీ బలంగా ఉంటుంది. దాన్ని నమ్మి తొలి రెండు మూడు తరాలు అడవి బాట పట్టాయి. వారంతా వీరోచితంగా పోరాడారు. అయితే తరువాత తరాలకు మాత్రం ఆ ఫిలాసఫీని అందించడంతో కొంత గ్యాప్ కనిపించింది. దాంతో పాటు కొత్తగా రిక్రూట్మెంట్లు తగ్గడం కాలంతో పాటు మారకపోవడం వంటివి మావోల ఉద్యమానికి ప్రతికూల పరిస్థితులు తెచ్చి పెట్టాయని చెబుతారు. ఆపరేషన్ కగార్ తో కేంద్రం చేపట్టిన సీరియస్ యాక్షన్ తో మావోల ఉద్యమానికి కోలుకోలేని అతి పెద్ద దెబ్బ తగిలింది అని అంటున్నారు. ఏకంగా మావోల సాయుధ వ్యవస్థ కకావికలం అయ్యింది అని అంటున్నారు ౘాశ్రీంశీ =ఝుఀ – హార్దిక్ పాండ్యా.. ఆటతో పాటే అనేక విమర్శలు–వివాదాలు కేంద్రం పట్టుదలగా : ఇక కేంద్ర ప్రభుత్వం అయితే దండకారణ్యం లక్షంగా చేసుకుని మావోల అంతానికి పట్టుదలగా చేసిన ప్రయత్నాలు ఒక కొలిక్కి వచ్చాయి. చాలా మంది ఈ పోరాటంలో అసువులు బాసారు, కొంతమంది అయితే లొంగుబాటు మార్గం అనుసరించారు. మావోలు అంతా ఇపుడు ఆలోచనలో పడే పరిస్థితి. చత్తీస్ ఘడ్ తెలంగాణ సరిహద్దులు అయిన కారేగుట్టల ప్రాంతంలో అతి తక్కువ మంది మాత్రమే మావోలు ఉన్నారని అంటున్నారు. ఆ నంబర్ కూడా పది నుంచి 15 మంది దాకా అని చెబుతున్నారు. ఈ నేపథ్యంలో ఇపుడు ఒక సంచలన విషయమే వెలుగు చూస్తోంది మావోల ఉద్యమానికి ముగింపు పలికే కీలక ఘట్టంగా కూడా దీనిని భావిస్తున్న వారు ఉన్నారు. ౘాశ్రీంశీ =ఝుఀ – దటీజ్ ఎన్టీఅర్ : సొంత నిర్మాణంలో ఒకేసారి మూడు చిత్రాలు గణపతి లొంగుబాటు అంటూ : ఇక మావోల అగ్ర నేత గణపతి అలియాస్ ముప్పాళ్ళ లక్ష్మణ రావు లొంగుబాటలో ఉన్నారని వార్తలు వస్తున్నాయి. ఆయన వయసు డెబ్బై ఆరేళ్ళు. ఆయన



ఇపుడు ఉద్యమ బాట వీడాలని జన జీవన స్రవంతిలో కలవాలని నిర్ణయించుకున్నారు అని అంటునారు. దీంతో ఇపుడు ఈ అంశం జాతీయ స్థాయిలో అతి పెద్ద డిబేట్ గా మారింది. అయితే గణపతి ఎపుడు ఎక్కడ లొంగిపోతారు అన్నది కూడా ఉత్కంఠగా మారింది. ఆయన కేంద్ర హోం మంత్రి అమిత్ షా సమక్షంలో ఢిల్లీలో లొంగిపోతారు అని ఒక ప్రచారంలో ఉంది. అదే సమయంలో తెలంగాణా సీఎం రేవంత్ రెడ్డి సమక్షంలో హైదరాబాద్ లో లొంగిపోతారు అని మరో వార్త చక్కర్లు కొడుతోంది. ౘాశ్రీంశీ =ఝుఀ – విమెన్స్ డే స్పెషల్ : కూటమి భారీ గిఫ్ట్ రెడీ ఈ నెల 8న సంచలన ప్రకటన : ఇదిలా ఉంటే మావోయిస్టు గణపతి ఈ నెల 8న లొంగిపోతారు అని ప్రచారం పెద్ద ఎత్తున సాగుతోంది. ఆయనతో పాటు ఆయన భార్య సుజాత, కంపెనీ కమాండర్ కోర్సా లక్కు చలసాని నవత వంటివారు అలాగే సుమారు వంద మందికి పైగా మావోయిస్టులు కీలకమైన క్యాడర్ లో అగ్ర నాయకులు కూడా లొంగిపోతారు అని అంటున్నారు ఇదే కనుక జరిగితే మాత్రం మావోల చరిత్రలో అతి పెద్ద కుదుపుగానే భావించాలని అంటున్నారు. ఇదిలా ఉంటే ఈ నెలాఖరులోగా మావోయిస్టు ఉద్యమానికి ఎండ్ కార్డు వేస్తామని కేంద్రం పదే పదే చెబుతూ వస్తోంది. ఆ విధంగానే ఆపరేషన్ కగార్ సాగుతోంది. ఇక చూస్తే కనుక గత ఏడాది అక్టోబర్ నుంచి ఇప్పటిదాకా ఏకంగా 600 మంది దాకా కీలక మావోయిస్టు నేతలు లొంగిపోయారు అని అంటున్నారు. ఇక ఈ మధ్య కాలంలోనే తిప్పిరి తిరుపతి అలియాస్ దేవీజీ, మలా రాజిరెడ్డి అలియాస్ సంగ్రాం, బడే చొక్కారావ్ అలియాస్ దామోదర్, నూనె నరసిం హారెడ్డి వంటి అగ్ర నేతలే లొంగిపోయారు అని గుర్తు చేస్తున్నారు.

## యూపీఐను అంతలా వాడేస్తున్న మహిళలు



యూపీఐను అంతలా వాడేస్తున్న మహిళలు ఖర్చు ఏదైనా కానీ.. స్మార్ట్ ఫోన్ ద్వారా ఇట్టే పేమెంట్ చేసే ఆప్షన్ ఇచ్చే యూపీఐ వినియోగం అంతకంతకూ పెరుగుతోంది. దీఎ: +ఖతీబఝు వీవఀఙు । 6 మీఖతీ 2026 5:00ూవీ ూఝుతీవ: ఖర్చు ఏదైనా కానీ.. స్మార్ట్ ఫోన్ ద్వారా ఇట్టే పేమెంట్ చేసే ఆప్షన్ ఇచ్చే యూపీఐ వినియోగం అంతకంతకూ పెరుగుతోంది. మహానగరాలు.. నగరాలు.. పట్టణాల్లో దీని వినియోగం గురించి ప్రత్యేకంగా చెప్పాల్సిన అవసరం లేదు. మరి.. గ్రామాల్లో.. చిన్న పట్టణాల సంగతేంటి? అందునా.. ఈ ప్రాంతాల్లోని మహిళల పరిస్థితేంటి? వారి యూపీఐ వినియోగం మాటేంటి? బిల్లుల చెల్లింపుల తీరు ఎలా ఉంది? లాంటి అంశాలకు సంబంధించి తాజాగా ఒక రిపోర్టు ఆసక్తికర అంశాల్ని వెల్లడించింది. ౘాశ్రీంశీ =ఝుఀ – జగన్ పాదయాత్ర...వైసీపీలో తీవ్ర చర్చ ౘాఀజవతీఅంవఎవత్ పేనియర్ బై ఉమెన్ ఫైనాన్షియల్ ఇండెక్స్ 2026 ప్రకారం పెట్టుబడులు.. ఆస్తులకు సంబంధించిన ఉత్పత్తులపై మహిళలకు అవగాహన పెరుగుతుందన్న విషయాన్ని ఈ రిపోర్టు వెల్లడించింది. ప్రజల్లో డిజిటల్ చెల్లింపులకు మారిన తీరును కళ్లకు కట్టినట్లుగా ఈ రిపోర్టు వెల్లడించింది. పెట్టబడులు.. ఆస్తులకు సంబంధించిన అంశాల్లో మహిళలకు పెరిగిన అవగాహన ఎంతన్న విషయాన్ని దీని ద్వారా మరింత బాగా తెలుస్తుంది. గ్రామీణ.. సెమీ అర్బన్ ప్రాంతాల్లోని దాదాపు 38 శాతం మహిళలు రోజువారీ నిత్యవసరాల కొనుగోళ్ల కోసం వారానికి కనీసం ఒక్కసారైనా యూపీఐ ను ఉపయోగిస్తున్నట్లుగా ఈ రిపోర్టు వెల్లడించింది. ౘాశ్రీంశీ =ఝుఀ – దేశానికి ఎనిమిదవ ఉప ప్రధాని ఆయనేనా ? మహిళల్లో పొదుపు చేసే తీరు పెరిగిన విషయంతో పాటు.. కుటుంబానికి ప్రాథమిక పొదుపుదారులుగా మహిళలు ఉన్న విషయం వెల్లడైంది. ఇదే విషయాన్ని సర్వేలో పాల్గొన్న మహిళల్లో 85 శాతం మంది వెల్లడించారు. ఈ సర్వేలో 10వేల మంది మహిళలతో చేపట్టారు. మరో ఆసక్తికరమైన అంశం ఏమంటే.. ఈ పదివేల మంది మహిళలు సాదాసీదా వారు కాదు. ఆర్థిక సేవలు అందించే మహిళా ఏజెంట్లుగా చెప్పాలి. వీరిపై నిర్వహించిన రిపోర్టు ఆధారంగా చూస్తే.. సుమారు 44 శాతం మంది మహిళలు తమ స్థానిక సేవా కేంద్రాల మద్దతుతో చిన్న మొత్తాల్లో సిప్ ద్వారా పసిడి ఆధారిత పొదుపు పథకాల్లో పెట్టుబడి పెట్టేందుకు ఆసక్తి చూపుతున్న విషయం వెల్లడైంది. ఫిక్సెడ్ డిపాజిట్లు.. రికరింగ్ డిపాజిట్లు లాంటి సులువుగా నగదును ఉపసంహరించుకునే సౌకరయాల మీదనే చిన్న మొత్తాల డిపాజిట్ ఉత్పత్తులకు మంచి ఆదరణ లభిస్తున్నట్లుగా పేర్కొన్నారు. 98 శాతం మంది మహిళలు వీటిలో పొదుపు చేయటానికి సిద్ధంగా ఉన్నట్లుగా వెల్లడైంది. మ్యూచువల్ ఫండ్స్ విభాగంలో ఈ తీరు ఇంకా తక్కువగానే ఉన్నట్లుగా పేర్కొన్నారు. కేవలం పది శాతం మంది మహిళలకే దీనిపై అవగాహన ఉండటం గమనార్హం.

## యుద్ధం అక్కడ.. మంట ఇక్కడ..
## అమెరికా-ఇరాన్ పోరుతో సామాన్యుడి వంటిల్లు



యుద్ధం అక్కడ.. మంట ఇక్కడ.. అమెరికా–ఇరాన్ పోరుతో సామాన్యుడి వంటిల్లు గుల్ల! నిన్న అర్ధరాత్రి నుంచి పెరిగిన ఎల్పీజీ గ్యాస్ సిలిండర్ ధరలే ఇందుకు నిదర్శనం. యుద్ధం కారణంగా చమురు సరఫరాలో ఆటంకాలు ఏర్పడడంతో, మన దేశంలోని రిఫైనరీలు వంట గ్యాస్ ధరలను భారీగా పెంచేశాయి.: మనం టీవీల్లో యుద్ధ వార్తలు చూస్తున్నప్పుడు.. 'అమ్మో! అక్కడ ఎన్ని బాంబులు పడుతున్నాయి, ఎంత నష్టం జరుగుతోంది.' అని జాలిపడతాం. కానీ, ఆ యుద్ధం సెగ మన వంటింటి వరకు వస్తుందని, మన జేబుకు చిల్లు పెడుతుందని ఊహించలేం. ప్రస్తుతం అమెరికా, ఇజ్రాయెల్, ఇరాన్ మధ్య జరుగుతున్న భీకర పోరు ఇప్పుడు నేరుగా భారతీయ వంటగదిని ప్రభావితం చేస్తుంది. నిన్న అర్ధరాత్రి నుంచి పెరిగిన ఎల్పీజీ గ్యాస్ సిలిండర్ ధరలే ఇందుకు నిదర్శనం. యుద్ధం కారణంగా చమురు సరఫరాలో ఆటంకాలు ఏర్పడడంతో, మన దేశంలోని రిఫైనరీలు వంట గ్యాస్ ధరలను భారీగా పెంచేశాయి. – దేశానికి ఎనిమిదవ ఉప ప్రధాని ఆయనేనా హైదరాబాద్‌లో పెరిగిన భారం ముఖ్యంగా మన భాగ్యనగరంలో గ్యాస్ సిలిండర్ ధరలు సామాన్యుడికి చుక్కలు చూపిస్తున్నాయి. నిన్నటి వరకు 14.2 కిలోల వంట గ్యాస్ సిలిండర్ ధర రూ. 905 ఉండగా, ఇప్పుడు అది రూ. 960కి చేరింది. అంటే ఒక్కసారిగా రూ. 55 నుంచి రూ. 60 వరకు పెరిగింది. ఇక వ్యాపారస్తులు వాడే 19 కిలోల కమర్షియల్ సిలిండర్ ధర అయితే రూ. 1996.50 నుంచి రూ. 2110.50 కు పెరిగింది. అంటే సుమారు రూ. 114 అదనపు భారం అన్నమాట. ఈ కొత్త ధరలు నేటి నుంచే అమల్లోకి రావడంతో, ఇవాళ బుక్ చేసుకునే ప్రతి ఒక్కరూ ఈ చేదు గుళికను మింగక తప్పదు. వంటగదిపై యుద్ధ ప్రభావం! మధ్యప్రాచ్యం (మిడిల్ ఈస్ట్) అనేది ప్రపంచానికి చమురు, సహజ వాయువు అందించే గుండెకాయ. ఇప్పుడు అక్కడ యుద్ధం జరుగుతుండడంతో, హర్మూజ్ జలసంధి వంటి కీలక మార్గాల ద్వారా చమురు రవాణా నిలిచిపోతోంది. రవాణా ఖర్చులు పెరగడం, బీమా ప్రీమియంలు ఆకాశాన్ని తాకడం వల్ల మన దేశానికి వచ్చే గ్యాస్ ధరలు కూడా పెరుగుతున్నాయి. 'గ్యాస్ ధర పెరిగితే ఏముందిలే.. వంద రూపాయలే కదా' అని కొందరు అనుకోవచ్చు. కానీ, ఇది కేవలం గ్యాస్‌తోనే ఆగదు. కమర్షియల్ సిలిండర్ ధర పెరిగితే హోటళ్లలో భోజనం ధరలు పెరుగుతాయి. టిఫిన్లు ప్రియమవుతాయి. అంటే సామాన్యుడి రోజువారీ ఖర్చుల మీద ఇది పెను ప్రభావం చూపుతుంది. ౘాశ్రీంశీ =ఝుఀ – దటీజ్ ఎన్టీఅర్ : సొంత నిర్మాణంలో ఒకేసారి మూడు చిత్రాలు పెట్రోల్, డీజిల్ ధరలు కూడా..? ప్రస్తుతానికి గ్యాస్ ధరలతో మొదలైన ఈ మంట, త్వరలోనే పెట్రోల్ బంకులకు కూడా తాకేలా ఉంది. ముడి చమురు ధరలు అంతర్జాతీయ మార్కెట్‌లో 90 డాలర్ల మార్కును దాటి దూసుకుపోతున్నాయి. ఇరాన్‌లో పరిస్థితి ఇలాగే కొనసాగితే, పెట్రోల్, డీజిల్ ధరలను కూడా పెంచడానికి ఆయిల్ కంపెనీలు ఎంతో సమయం తీసుకోకపోవచ్చు. పెట్రోల్ ధరలు పెరిగితే రవాణా ఖర్చులు పెరిగి, కూరగాయలు, పండ్లు, నిత్యావసర వస్తువుల ధరలు పెరిగిపోతాయి.

# బంగారం ధరలు

| | | |
|---|---|---|
| హైదరాబాద్ | ₹1,60,750.00 | ₹1,62,750.00 |
| ముంబయి | ₹1,59,785.00 | ₹1,58,785.00 |
| న్యూఢిల్లీ | ₹1,59,895.00 | ₹1,58,895.00 |



# వ్యాపారం

## మీరు క్రెడిట్ కార్డు విషయంలో ఈ పొరపాటు చేస్తే అరెస్ట్ చేస్తారా? చట్టం ఏం చెబుతోంది?




ఒకప్పుడు కొంతమందికి మాత్రమే క్రెడిట్ కార్డులు ఉండేవి. ఇప్పుడు దాదాపు అందరికీ ఒకటి ఉంటుంది. ఆన్‌లైన్ షాపింగ్, విమాన టిక్కెట్లు, హోటల్ బుకింగ్‌లు లేదా ఏదైనా ఇతర అవసరాలకు కార్డుతో చెల్లించడం సులభం అనిపిస్తుంది. కానీ బిల్లు జనరేట్ అయినప్పుడు, ఖాతాలో బ్యాలెన్స్ ఉండవచ్చు. అప్పుడు సమస్యలు తలెత్తవచ్చు. బిల్లు చెల్లించకపోతే పోలీసు చర్య లేదా జైలు శిక్ష విధించబడుతుందా అని చాలా మందికి వచ్చే ప్రశ్న. ముందుగా భయపడాల్సిన అవసరం లేదు. అలాంటి పరిస్థితుల గురించి చట్టం ఏమి చెబుతుందో తెలుసుకోండి. మీ క్రెడిట్ కార్డ్ బిల్లు చెల్లించనందుకు మిమ్మల్ని నిజంగా అరెస్టు చేయవచ్చా?

చెల్లింపు ఆలస్యానికి నన్ను జైలు శిక్ష విధించవచ్చా?

ఆలస్య చెల్లింపుల విషయానికి వస్తే క్రెడిట్ కార్డ్ బిల్లును సకాలంలో చెల్లించకపోవడం క్రిమినల్ నేరం కాదు. ఇది ఆర్థిక లావాదేవీలకు సంబంధించిన సివిల్ విషయం. సాధారణంగా బ్యాంక్ లేదా కార్డ్ కంపెనీ మొదట రిమైండర్‌ను పంపుతుంది. ఆపై బ్యాలెన్స్ చాలా కాలం పాటు చెల్లించకపోతే బ్యాంకు నుంచి కాల్స్ వస్తుంటాయి. లేదా ఇమెయిల్ చేస్తుంది.కేసు సివిల్ కోర్టుకు వెళ్లవచ్చు. కోర్టు రికవరీకి ఆదేశించవచ్చు. కానీ అరెస్టు అనేది కేవలం చెల్లింపు చేయకపోవడం వల్ల జరగదు. దీని అర్థం సాధారణ డిఫాల్ట్, నేరం వేర్వేరు విషయాలు. ఆలస్య రుసుములు, వడ్డీ, జరిమానాలు వర్తించవచ్చు. కానీ అవి ప్రత్యక్ష జైలు శిక్షకు దారితీయవు.క్రెడిట్ కార్డ్ చెల్లింపు చేయడంలో విఫలమైనందుకు మిమ్మల్ని నేరుగా అరెస్టు చేయలేరు.

అయితే కార్డు తయారు చేసేటప్పుడు తప్పుడు పత్రాలను అందించడం, తప్పుడు ఆదాయ సమాచారాన్ని అందించడం లేదా మొదటి నుండి చెల్లింపును నివారించాలనే ఉద్దేశ్యంతో మోసం జరిగిందని రుజువు దొరికితే, బ్యాంక్ క్రిమినల్ ఫిర్యాదును దాఖలు చేయవచ్చు.దర్యాప్తులో మోసం చేయడమే ఉద్దేశ్యం అని రుజువైతే ఆ కేసు క్రిమినల్ నేరంగా మారవచ్చు. పోలీసు చర్య, కఠినమైన కోర్టు విధానాలను అమలు చేయవచ్చు. చెల్లింపులో ఆలస్యం ఒక విషయం. కానీ మోసాన్ని నిరూపించడం మరొక విషయం. అది అరెస్టుకు దారితీయవచ్చు.జైలు శిక్ష పడే ప్రమాదం ఎప్పుడూ ఉండకపోయినా, నష్టం మాత్రం నిస్సందేహంగా ఉంటుంది. మొదట మీ క్రెడిట్ స్కోరు క్షీణిస్తుంది.

## భారత్ వర్సెస్ కివీస్ ఫైనల్..!

## క్రికెట్ ఫ్యాన్స్‌కు ఇండియన్ రైల్వేస్ గుడ్‌న్యూస్



టీ20 వరల్డ్ కప్ 2026 ఫైనల్ కోసం ఇండియా జం న్యూజిలాండ్ మ్యాచ్‌కు అభిమానులు ఎదురుచూస్తుండగా, విమాన టిక్కెట్ల కొరత, ధరల పెరుగుదల సమస్యగా మారింది. దీనికి పరిష్కారంగా భారతీయ రైల్వే న్యూఢిల్లీ, ముంబైల నుండి అహ్మదాబాద్‌కు ప్రత్యేక రైళ్లను నడుపుతోంది. ఇండియా వర్సెస్ న్యూజిలాండ్ మధ్య టీ20 వరల్డ్ కప్ 2026 ఫైనల్ మ్యాచ్ కోసం క్రికెట్ అభిమానులు ఎంతో ఆశగా ఎదురుచూస్తున్నారు. ఆదివారం అహ్మదాబాద్‌లోని నరేంద్ర మోదీ ఇంటర్నేషనల్ క్రికెట్ స్టేడియంలో జరగనున్న ఈ గ్రాండ్ మ్యాచ్‌ను ప్రత్యక్షంగా చూడాలని వేలాది మంది క్రికెట్ అభిమానులు ఆసక్తిగా ఎదురుచూస్తున్నారు. అయితే మ్యాచ్ సమీపిస్తున్న కొద్దీ విమాన టిక్కెట్లు అందుబాటులో లేకపోవడం, అలాగే విమాన ఛార్జీలు భారీగా పెరగడం అభిమానులకు పెద్ద సమస్యగా మారింది. చాలా మంది అభిమానులు అహ్మదాబాద్‌కు వెళ్లాలనే ఆశను వదులుకోవాల్సిన పరిస్థితి ఏర్పడింది.

ఈ పరిస్థితిని గుర్తించిన భారతీయ రైల్వే అభిమానులకు పెద్ద ఉపశమనం కలిగించే నిర్ణయం తీసుకుంది. నార్త్నర్ రైల్వే న్యూఢిల్లీ నుంచి అహ్మదాబాద్ (సబర్మతి) వరకు ప్రత్యేక రైలును నడుపుతున్నట్లు ప్రకటించింది. ఈ ప్రత్యేక రైలు మార్చి 7న రాత్రి 11:45 గంటలకు న్యూఢిల్లీ రైల్వే స్టేషన్ నుంచి బయలుదేరుతుంది. మొత్తం 19 కోచ్‌లతో నడిచే ఈ రైలులో ప్రధానంగా థర్డ్-ూజ, సెకండ్-ూజ కోచ్‌లు ఏర్పాటు చేశారు. దీని వల్ల అభిమానులు తక్కువ ఖర్చుతో సౌకర్యవంతంగా అహ్మదాబాద్ చేరుకునే అవకాశం లభిస్తుంది. అదే సమయంలో మహారాష్ట్ర ప్రాంతం నుంచి కూడా పెద్ద సంఖ్యలో అభిమానులు అహ్మదాబాద్‌కు వెళ్లే అవకాశం ఉండటంతో వెస్టర్న్ రైల్వే ముంబై ఉ అహ్మదాబాద్ మధ్య ప్రత్యేక రైలు నడిపే ఏర్పాట్లు చేసింది.సెమీ ఫైనల్లో ఇంగ్లాండ్‌ను 7 పరుగుల తేడాతో ఓడించి భారత్ ఫైనల్‌లోకి ప్రవేశించిన విషయం తెలిసిందే. మరోవైపు న్యూజిలాండ్ బలమైన సౌతాఫ్రికాను ఓడించి టైటిల్ పోరులోకి వచ్చింది. 2023 వన్డే వరల్డ్ కప్‌లో ఇదే గ్రౌండ్‌లో ఆస్ట్రేలియాతో జరిగిన ఫైనల్ మ్యాచ్‌లో టీమిండియా ఓటమి పాలైంది. ఆ ఓటమి జట్టుతో పాటు యావత్ దేశాన్ని తీవ్ర ఆవేదనకు గురిచేసింది.

# క్రీడలు

## మహిళా క్రికెట్ చరిత్ర తిరగరాసిన సదర్లాండ్.. భారత బౌలర్లను చెడుగుడు ఆడుకున్న ఆసీస్ వీరనారి



ఆస్ట్రేలియా ఆల్ రౌండర్ ఎనాబెల్ సదర్లాండ్ భారత్‌తో జరుగుతున్న టెస్టులో సెంచరీ బాది, వరుసగా 3 టెస్ట్ ఇన్నింగ్స్‌లలో 3 సెంచరీలు చేసిన తొలి మహిళా క్రికెటర్‌గా చరిత్ర సృష్టించింది. హిళా టెస్ట్ క్రికెట్ చరిత్రలో వరుసగా మూడు ఇన్నింగ్స్‌ల్లో మూడు సెంచరీలు బాదిన తొలి బ్యాటర్ గా ఆమె రికార్డు క్రియేట్ చేసింది.: ఒకవైపు భారత్ వేదికగా పురుషుల టీ20 వరల్డ్ కప్ 2026 ఫైనల్ ఫీవర్ ఊపేస్తుంటే.. మరోవైపు ఆస్ట్రేలియా గడ్డపై మహిళల క్రికెట్‌లో అద్భుతమైన రికార్డు నమోదైంది. భారత్, ఆస్ట్రేలియా మహిళా జట్ల మధ్య జరుగుతున్న ఏకైక టెస్టు మ్యాచ్‌లో ఆసీస్ స్టార్ ఆల్ రౌండర్ ఎనాబెల్ సదర్లాండ్ చరిత్ర సృష్టించింది. పర్త్ వేదికగా జరుగుతున్న ఈ పోరులో సదర్లాండ్ తన బ్యాటుతో టీమిండియా బౌలర్లను ముప్పుతిప్పలు పెట్టి, మహిళా టెస్ట్ క్రికెట్ చరిత్రలోనే అరుదైన ఘనతను తన ఖాతాలో వేసుకుంది.ఈ మ్యాచ్‌లో సదర్లాండ్ అద్భుతమైన సెంచరీ (129 పరుగులు) సాధించింది. విశేషం ఏంటంటే.. మహిళా టెస్ట్ క్రికెట్ చరిత్రలో వరుసగా మూడు ఇన్నింగ్స్‌ల్లో మూడు సెంచరీలు బాదిన తొలి బ్యాటర్ గా ఆమె రికార్డు సృష్టించింది. 2024లో సౌతాఫ్రికాపై డబుల్ సెంచరీ (210), 2025లో ఇంగ్లండ్‌పై 163 పరుగులు చేసిన సదర్లాండ్, ఇప్పుడు భారత్‌పై సెంచరీతో హ్యాట్రిక్ పూర్తి చేసింది. కేవలం 7 టెస్టుల కెరీర్‌లోనే 4 సెంచరీలు బాదిన ఆమె, మహిళా క్రికెట్‌లో అత్యధిక సెంచరీలు చేసిన జాబితాలో రెండో స్థానానికి చేరుకుంది. ఇంగ్లండ్ మాజీ క్రీడాకారిణి జానెట్ బ్రిట్టన్ (5 సెంచరీలు) మాత్రమే ఆమె కంటే ముందున్నారు.టాస్ గెలిచి మొదట బ్యాటింగ్ చేసిన టీమిండియాను ఆస్ట్రేలియా బౌలర్లు మొదటి రోజే వణికించారు.

## భారత్-కివీస్ తుది పోరు.




టీ20 ప్రపంచకప్ 2026 తుది అంకానికి చేరుకుంది. కోట్లాది మంది క్రికెట్ ప్రేమికుల నిరీక్షణకు తెరదించుతూ.. రేపు (మార్చి 8, ఆదివారం) అహ్మదాబాద్‌లోని నరేంద్ర మోదీ స్టేడియంలో భారత్-న్యూజిలాండ్ జట్లు అమీతుమీ తేల్చుకోనున్నాయి. టీ20 ప్రపంచకప్ చరిత్రలో ఈ రెండు జట్లు ఫైనల్లో తలపడటం ఇదే తొలిసారి. ఇప్పటివరకు ఐసీసీ ఈవెంట్లలోని వన్డే, టెస్ట్ ఫార్మాట్లలో మూడుసార్లు ఫైనల్లో తలపడగా.. కివీస్ రెండు సార్లు, భారత్ ఒకసారి గెలిచాయి. ఇప్పుడు పొట్టి ఫార్మాట్‌లో విశ్వవిజేత ఎవరో తేల్చుకునే సమయం ఆసన్నమైంది. మరి ఈ హై-ఓల్టేజ్ మ్యాచ్‌ను ఎప్పుడు, ఎక్కడ, ఎలా ఫ్రీగా చూడవచ్చో పూర్తి వివరాలు తెలుసుకుందాం.

**మ్యాచ్ సమయం, వేదిక**

ఈ మెగా ఫైనల్ ఫైట్ మార్చి 8వ తేదీ ఆదివారం సాయంత్రం జరగనుంది. భారత కాలమానం ప్రకారం సాయంత్రం 7:00 గంటలకు మ్యాచ్ ప్రారంభమవుతుంది. ప్రపంచంలోనే అతిపెద్ద క్రికెట్ స్టేడియం అయిన అహ్మదాబాద్‌లోని నరేంద్ర మోదీ స్టేడియం ఈ చారిత్రాత్మక పోరుకు ఆతిథ్యమిస్తోంది. లక్షలాది మంది ప్రేక్షకుల కేరింతల మధ్య టీమిండియా కప్పును ముద్దాడాలని అభిమానులు ఆశిస్తున్నారు.

**టీవీ, లైవ్ స్ట్రీమింగ్ వివరాలు**

ఈ మ్యాచ్‌ను భారత్‌లో టీవీలో చూడాలనుకునే వారు స్టార్ స్పోర్ట్స్ నెట్‌వర్క్ ఛానల్స్‌లో వీక్షించవచ్చు. అయితే, దీని కోసం మీరు సబ్‌స్క్రిప్షన్ ఛార్జీలు చెల్లించాల్సి ఉంటుంది. ఇక డిజిటల్ ప్లాట్‌ఫారమ్‌లో చూడాలనుకునే వారికి జియోహాట్‌స్టార్ యాప్, వెబ్‌సైట్‌లో లైవ్ స్ట్రీమింగ్ అందుబాటులో ఉంటుంది. ఇక్కడ కూడా సబ్‌స్క్రిప్షన్ ప్లాన్ అవసరం కావచ్చు.

**ఫ్రీగా చూడటం ఎలా?**

మీరు పైసా ఖర్చు లేకుండా ఈ ఫైనల్ మ్యాచ్‌ను ప్రత్యక్షంగా చూడాలనుకుంటే.. డీడీ స్పోర్ట్స్ ఛానల్ మీకు అందుబాటులో ఉంది. అయితే, ఇది కేవలం డీడీ ఫ్రీ డిష్ వినియోగదారులకు మాత్రమే వర్తిస్తుంది. ప్రైవేట్ కేబుల్ లేదా డిటిహెచ్ కనెక్షన్‌లలో డీడీ స్పోర్ట్స్ మ్యాచ్‌ను ప్రసారం చేయదు. కాబట్టి ఫ్రీ డిష్ ఉన్నవారు ఎంచక్కా ఇంట్లోనే కూర్చుని ఉచితంగా ఫైనల్ మజాను ఆస్వాదించవచ్చు.

**ఇరు జట్ల బలాబలాలు ఉ స్క్వాడ్ వివరాలు**

టీమిండియాలో సూర్యకుమార్ యాదవ్ సారథ్యంలో హార్దిక్ పాండ్యా, జస్ప్రీత్ బుమ్రా వంటి విధ్వంసకర ఆటగాళ్లు ఉన్నారు. అటు కివీస్ జట్టులో మిచెల్ శాంట్నర్ నాయకత్వంలో ఫిన్ అలెన్, డారిల్ మిచెల్, రచిన్ రవీంద్ర వంటి ప్రమాదకర ఆటగాళ్లు భారత్‌ను అడ్డుకోవడానికి సిద్ధంగా ఉన్నారు.



## యష్ చోప్రా ఇంటి పక్కనే 190కోట్ల భవంతి..

# ఈవిడకు అంత సీనుందా?

'ది సింగ్ సాబ్ ది గ్రేట్' (సన్నీడియోల్ హీరో) అనే సినిమా తో కథానాయికగా ఎంట్రీ ఇచ్చిన ఊర్వశి రౌతేలా చాలా తక్కువ కాలంలోనే ముంబై వెర్సోవా లాంటి ఖరీదైన ప్రాంతంలో సొంత ఇల్లు కొనుక్కుందని వార్తలు వచ్చాయి. ఇండస్ట్రీ టాప్ మోడల్ గా నటిగా భారీ ఆదాయం ఆర్జిస్తోందని అప్పట్లో కథనాలొచ్చాయి. కాలక్రమంలో ఊర్వశి కేవలం హిందీ పరిశ్రమలోనే కాకుండా దక్షిణాదినా ఐటమ్ నంబర్లు అతిథి పాత్రలు చేస్తూ ఫేమస్ అవుతోంది. అయితే ఎంత చేసినా ఊర్వశి ఈ పదేళ్లలోనే ఏకంగా 200 కోట్ల ఆస్తులు సంపాదించిందా? 190 కోట్లు పెట్టి ఒక కొత్త ఇంటిని కొనుగోలు చేసిందా? అది కూడా యష్ రాజ్ ఫిలింస్ అధినేత యష్ చోప్రా ఇంటి పక్కనే ఈ బంగ్లా ఉందా? అంటూ అంతా ఆశ్చర్యపోతున్నారు. తాజాగా ఊర్వశి రౌతేలా కొత్త నివాసం హెడ్ లైన్స్ లో హాట్ టాపిగ్గా మారింది. ఈ హాట్ బ్యూటీ ఇప్పుడు ముంబై లోని దివంగత చిత్రనిర్మాత యష్ చోప్రా ఇంటి పక్కన ఉన్న అద్భుతమైన బంగ్లా లోకి మారారు. నాలుగు-అంతస్తుల విలాసవంతమైన బంగ్లాలో రాకుమారి వైబ్స్ తో వెలిగిపోతోందంటూ ప్రచారం సాగుతోంది. అత్యంత విలాసవంతమైన ఈ ఇంట్లోనే సువిశాలమైన గార్డెన్ - వ్యక్తిగత వ్యాయామశాల - అసాధారణమైన ఇంటీరియర్స్ తో పాటు యష్ చోప్రా పెరడు ను ఆనుకుని ఊర్వశికి భారీ పెరడు ఉందని టాక్ వినిపిస్తోంది. ఊర్వశి బంగ్లా సౌకర్యం- శైలి పరంగా ఎంతో మనోహరమైనది. అంతకుమించి ఎలాంటి డిస్ట్రబెన్సెస్ కి ఆస్కారం లేకుండా గోప్యత కు స్వర్గధామంగా ఈ ఇల్లు ఉంటుందట. ఈ ఇంటి కోసం ఊర్వశి ఏకంగా రూ. 190 ఖర్చు చేసిందని ప్రచారం సాగుతోంది. అయితే నిజంగానే ఊర్వశి కి అంత సీనుందా? ఒక సాధారణ మోడల్ కం నటి ఈ ఐదారేళ్ల లోనే అంతో ఇంతో గుర్తింపు తెచ్చుకున్న నటి ఏకంగా 200 కోట్ల ఆస్తులు పోగేసిందా? అంటూ ఒక సెక్షన్ క్రిటిక్స్ సందేహాలు వ్యక్తం చేస్తున్నారు. కేవలం పదేళ్లలో ఇన్ని వందల కోట్లు సంపాదించేంతటి భారీ అవకాశాలు కూడా ఊర్వశి ఖాతాలో లేవు. గ్రేట్ గ్రాండ్ మస్తీ లాంటి ఆరంగేట్ర విజయాలు తప్ప బ్లాక్ బస్టర్ అంటూ చెప్పుకోదగ్గ సినిమాలు కూడా ఊర్వశి చేయలేదు. ఇటీవల టాలీవుడ్ లో ఎంట్రీ ఇచ్చినా ఐటమ్ నంబర్లు మినహా స్ట్రెయిట్ గా కథానాయికగా అవకాశాలేవీ లేవు. ఒక్కో సినిమాకి కనీసం 3-4 కోట్లు అందుకుందన్న ఆధారాలు కూడా లేవు. కానీ ఏకంగా 190 కోట్ల ఖరీదైన భవంతిని ఊర్వశి కొనుగోలు చేసిందా? ఈ అమ్మడికి అంత సీనుందా? అంటూ రకరకాల సందేహాలు వ్యక్తమవుతున్నాయి.

## భుజాన పాత రేడియో

# వేస్కొని బయల్దేరిన బ్యూటీ!



బాలీవుడ్ బ్యూటీ ఊర్మిళ మండోత్కర్ నాలుగేళ్ల గా సినిమాల కు దూరంగా ఉంటోన్న సంగతి తెలిసిందే. అవకాశాలు రాక...సరైసన పాత్రలు దొరకక గ్యాప్ ఇచ్చిందా? అన్నది క్లారిటీ లేదు గానీ..ఊర్మిళ తెర పై ఎప్పుడు కనిపించినా ఓ సంచలనమే అన్నది వాస్తవం. యాభైకి చేరువ లోనూ ఊర్మిళ ధగధగల గురించి ప్రత్యేకంగా చెప్పాల్సిన పని లేదు. వెండి తెర పై మెరిసిన అమ్మడు బుల్లి తెర పైనా తనదైన మార్క్ వేసింది.పలు రియాల్టీ షోల ను హోస్ట్ చేసి ఐడెంటీ వేసింది. అలాగే గతేడాది వెబ్ సిరీస్ లకు గ్రీన్ సిగ్నెల్ ఇచ్చింది. ఇప్పటికే 'తివారీ' అనే వెబ్ సిరీస్ లో నటించింది. ఇలా అమ్మడు కంబ్యాక్ అయినా వెటరన్ బ్యూటీ సోషల్ మీడియా లో మాత్రం అంత యాక్టివ్ గా ఉండదు..ఇన్ స్టా..ట్విటర్ ఖాతాలు ఉన్నా వాటిని చాలా అరుదుగానే వినియోగిస్తుంది. ఇప్పుడిప్పుడే యాక్టివ్ అవుతుంది.తాజాగా అమ్మడు ఓ కొత్త ఫోటో ని షేర్ చేసింది. అందులో పాత కాలపు రేడియో ఒకటి భుజాన వేసుకుని నాచు రంగు షోల్డర్ లెస్ డిజైన్ లో ఆకట్టుకుంటుంది. లైట్ మ్యాకప్ లో కనిపిస్తుంది. పెదాల పై సన్నని చిరునవ్వు..మత్తెక్కించే కళ్లు యువత ని మురిపిస్తున్నాయి. 50 ఏళ్లకు చేరువ లో ఉన్నా అమ్మడు ఘాటు ఫోజు తో అన్నింటిని దాచేసింది. బ్యూటీ లో ఇప్పటికీ అదే చలాకీతనం కనిపిస్తుంది.అయితే ఆ యాక్టివ్ నెస్ అమ్మడికి అవకాశాలు తెచ్చి పెట్టడం లేదన్నది వాస్తవం. తాజా పోటీ లో ఈ యాక్టివ్ నెస్ పరిపోదు. పూర్తి స్థాయిలో గ్లామర్ గా కనిపించాలి. శిల్పాశెట్టి తరహాలో డిజైనర్ వేర్స్ లో మరింత సమ్ థింగ్ స్పెషల్ అనిపించాలి. యూత్ ని ఆకర్షించిలా ఉండాలి. అలాంటివి ఊర్మిళలో కొరవడినట్లు కనిపిస్తుంది. ఇంకా ఓల్డ్ ట్రెండ్నే ఫాలో అవుతున్నట్లు గతం లో షేర్ చేసిన ఫోటోలు చూస్తేనే తెలుస్తుంది.

# బిజినెస్ లోనూ బాబులంతా బిజీ బిజీ!



టాలీవుడ్ స్టార్ హీరోలు బిజినెస్ లోనూ దూసుకుపోతున్న సంగతి తెలిసిందే. వివిధ రంగాల్లో కోట్ల రూపాయల పెట్టుబడులు పెడుతున్నారు. హీరో గా అందుకుంటోన్న పారితోషికం.. ఏటా బ్రాండింగ్స్ ద్వారా వచ్చే ఆదాయం కోట్ల లో ఉండటంతో వ్యాపార రంగం లోనూ అదే దూకుడు కొనసాగిస్తున్నారు. మహేష్.రామ్ చరణ్..బన్నీ...ప్రభాస్..విజయ్ దేవరకొండ లాంటి స్టార్ హీరోలంతా బిజినెస్ లోనూ కోట్ల ఆదాయాన్ని అందుకుంటున్నారు.ఇప్పటికే మహేష్ బాబు జీఎంబీ ప్రొడక్షన్స్ పేరు తో ఓ నిర్మాణ సంస్థని దిగ్విజయంగా నిర్మిస్తున్నారు. ఔత్సాహితక ప్రతిభావంతుల్ని ప్రోత్సహిస్తూ ఈ సంస్థలో హిట్ సినిమాలు నిర్మిస్తున్నారు. అలాగే ఏషియన్ సినిమాస్ తో ఏఎంబీ మాల్ లోనూ భాగస్వామిగా ఉన్నారు. ఇండియా లోనే బిగ్గెస్ట్ మల్టీప్లెక్సు లలో ఇదొకటి. వీటి నిర్వహణ మొత్తం మహేష్ సతీమణి నమ్రత చూసుకుంటున్నారు. ఇంకా కొత్త బిజినెస్ ల్లోకి అడుగు పెట్టాలని మహేష్ రెడీ అవుతున్నట్లు సన్నిహిత వర్గాల సమాచారం.మెగా వారసుడు రామ్ చరణ్ కూడా బిజినెస్ పెద్ద ఎత్తున పెట్టుబడులు పెడుతున్నారు. హైదరాబాద్ కు చెందిన ట్రూజెట్ ఎయిర్ లైన్స్ ఇప్పటికే దిగ్విజయంగా నడుస్తుంది. మిగతా చోట్ల ట్రూజెట్ ని విస్తరించే పని లో ఉన్నట్లు సమాచారం. ఓవైపు కొణిదెల ప్రొడక్షన్స్ చూస్తూనే తాజాగా వి మెగా పిక్చర్స్ అని కొత్త బ్యానర్ ఈ మధ్య లాంచ్ చేసారు. ఇందు లో కంటెంట్ బేస్ చిత్రాలు నిర్మించాలన్నది ప్లాన్. అలాగే కొత్త వాళ్ల కు అవకాశాలిచ్చి ప్రోత్సాహించాలని చూస్తున్నారు. అన్నయ్య సూచనలు..సలహాలు తీసుకుంటూ నిహారిక కూడా నిర్మాణ రంగం లో రాణిస్తుంది.

# షూటింగ్ లేకున్న 'సూపర్' లుక్‌లో కింగ్



టాలీవుడ్ కింగ్ అక్కినేని నాగార్జున ది ఘోస్ట్ సినిమా పై చాలా నమ్మకం పెట్టుకుని నటించాడు. కానీ ఆ సినిమా దారుణంగా నిరాశ పరిచింది. దాంతో నాగార్జున తదుపరి సినిమా ఏంటా అంటూ అంతా ఆసక్తిగా ఎదురు చూస్తున్నారు. ఆ మధ్య ధమాకా రచయిత ప్రసన్నకుమార్ బెజవాడ దర్శకత్వంలో నాగ్ సినిమా అంటూ ప్రచారం జరిగింది.నాగార్జున హీరో గా ప్రసన్న కుమార్ బెజవాడ దర్శకత్వంలో సినిమా షూటింగ్ ప్రారంభం అయ్యింది.. అదుగో ఇదుగో అంటూ ఫస్ట్ లుక్.. ప్రకటనల గురించి పుకార్లు షికార్లు చేశాయి. కానీ ఇప్పటి వరకు అసలు నాగ్ కొత్త సినిమా ప్రారంభం అయ్యిందా లేదా అనేది క్లారిటీ లేక అభిమానులు జుట్టు పీక్కుంటున్నారు.

తాజాగా ఒక సినిమా యొక్క పబ్లిసిటీ కార్యక్రమంలో పాల్గొన్న నాగార్జున తన న్యూ లుక్ తో సర్ ప్రైజ్ చేశాడు. స్టైలిష్ లుక్ లో అప్పట్లో వచ్చిన సూపర్ సినిమా లో ఎలా అయితే జుట్టు పెంచుకుని కనిపించాడో అలాగే ఉన్నాడు అంటూ అభిమానులు తెగ సోషల్ మీడియా లో షేర్ చేఉకుంటున్నాడు.

నాగార్జున ప్రస్తుతం ఏ సినిమా చేయకున్నా కూడా ఎందుకు కొత్త లుక్ లో ఉన్నాడు.. ఇలా స్టైల్ లుక్ లో ఉన్నాడు అంటే కచ్చితంగా నాగ్ ఏదో ఒక సినిమా లో నటిస్తున్నాడు.. లేదా కొత్త సినిమా కు రెడీ అవుతున్నాడు అని అర్థం అన్నట్లుగా మీడియా సర్కిల్స్ వారు మాట్లాడుకుంటున్నారు.

## బుట్టబొమ్మ ఖాతాలో

# అదొక్కటే ఎందుకని..?



కెరీర్ మొదట్లో రెండు ఫ్లాపులు పడినా తెలుగులో ఎలాగైనా సరే స్టార్ క్రేజ్ తెచ్చుకోవాలని ఫిక్స్ అయిన పూజా హెగ్డే అల్లు అర్జున్ తో చేసిన దువ్వాడ జగన్నాథం సినిమాలో గ్లామర్ ట్రీట్ చేసి ప్రేక్షకులను మెప్పించింది. ఇక ఆ సినిమా తర్వాత నుంచి అమ్మడు వెనక్కి తిరిగి చూసుకున్నది లేదు. వరుస స్టార్ ఛాన్స్ లతో కెరీర్ పీక్స్ కి చేరింది. స్టార్ సినిమా అంటే చాలు పూజా హెగ్డే హీరోయిన్ అనే రేంజ్ కి వెళ్లింది. దాదాపు టాలీవుడ్ స్టార్స్ అందరితో నటించిన పూజా హెగ్డే అదే ఫాం కొనసాగిస్తుందని అనుకోగా చూస్తుంటే అమ్మడి గ్రాఫ్ అలా అలా పడిపోతూ వస్తుంది.

ఈమధ్య పూజా హెగ్డే నటించిన సినిమాలేవి అంతగా సక్సెస్ కాకపోవడంతో దర్శక నిర్మాతలు కూడా ఆమెను లైట్ తీసుకుంటున్నారు. ప్రస్తుతం బుట్ట బొమ్మ చేతిలో మహేష్ గుంటూరు కారం మాత్రమే ఉంది. ఆ సినిమా హిట్ పడితే అమ్మడికి ఛాన్స్ లు వస్తాయేమో కానీ అసలు సూపర్ ఫాం లో ఉన్న బుట్ట బొమ్మ ఒకేసారి ఇలా ఖాళీ అవడం వెనక రీజన్ ఏంటా అని ఆరా తీస్తున్నారు. పూజా బేబ్ సినిమాలో ఉంటే గ్లామర్ షోకి కొదవే లేదు. అమ్మడు థై షో తోనే ఆడియన్స్ ని ఎట్రాక్ట్ చేస్తుంది. మరి అలాంటి పూజా ని ఎందుకు మేకర్స్ వద్దనుకుంటున్నారన్నది అర్థం కాని విషయం. మహేష్ సినిమా తప్ప మరో స్టార్ సినిమా కనీసం డిస్కషన్ లో కూడా లేదు. అందుకే అమ్మడు బాలీవుడ్ మీద స్పెషల్ ఫోకస్ చేస్తుంది. అయితే బీ టౌన్ లో అమ్మడికి లక్ కలిసి రాలేదు. అక్కడ స్టార్ సినిమాలు చేస్తున్నా సరే హిట్టు మాత్రం దక్కలేదు. అందుకే పూజా హెగ్డే తనకు స్టార్ క్రేజ్ తెచ్చిన టాలీవుడ్ లోనే ఇంకా సినిమాలు చేయాలని చూస్తుంది. మహానటి రేంజ్ లో యాక్టింగ్ స్కిల్స్ లేకపోయినా అమ్మడి గ్లామర్ షోతో స్టార్ మేనియా కొనసాగిస్తుంది. గుంటూరు కారం ఘాటైన హిట్ పడితే కానీ మళ్లీ తెలుగులో పూజా హెగ్డే తిరిగి ఫాంలోకి వచ్చే ఛాన్స్ కనిపించడం లేదు. అయితే ఆ సినిమాలో కూడా పూజాతో పాటుగా శ్రీ లీల కూడా స్క్రీన్ షేర్ చేసుకుంటుంది. సినిమా హిట్ పడినా బేబీకి ఏమాత్రం కలిసి వస్తుందో చూడాలి. హిందీలో ఒకటి రెండు సినిమాలు డిస్కషన్ స్టేజ్ లో ఉన్నాయని తెలుస్తుండగా వాటి గురించి త్వరలో క్లారిటీ రానుంది. తమిళ పరిశ్రమ నుంచి కూడా పూజా హెగ్డేకి పెద్దగా ఛాన్స్ లు రావట్లేదు.

Printed, Published and Owned by J BHASKER, and Printed at Sunday Printing Press, H.No.361, Bhagyalaxmi Colony, Quthbullapur, MEDCHAL MALKAJGIRI, Telangana- 500054. and Published from H.No.3-87, Gangaram, Marepalli, Kondapur, SANGAREDDY, TELANGANA - 502306.. Editor: J BHASKER. PRGI NO : TGTEL/25/A3369 Email: samastaprakshalanam@gmail.com. Phone No: 9959479375, 9398191920.